బహిర్గతం కాని రంగులు
రూ॥140/-
పేజీలు:140

నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 27, సంచిక: 01 | శనివారం | 15-06-2024 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00

## హత్యలపై సిఎం సీరియస్

**హైదరాబాద్ :** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలంలో గువ్వల సంజీవ్ అనే వ్యక్తిని కొట్టి చంపిన ఘటనపై సిఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా స్పందించారు. భౌతిక దాడులకు దిగి అరాచకాలు, హత్యలకు పాల్పడే శక్తులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే, బాధ్యులైన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు.

## కువైట్ బాధితులకు రూ.కోటి పరిహారం

### ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్‌కౌర్ డిమాండ్



**న్యూఢిల్లీ :** కువైట్ అగ్నిప్రమాదంలో మరణించిన భారతీయ వలస కార్మికులకు కోటి రూపాయలు వంతున నష్ట పరిహారం ఇవ్వాలనీ, తీవ్రంగా గాయపడి ఇక ఏ పనీ చేయడానికి వీలు కాకుండా ఉండిపోయిన కార్మికులకు రూ 50 లక్షలు వంతున పరిహారం చెల్లించాలనీ ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వలస కార్మికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాన్ని, దేశంలో వలసకార్మికులకు ఉద్దేశించిన చట్టాన్ని పునఃసమీక్షించి మార్పుల చేయాలని కూడా ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కువైట్‌లోని ఏడు అంతస్తుల భవనంలో అందరూ నిద్రిస్తున్న సమయంలో జరిగిన ఘోరమైన అగ్రిప్రమాదంలో 45 మంది భారత వలస కార్మికులు మరణించిన ఘటనపై ఎఐటియుసి తీవ్ర ఆవేదన, సంతాపం ప్రకటించింది. వారి తరువాయి 2లో



## భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ ట్రిబ్యునల్

### భూమికి సంబంధించి ఇక ఒకే చట్టం

రెవెన్యూ ప్రక్షాళనకు చర్యలు
సామాన్యులకు అర్థమయ్యేలా ధరణి పోర్టల్
రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
గత ప్రభుత్వం తెచ్చిన విధానంతో చిన్నాభిన్నమైన లక్షలాది కుటుంబాలు
మంత్రితో సమావేశమైన ధరణి కమిటీ



ప్రజాపక్షం/హైదరాబాద్

భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టాన్ని రూపొందించాలని 'ధరణి కమిటీ' సూచించినట్టు రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజలందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో ధరణి పోర్టల్‌లోమార్పులు,చేర్పులు చేయబోతున్నామని వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌తో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునిల్ కుమార్, మధుసూదన్‌తో హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత స్వయంగా తాను ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయిలో పర్యటించానని, ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయాన్ని బాధితులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించేందుకు ధరణి పోర్టల్ ను పునర్ వ్యవస్థీకరించి, భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని, ఈ దిశగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. లోపభూయిష్టమైన 2020 ఆర్‌ఒఆర్ చట్టాన్ని, తద్వారా రూపొందించిన ధరణి పోర్టల్ ను బలోపేతం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో తరువాయి 2లో

### వారంలోగా పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారం

#### నవీన్ మిట్టల్

పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం లోగా పరిష్కరించాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు, తహసీల్దార్ల కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రెవిన్యూ అధికారులు, సిబ్బంది సహకారంతో వారం లోగా ఆయా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రణాళిక ప్రకారంగా ముందు కెళ్లాలన్నారు. హైదరాబాదు నుంచి శుక్రవారం వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధరణిలో పెండింగ్ దరఖాస్తులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తరువాయి 2లో



## ప్రాదేశిక ఎన్నికలపై అనిశ్చితి

జులై 4 లోపు ముగియనున్న ఎంపిటిసి, జడ్‌పిటిసిల గడువు
ప్రత్యేకాధికారులను నియమించే అవకాశం
మండలాల పునర్విభజన, రిజర్వేషన్లపై అస్పష్టత

### మొదలుకాని కసరత్తు

జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికలు నిర్వహించాలంటే రిజర్వేషన్లు, ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ బూత్‌ల ఎంపిక, అధికారులకు శిక్షణ వంటి కార్యక్రమాలను చేపట్టాల్సినవసరం ఉంది. కాని ఇప్పటి వరకు ఈ ప్రక్రియలేవి ప్రారంభం కాలేదు. ఒకవేళ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించినా పనులన్నీ చక్కబెట్టాలంటే కనీసం మూడు నెలలైనా పట్టే అవకాశం ఉన్నట్లు పంచాయతీరాజ్ శాఖాధికారులు పేర్కొంటున్నారు. అంటే గడువు లోపు ఎన్నికలు జరగడం అసాధ్యంగా కనిపిస్తోంది.

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి

రాష్ట్రంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (జడ్‌పిటిసి) మండల పరిషత్‌ల ప్రాదేశిక నియోజకవర్గాల(ఎంపిటిసి) ఎన్నికలు గడువులోపు జరిగే అవకాశాలు కనిపించడంలేదు. దీంతో గ్రామ పంచాయతీలకు మాదిరిగానే జిల్లా, మండలపరిషత్‌లకు ప్రత్యేక పాలనాధికారులను నియమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో ప్రాదేశిక నియోజకవర్గాల పాలక వర్గాల గడువు జులై 4తో ముగియనున్నాయి. వాస్తవానికి 2019లో అప్పటి పాలకవర్గాల గడువు ఐదేళ్లు ముగియకముందే రెండు నెలల ముందుగానే అంటే మే 15న ప్రాదేశిక ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో అప్పుడు ఎన్నికైన కొత్త పాలక వర్గాలు బాధ్యతలు చేపట్టడానికి రెండు నెలలు వేచి ఉండాల్సి వచ్చింది. కానీ ఈసారి గడువు సమీపిస్తున్నా ఇప్పటి వరకు ఎన్నికల సమరంపై కసరత్తు ప్రారంభం కాలేదు. జూన్ 4న ఓట్ల లెక్కింపుతో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఆ తరువాత వెంటనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించే దిశగా ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుందని భావించారు. మూడు విడతలుగా జరిగే ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడానికి కనీసం రెండు నెలలైనా పడుతుంది. అప్పటికీ ప్రాదేశిక పాలక వర్గాల గడువు ముగుస్తుంది. ఆ తరువాత గాని ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేపట్టే అవకాశాలు లేవు. అయితే పంచాయతీ ఎన్నికల కన్నా ప్రాదేశిక ఎన్నికల విషయంలో కొంత అనిశ్చితి నెలకొని ఉంది. స్పష్టత రావడానికి రాష్ట్ర ప్రభుత్వం కొంత ముందస్తు కసరత్తు చేయాల్సి ఉంది. 2019లో ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగి జడ్‌పిలు కొలువు దీరిన తరువాత తదనంతర కాలంలో కొన్ని జిల్లాలు, మండలాల పునర్విభజన జరిగింది. దీంతో జడ్‌పిటిసి, ఎంపిటిసి స్థానాల మార్పు జరిగింది. ఒక జిల్లాలో ఉన్న ప్రాదేశిక నియోజకవర్గాలు మరో జిల్లా పరిధిలోకి వెళ్లాయి. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాలు హన్మకొండ, వరంగల్ జిల్లాలుగా మారడం ఇందుకు ఉదాహరణ, అయితే అప్పటికే జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజాపరిషత్‌లు కొలువు తీరడం వల్ల అవి ఇప్పటి వరకు పాత జిల్లాల పరిధిలోనే కొనసాగుతూ వస్తున్నాయి. ఇప్పుడు ప్రాదేశిక ఎన్నికల కొత్తగా చేరిన జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలను కలుపుకొని ఎన్నికలు నిర్వహిస్తారు.

**ఇప్పటికిప్పుడు అసాధ్యం**

ఇప్పటికప్పుడు ప్రభుత్వం ప్రాదేశిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించినా క్షేత్రస్థాయిలో వీలు పడకపోవచ్చు. 2019లో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 70 జడ్‌పిటిసిలు, 1030 మండల ప్రాదేశిక నియోజకవర్గాలు ఉన్నాయి. వాటికి ఎన్నికలు నిర్వహించిన సమయంలో కొత్తగా అమల్లోకి వచ్చిన పంచాయతీరాజ్ శాఖ చట్టం ప్రకారం అప్పటి రిజర్వేషన్లు రెండు పర్యాయాలు అమలుచేయాలని ప్రభుత్వం తరువాయి 2లో





## క్యాబినెట్ ముందుకు 'జమిలి' నివేదిక

### 2029 నుంచి అమలు?

**న్యూఢిల్లీ :** 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' అనే అంశంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ నివేదికను కేంద్ర క్యాబినెట్ ముందు ఉంచాలని కేంద్ర న్యాయ శాఖ భావిస్తోంది. న్యాయ మంత్రిత్వ శాఖలోని శాసన విభాగం వంద రోజుల ఎజెండాలో భాగంగా ఈ నివేదికను సాధ్యమైనంత త్వరగా క్యాబినెట్ ముందు ఉంచనున్నట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికలకు ముందు అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలకు రాబోయే ప్రభుత్వానికి సంబంధించి వంద రోజుల ఎజెండాను సిద్ధం చేయాలని ఆదేశించారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై ఉన్నతస్థాయి కమిటీ తన నివేదికను మార్చి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు తరువాయి 2లో

## సిబిఐ దర్యాప్తుకు మీరేమంటారు?

### నీట్‌పై కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టిఎలకు సుప్రీం ప్రశ్న



**న్యూఢిల్లీ :** నీట్–యుజి పరీక్షల్లో అవకతవకలు, అక్రమాలు జరిగాయనీ, ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని దాఖలైన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టిఎ (నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ)ల సమాధానం ఏమిటో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. పిటిషనర్ హితేన్ సింగ్ కాశ్యప్ దాఖలు చేసిన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యంసహా దీనికి సంబంధించి వచ్చిన అనేక పిటిషన్లపై విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ప్రశ్నాపత్రాలు ముందుగానే బహిర్గతం కావడం వంటి అక్రమాలపై సమాధానం చెప్పాలని కేంద్రాన్ని, ఎన్‌టిఎను కోరింది. ఈ విషయంపై బీహార్ రాష్ట్ర ప్రభుత్వం, సిబిఐ కూడా తమ అభిప్రాయాలు వెల్లడించాలని ధర్మాసనం కోరింది. ఈ సంబంధిత కేసులో ఇంకా అపరిష్కృతంగా ఉన్న ఇతర పిటిషన్లనుకూలా కలిపి జులై 8వ తేదీన తిరిగి విచారణ చేపడతామని చెప్పింది. అప్పటికి సుప్రీంకోర్టు వేసవి సెలవులు పూర్తిచేసుకుని పూర్తిస్థాయిలో అన్ని ధర్మాసనాలు పని చేయడం ప్రారంభిస్తాయి. ఈ విచారణ సందర్భంగా కోటాలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయాన్ని ఒక న్యాయవాది ప్రస్తావించగా ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అసందర్భమైన భావోద్వేగపు అంశాలను ఇక్కడ ప్రస్తావనకు తీసుకురావొద్దని జస్టిస్ నాథ్ సంబంధిత న్యాయవాదిని మందలించారు. సిబిఐ దర్యాప్తు కోరుతూ ప్రజా ప్రయోజనవ్యాజ్యం దాఖలు చేశారనీ, ఈ విషయంలో ధర్మాసనం తగిన ఉత్తర్వులు జారీ తరువాయి 2లో

### కప్పిపుచ్చుకునే యత్నం : ఖర్గే



**న్యూఢిల్లీ :** నీట్ –యుజి పరీక్షల అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని కాంగ్రెస్ ప్రశ్నించింది. సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఫోరెన్సిక్ దర్యాప్తు మాత్రమే లక్షలాది యువ విద్యార్థుల భవిష్యత్తును పరిరక్షిస్తుందని పేర్కొంది. మోదీ ప్రభుత్వం 'నీట్ కుంభకోణాన్ని' విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ల ద్వారా కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. నీట్ పేపర్ లీక్ కాకపోతే, బిహార్లో 13 మంది నిందితులను ఎందుకు అరెస్టు చేశారని 'ఎక్స్' మాధ్యమం ద్వారా ఆయన ప్రశ్నించారు. పట్నా పోలీసు శాఖలోని 'ఆర్థిక నేరాల విభాగం' రూ.30 లక్షల నుండి రూ.50 లక్షల వరకు చెల్లింపులు జరిగాయని బహిర్గతం చేసిందని, విద్యా మాఫియా, సంస్థాగత గ్యాంగులు ఈ రాకెట్‌లో పేపర్లను చేతులు మార్చారని స్పష్టం చేసిందని, ఇదంతా జరిగితే లీక్ కాలేదని ఎలా చెబుతారని అన్నారు. గుజరాత్‌లోని గోద్రాలో నీట్ – యుజి చీటింగ్ రాకెట్ బట్టబయలైందని, అందులో ఒక కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, ఒక టీచర్, మరో వ్యక్తి భాగస్వాములుగా ఉన్నారని గుజరాత్ పోలీసులు చెప్పారని, రూ.12 కోట్లకుపైగా తరువాయి 2లో




## పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

వెడ్డింగ్ డెస్టినేషన్ కు అనువైన వనరులు ఎన్నో ఉన్నాయి
జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు


ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణలో పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టండని పారిశ్రామికవేత్తలకు పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.శుక్రవారం హైటెక్స్‌లోని ఎగ్జిబిషన్ సెంటర్‌లో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండ్రస్టీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో పర్యాటక ప్రాంతాలకు లోటు లేదన్నారు. ప్రకృతి పర్యాటక ప్రాంతాలను వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా వినియోగించుకోవాలని తెలిపారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అన్ని రంగాల్ల సమ్మిళిత అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు.తెలంగాణలో వినోదం, విజ్ఞానం, ఆధ్యాత్మిక అనుభూతిని పంచే పర్యాటక ప్రాంతాలకు లోటులేదన్నారు. తెలంగాణలో చూసి తీరాల్సిన చారిత్రక, వారసత్వ కట్టడాలు, పురాతన సంస్కృతికి ప్రతీకగా నిలిచే కళారూపాలు, ప్రకృతి ఒడిలో సెద తీరే ప్రాంతాలు, ఆహ్లాదానికి సాహసకృత్యాలకు అనువైన వనరులు ఎన్నో ఉన్నాయన్నారు. వాటని మరింత అభివృద్ధి చేసేందుకు తరువాయి 8లో

## 'తెలుగు పాఠ్యపుస్తకాల తప్పుల'పై బదిలీ వేటు

పుస్తకంలోని 'ముందుమాట' తొలగింపు
ఇద్దరు అధికారులను బదిలీ చేస్తూ విద్యాశాఖ ఆదేశాలు

ప్రజాపక్షం/హైదరాబాద్



తెలుగు పాఠ్యపుస్తకాల్లో దొర్లిన తప్పులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు పూనుకున్నది. బాధ్యులైన అధికారులపై బదిలీ వేటు వేసింది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ శ్రీనివాస చారి, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ రాధారెడ్డిని పాఠ్యపుస్తకాల బాధ్యతల నుంచి తొలగించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బి.వెంకటేషం మెమోను జారీ చేశారు. శ్రీనివాసాచారిని మోడల్ స్కూల్స్ అదనపు డైరెక్టర్‌గా బదిలీ చేయగా, రాధారెడ్డిని సమగ్ర శిక్షా అసిస్టెంట్ స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్‌గా నియమించింది. ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ డైరక్టర్‌గా పాఠశాల విద్య అదనపు డైరెక్టర్ రమేశ్‌ను, టిఆర్‌ఇఐఎస్ తరువాయి 2లో

## చిన్నారిని చిదిమేసిన కామాంధుడు

తరువాత హత్య
ఆసిఫాబాద్ జిల్లాలో అమానవీయ ఘటన
కామాంధుడిపై 'పోక్సో' : సిఎం ఆదేశం


ప్రజాపక్షం/సుల్తానాబాద్

అభం శుభం తెలియని చిన్నారిపై ఓ మానవ రూపంలో ఉన్న మృగం, అత్యాచారానికి పాల్పడి అనంతరం చిదిమెసిన ఘటన ఆసిఫాబాద్ జిల్లా సుల్తానాబాద్ మండలంలో తరువాయి 8లో



## పవన్‌కు పంచాయతీరాజ్





- నారా లోకేశ్‌కు ఐటి, హెచ్‌ఆర్
- హోంమంత్రిగా వంగలపూడి అనిత
- ఆర్థికమంత్రిగా పయ్యావుల
- అచ్చెనాయుడుకు వ్యవసాయం
- ఏపీలో మంత్రులకు శాఖల కేటాయింపు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తన సహచర మంత్రులకు శాఖలు కేటాయించారు. సాధారణ పరిపాలనతో పాటు శాంతిభద్రతలు, ఇతర మంత్రులకు ఎవరికీ కేటాయించని శాఖలు ముఖ్యమంత్రి తన వద్దే ఉంచుకున్నారు. పవన్ కల్యాణ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగు నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు కేటాయించారు. లోకేశ్‌కు ఈసారి విద్యా శాఖతో పాటు ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖలు అప్పగించారు. ఉదయం తరువాయి 2లో

## 18న కేబినెట్ భేటీ

ప్రజాపక్షం / హైదరాబాద్

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరగనుంది. కేబినెట్ సమావేశంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో కీలకమైన రూ.2 లక్షల రైతు రుణ మాఫీతో పాటు కొత్త రేషన్ కార్డుల జారీ, పెంచిన పెన్షన్లు, రైతు భరోసా తదితర పలు కీలక అంశాలపై చర్చించే అవకాశాలున్నాయి. అదే విధంగా రాష్ట్ర పూర్తి స్థాయి బడ్జెట్‌ను అసెంబ్లీలో ఆమోదింపచేసుకోవాల్సిన ఆవశ్యకత నేపథ్యంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీల ఖరారుతో పాటు బడ్జెట్ కేటాయింపులలో ప్రాధాన్యతలు, శాఖల వారిగా కేటాయింపులు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించే అవాకాశాలున్నాయి. ఇందుకు సంబంధించి శనివారం అధికారిక ప్రకటన వెలువడనుంది. ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన ప్రకారం పెన్షన్ పెంపు తదితర హామీలపై విపక్షాల నుంచి వత్తిడి పెరగనున్న నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంతో పాటు విద్యుత్ కొనుగోలు, గొర్రెల పంపిణీ పథకంలో అవకతవకలపై విచారణ, ఫోన్ ట్యాపింగ్ తదితర అంశాలపై మంత్రివర్గంలో చర్చకు వచ్చే అవకాశాలున్నాయి.

## 'రైతు భరోసా' ఎప్పుడు?



### ఆశగా ఎదురుచూస్తున్న అన్నదాతలు

ప్రజాపక్షం/హైదరాబాద్

రైతు భరోసా కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 'రైతుబంధు' పేరుతో పెట్టుబడి సహాయం కింద ఎకరాకు రూ.5 వేల చొప్పున రెండు పంటలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా' కింద ఎకరాకు రూ.7,500 చొప్పున రెండు పంటలకు రూ.15 వేలు అందించనున్నట్లు ప్రకటించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో పోల్చితే ఎకరాకు అదనంగా రూ.5 వేలు అందనుండడంతో ఇక తమ కష్టాలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు వారం ముందుగానే రాష్ట్రంలోకి ప్రవేశించడం, రాష్ట్ర వ్యాప్తంగా విస్తరంగా వర్షాలు కురుస్తుండడంతో మరింత ఆనంద పడుతున్నారు. సకాలం వర్షాలు కురువడంతో ముందుగానే పంటల సాగుకు సిద్ధ పడ్డ రైతన్నలు పంట పెట్టుబడి అత్యవసర కావడంతో ప్రభుత్వ సహాయం ఎప్పుడేప్పుడా అని ఎదురు చూస్తున్నారు.

**నిబంధనలు ఖరారుకు ప్రభుత్వం కసరత్తు :** జూన్ లో ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పెట్టుబడి సహాయం కింద రైతులకు అందించాల్సిన రైతు భరోసాకు సంబందించి విధి విధానాలను ఖరారు చేయనున్నట్లు గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. ఇదేక్రమంలో గత రబీ పంట వరకు సాగు చేయని భూములకూ గత ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో అన్నివర్గాల నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విధి విధానాల ఖరారుకు సంబంధించి అఖిలపక్షంతో పాటు రైతులు, రైతు సం ఘాల అభిప్రాయం తీసుకుని రైతులు, మంత్రివర్గంతో పాటు అసెంబ్లీలో చర్చించి ఖరారు చేసేందుకు సమాయత్తం అవుతోంది.

**ముందేవచ్చిన వర్షాలతో రైతులకు పెట్టుబడి ఇబ్బందులు**

గత ఏడాది వర్షాలు సకాలంలో రాకపోవడంతో జూలై నాటికి రైతులు పంట సాగును మొదలు పెట్టారు. దీంతో పంట పెట్టుబడి సహాయం కొంత అలసమైనా రైతులు పెద్దగా ఇబ్బందులు పడలేదు. కానీ ఈ ఏడాది ప్రకృతి కరుణించడంతో ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా విస్తరంగా వర్షాలు కురువడంతో పంట సాగుకు సంబంధించి జూన్ మొదటి వారంలోపే అన్నదాతలు అన్ని ఏర్పాట్లను చేసుకున్నారు. వరి సాగుకు సంబంధించి దుక్కులు దున్నేందుకు ఎకరాకు తరువాయి 8లో

# దక్షిణాఫ్రికా అధ్యక్షుడుగా మళ్ళీ రామఫోసా

## డెమొక్రటిక్ ఎలయెన్స్ మద్దతు



**జోహన్నెస్‌బర్గ్ :** దక్షిణాఫ్రియా లో పార్లమెంటు ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం ఏర్పాటులో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిపోయింది. మే 29న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పూర్తి మెజారిటీని కోల్పోయి ఏకైక పెద్దపార్టీగా మిగిలిపోయిన ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్ (ఎన్ ఎన్ సి) పార్టీకి మద్దతు ఇచ్చేందుకు డెమొక్రటిక్ ఎలయెన్స్ పార్టీ ముందుకు వచ్చింది. గురువారం రాత్రి పొద్దుపోయాక ఎన్ఎన్‌సి పార్టీ ఈ మేరకు ఒక ప్రకటన చేసింది. దీంతో రెండోసారి దేశాధ్యక్షుడుగా రామఫోసా శుక్రవారంనాడు ఎన్నికయ్యారు. డెమొక్రటిక్ ఎలయెన్స్‌పార్టీ రెండోస్థానంలోఉండగా, జాకబ్ జుమా పార్టీ మూడోస్థానంలో ఉంది. సైరిల్ రామఫోసా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందుగా ఎంపీలు అందరూ ప్రమాణ స్వీకారం చేస్తారు. డెమొక్రటిక్ ఎలయెన్స్‌పార్టీతో ఒప్పందం బహిర్గతం కాన్నప్పటికీ డిప్యూటీ స్పీకర్ పదవి, ఇతర ముఖ్యమైన పదవులురికకి ఇవ్వాల్సి ఉంటుంది. 2022లో అగ్నిప్రమాదం అనంతరం పార్లమెంటు భవంతిని ఇంకా పునర్నించకపోవడంతో ఎంపీలు అందరూ కేప్‌టౌన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తారు. 1994లో అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రలో మొదటిసారి ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్‌కు ప్రజాదరణ తగ్గిపోయింది. 2019లో 57.5 ఓట్లు 2024 ఎన్నికల్లో 40 శాతానికి తగ్గిపోవడంతో ఇతర పార్టీల మద్దతులో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వచ్చింది. దీంతో ఎన్నికలు జరిగి 15 పూర్తయినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు.

# క్యూబా చేరిన రష్యా యుద్ధ నౌకలు

**హవానా :** రష్యా యుద్ధ నౌకలు క్యూబా చేరుకున్నాయి. కరీబియన్ జలాల్లో సైనిక విన్యాస ప్రయోజనాల నిమిత్తం నిత్యం జరిగే సాధారణ ఆదాన ప్రదానాల ప్రాతిపదికపై రష్యా యుద్ధ నౌకలు క్యూబాకు చేరుకున్నాయని ఆ దేశ ప్రభుత్వం 15 రోజుల క్రితమే నౌకలు బయలుదేరిన సందర్భంగా తెలియజేసింది. ఐతే ఉక్రేన్‌కు నిషేధిత ఆయుధాలు ఉపయోగించే అధికారాలు ఇస్తూ అమెరికా అధ్యక్షుడుజో బైడెన్ నిర్ణయం తీసుకున్న రెండు వారాలకే రష్యా యుద్ధ నౌకలు క్యూబా తీరానికి వచ్చి చేరాయని వెస్టర్న్ మీడియా గగ్గోలు పుట్టించింది.ఇప్పుడు తాజాగా జి–7 సమావేశంలో కూడా ఉక్రేన్‌తో పదేళ్ళ భద్రతా ఒప్పందంతోపాటు భారీగా ఆర్థిక సహాయం అందజేయడం కూడా యుద్ధ వాతావరణాన్ని రెచ్చగొట్టే చర్యలేతప్ప శాంతి సాధనకు అమెరికా, యూరోపియన్ యూనియన్ ఎంతమాత్రం కట్టుబడిలేవని మరోవైపు రష్యా మీడియా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. అట్లాంటిక్ సముద్రంలో సైనిక విన్యాసాల అనంతరం రష్యా అణు జలంతర్గామి, యుద్ధ నౌక హవానా జలాల్లో ప్రవేశించాయని వెస్టర్న్ మీడియా ప్రకటించగా, ఈ జలంతర్గామికి అణుసామర్థ్యం లేదని రష్యా, క్యూబా ప్రభుత్వాలు స్పష్టం చేశాయి. క్యూబా, వెనిజులా లకు మిత్రదేశమైన రష్యా నౌకలు 2008 నుండీ తరచు కరీబియన్ జలాల్లోకి వస్తూనే ఉంటాయి.



# ఫ్రాన్స్‌లో కమ్యూనిస్టుల 'న్యూ పాపులర్ ఫ్రంట్'

**పారిస్ :** ఫ్రెంచ్ పార్లమెంటు ఎన్నికల్లో పోరాటం చేసేందుకు కమ్యూనిస్టుపార్టీలు ఐక్యంగా ముందుకు వచ్చాయి. ప్రగతిశీలపార్టీలన్నీ ఐక్యంగా ఒక ఒప్పందానికి రావడతో పచ్చిమితవాదులతో పోరాటం చేసేందుకు ఒక పాపులర్ ఫ్రంట్ ఆవిర్భవించింది. గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఫ్రంట్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను కూడా విడుదల చేసింది. సోషలిస్టు పార్టీ (పిఎస్), గ్రీన్స్–ఫ్రెంచ్ కమ్యూనిస్టు పార్టీ (పిసిఎఫ్), లా ఫ్రాన్స్ ఇన్‌సౌమైస్ (ఫ్రాన్స్ అన్‌బౌండ్) ఎల్ఎఫ్ఐ పార్టీలన్నీ కలిసి సంయుక్తంగా ఒకేవేదికమీదకు వచ్చి బలమైనశక్తిగా ఆవిర్భవించాయి. ప్రతి నియోజకవర్గంలోనూ ఈ ఎన్నికల్లో 'న్యూ పాపులర్ ఫ్రంట్' అభ్యర్థులు మితవాదులపై పెద్ద ఎత్తున పోటీకి దిగుతున్నారని ఫ్రంట్ శుక్రవారంనాడు ప్రకటించింది. తమ పార్టీలన్నీ సయోధ్యగా ఉన్నాయనీ, ఓట్లు చీలిపోకుండా బహుముఖ అభ్యర్థులు పోటీకి దిగకుండా ఒప్పందాలు చేసుకున్నామనీ, ప్రతి నియోజకవర్గంలోనూ 'న్యూ పాపులర్ ఫ్రంట్' తరపున ఒకేఒక అభ్యర్థి పోటీకి దిగుతారనీ, వీరంతా ఒకే ఎజెండాతో, ఉమ్మడివేదిక దారా ఎన్నికల ప్రచారం చేస్తారనీ ఈ ఫ్రంట్‌కు నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టు నాయకుడు, ఫైర్‌బ్రాండ్ జీన్ లక్ మెలెంఛోన్ చెప్పారు. ఈ ఫ్రంట్ ఆవిర్భావంతో ఫ్రాన్స్ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం ఆరంభమైందని ఆయన అన్నారు. అనేక రోజులపాటు చర్చలు చాలా సంక్లిష్టమైన వాతావరణంలో జరిగిన తర్వాత ఒక కృత నిశ్చయంతో ఈ ఉమ్మడి ఫ్రంట్ ఆవిర్భవించిందని మెలెంఛోన్ చెప్పారు. అభ్యర్థులను ఖరారు చేసేందుకు, ఉమ్మడి మేనిఫెస్టో తయారు చేసేందుకు చర్చోపచర్చలతో తాము అందరం నాలుగు నిద్రలేని రాత్రులు గడిపామని మెలెంఛోల్ అన్నారు. తనతోపాటు ఎంతో శ్రమించిన జాతీయ నాయకులందరికీ ఆయన అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. 2022 ఎన్నికల్లో పచ్చిమితవా నేషనల్ ర్యాలీ పార్టీని అడ్డుకోలేకపోయినప్పటికీ 577 మంది సభ్యులుగల జాతీయ అసెంబ్లీకి 25 శాతం డిప్యూటీలను కమ్యూనిస్టుపార్టీలన్నీ పంపగలిగాయి.



### ఫ్రాన్స్‌ను మితవాద దేశంగా ఉండనివ్వం



ఫ్రాన్స్‌ను పచ్చిమితవాద దేశంగా ఉండనివ్వబోమని 'ప్లేస్ పబ్లిక్యూ' పార్టీ నాయకుడు, యూరోపియన్ పార్లమెంటు సభ్యుడు రఫాయిల్ గ్లక్స్‌మాన్ చెప్పారు. ఆయనకూడా కమ్యూనిస్టులు ఏర్పాటు చేసిన ''న్యూ పాపులర్ ఫ్రంట్''తో చేతులు కలిపారు. గత ఎన్నికల్లోనే నేషనల్ ర్యాలీ పార్టీ పట్టుసాధించింది. జూన్ రెండోవారంలో యూరోపియన్ యూనియన్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ఫ్రాన్స్‌లో విజయఢంకా మోగించడంతో అందరిలో భయాందోళన రేగింది. దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ మూడేళ్ళు ముందుగానే దేశ జాతీయ అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలు ప్రకటించడంతో కొత్త సమీకరణలకు తెరలేచింది. ఫ్రాన్స్ దేశాన్ని పచ్చిమితవాద నేషనల్ ర్యాలీపార్టీ లీపెన్ కుటుంబంగా మార్చేదిలేదని, ఆయనకే దేశాన్ని వదిలిపెట్టబోమని గ్లక్స్‌మాన్ అన్నారు.

# కోర్టులో మెజిస్ట్రేట్‌పై పోలీస్ అధికారి కాల్పులు

**నైరోబీ :** తూర్పు ఆఫ్రికాదేశం కెన్యా రాజధాని నైరోబీలో ఒక పోలీసు అధికారి కోర్టులో మెజిస్ట్రేట్‌పై కాల్పులు జరిపాడు. వెంటనే అక్కడే ఉన్న ఇతర పోలీసు అధికారులు అప్రమత్తమై ఆ పోలీసు అధికారిని కాల్చి చంపారు. తప్పుచేసి పరారైన పోలీసు అధికారి భార్య బెయిలును రద్దు చేస్తూ మకదారా ప్రిన్సుపుల్ మెజిస్ట్రేట్ కివుతి ఉత్తర్వు జారీ చేయడంతో తీవ్ర ఆగ్రహం చెందిన పోలీసు అధికారి ఆ మహిళా మెజిస్ట్రేట్‌పై కాల్పులు జరిపాడు. పశ్చిమ కెన్యాలోని లోండియాని పోలీస్ స్టేషన్ అధికారిగా ఆయన పనిచేస్తున్నాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మెజిస్ట్రేట్ సహా ఇతర ముగ్గురు పోలీసు అధికారులకు ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు.

# ఇప్పటికి లెక్క తేలింది

## టర్కీ భూకంప మృతులు 45,784

**ఇస్తాంబుల్ :** చరిత్రలో అత్యంత ఘోర, విషాదకరమైన భూకంపాలలో ఒకటిగా గత ఏడాది టర్కీలో నమోదైన భూకంపంలో మరణించినవారి సంఖ్య ఎంతో లెక్క తేలింది. ఏడాదిపాటు అన్ని విధాలుగా సమాచారాన్ని సేకరించి టర్కీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ (టిఎన్ఐఎస్) ఒక నివేదిక రూపొందించింది. ఈ నివేదక ప్రకారం టర్కీలో అనేకసార్లు వచ్చిన భూకంపంవల్ల గత ఏడాది 45,784 మంది మరణించారని టిఎన్ఐఎస్ శుక్రవారంనాడు విడుదల చేసిన నివేదికలో ప్రకటించింది. భూకంపంవల్ల సుమారు 50,000 మంది మరణించారని టర్కీ ప్రభుత్వం గతంలో ఉజ్జాయింపు ప్రకటన చేసింది. టర్కీ కహ్రమన్మరాస్ రాష్ట్రంలో 2023 ఫిబ్రవరి 6వ తేదీన రిచ్‌టర్ స్కేలుపై 7.7, 6.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ తర్వాత టర్కీలోని 11 రాష్ట్రాలలో వేలసార్లు భూమి కంపించి ఆ దేశాన్ని భయభ్రాంతులకు గురిచేసింది. ప్రపంచవ్యాప్తంగా టర్కీకి సానుభూతి, సహాయం లభించింది.


# ఇక పదేళ్ళు ఉక్రేన్‌కు అమెరికా యుద్ధ సహాయం

**బోర్గో ఇగ్నాజియా :** ఉక్రేన్–అమెరికా మధ్య పదేళ్ళపాలు చెల్లుబాటయ్యే విధంగా భద్రతా ఒప్పందం జరిగింది. ఇటలీలో జి–7 సదస్సు వేదికపై ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా ఉక్రేన్‌కు ఇప్పటి వరకు నిషిద్ధంగా ఉన్న ఎఫ్–16 వంటి యుద్ధ విమానాలు కూడా ఉపయోగించుకోవచ్చు. ఈ ఒప్పందం కింద అమెరికా నుండి ఉక్రేన్‌కు పది సంవత్సరాల పాటు యుద్ధ సహాయం లభిస్తుంది. అదేవిధంగా యుద్ధం కోసం రుణ సహాయం కింద ఐదు వేల కోట్ల డాలర్ల రుణం ఇచ్చేందుకు జి–7 దేశాలు సుముఖత వ్యక్తం చేశాయి. దీంతో రష్యా–ఉక్రేన్ మధ్య యుద్ధం మరింత భీకరంగా కొత్త మలుపు తీసుకునే అవకాశాలు కనిపిస్తునాయి. ఇటలీలోని రిజార్టులో మూడురోజుల జి–7 సదస్సులో ఆ దేశాల నాయకులు ఉక్రేన్‌కు ఆర్థిక సహాయం అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఉక్రేన్‌లో యుద్ధ నేపథ్యంలో ప్రపంచవ్యాపంగా రష్యాకు ఉన్న 260 బిలియన్ డాలర్ల ఆస్తులను స్తంభింపజేసిన తర్వాత వాటి నుండే ఉక్రేన్‌కు ఆర్థిక సహాయం, యుద్ధ సహాయం, పునర్నిర్మాణ సహాయం అందించాలని జి–7 దేశాలు నిర్ణయిచాయి. దీంతోపాటు బ్రిటన్ కూడా విడిగా ఉక్రేన్‌కు యుద్ధ సహాయం అందజేస్తుంది. పదేళ్ళపాటు ఉక్రేన్‌తో భద్రతా ఒప్పందం చేసుకున్న సందర్భంగా బైడెన్ బోర్గో ఇగ్నాజియా సదస్సులో మాట్లాడుతూ, తమనుఎవ్వరూ విడదీయలేరని రష్యాకు హెచ్చరిక చేశారు. ఉక్రేన్‌ను ఒంటరిగా వదిలిపెట్టేదిలేదని, తాము ఉక్రేన్ వెంట ఉనామని జర్మనీ అధినేత షుల్జ్ ప్రకటించారు. ఈ సందర్భంగా జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉక్రేన్ స్వాతంత్ర్యాన్ని బైడెన్, జి–7 దేశాలు కాపాతున్నాయన్నారు. బైడెన్‌తోపాటు అతిథేయ దేశ ప్రధానమంత్రి జార్జియో మెలోని, యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాడెంర్ లేయన్, రిషి సునాక్ (బ్రిటన్), మేక్రాన్ (ఫ్రాన్స్), జపాన్ (ఫుమియో కిషిదా), కెనడా (జస్టిన్ ట్రూడో) తదితరులు పాల్గొన్నారు.



### ప్రతిఘటన తప్పదు : పుతిన్

ఉక్రేన్‌కు ప్రమాదకర ఆయుధాలిచ్చి ప్రోత్సహించాలని జి–7 దేశాలు నిర్ణయించిన తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్ తీవ్రంగా స్పందిచారు. ఇందుకు ప్రతిగా మరచిపోలేనంత బాధ కలిగించే ప్రతిఘటన ఎదురవుతుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఉక్రేన్‌కు బంపర్ ఆఫర్ కూడా ఇచ్చారు. ప్రస్తుతం ఉక్రేన్‌లో రష్యా సేనలు ఆక్రమించుకున్న నాలుగు ప్రాంతాల నుండీ గనుక ఉక్రేన్ సైన్యం ఖాళీ చేసి వెనక్కు వెళ్ళిపోవడంతోపాటు నాటో కూటమి సభ్యత్వం ఊసు ఎత్తకుండా ఉంటే రేపే యుద్ధం విరమించి శాంతి సంధికి, చర్చలకు తాము సిద్ధపడతామని ప్రకటించారు. కానీ ప్రస్తుత పరిస్థితులు ఆ విధంగా కనిపించడంలేదని అన్నారు. ఇటలీలో, స్విట్జర్లాండులో సదస్సుల ద్వారా యుద్ధ యత్నాలే జరుగుతున్నాయని,ఉక్రేన్‌ను ముందుకు ఎగదోసి మూడో ప్రపంచయుద్ధం అణుయుద్ధంగా మార్చి ఎవరికీ ఏమీ మిగల్చకుండా చేసే ప్రయత్నాలు జరుగుతునాయని హెచ్చరిక చేశారు. రష్యా ఆస్తులను పణంగగా పెట్టి ఉక్రేన్‌కు యుద్ధ సహాయం చేసేందుకు తీర్మానించిన జి–7 సదస్సుపై రష్యా విదేశాంగమంత్రి మారియా జఖరోవా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రష్యా ఆస్తులను స్తంభింపజేసి ఆ ఆదాయాన్ని ఉక్రేన్‌కు ధారాదత్తం చేయడం తీవ్రమైన నేరమని, దీనికి తగిన మూల్యం, ప్రతిఘటన తప్పదని అన్నారు. డోనెస్క్, లూహాన్స్, జెపోరిఝియా, ఖెర్సన్ ప్రాంతాలను ప్రస్తుతం రష్యా అక్రమించుకుంది. ఇదిలా ఉండగా రాత్రికి రాత్రే తాము 57 ఉక్రేన్ డ్రోన్లను కూల్చివేశామని రష్యా సైన్యం శుక్రవారంనాడు ప్రకటించింది.



# సమస్యల పరిష్కారంలో ఇయు ముందంజ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ 11వ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా డిపోల వద్ద సంబరాలు జరిపి కార్మికులు వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర కార్యాలయంలో కూడా 11వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది, పతాకావిష్కరణ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాబు చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ యూనియన్ ఎప్పుడూ ముదుంటుందని తెలిపారు. 2021 వేతన సవరణ ప్రతిపాదనలు యాజమాన్యానికి సమర్పించామని, ఆ ప్రతిపాదనలలో డ్రైవర్కు జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు అర్హత కల్పించమని ప్రతిపాదించామన్నారు. యాజమాన్యం కూడా దీనిపై స్పందిస్తూ డ్రైవర్లకు ఆ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశామన్నారు. యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవంలో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి జె.రాఘవులు, రాష్ట్ర కోశాధికారి కె.రామ్ రెడ్డి, ప్రచార కార్యదర్శి సి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి బి.జ్యోతి, బర్కత్పుర డిపో కార్యదర్శి ముత్యాలుతో పాటు అనేకమంది కార్యకర్తలు, నాయకులు కార్యక్రమానికి హాజరై జయప్రదం చేశారు.



# కప్పిపుచ్చుకునే యత్నం : ఖర్గే

(మొదటి పేజీ తరువాయి)

డబ్బులు చేతులు మారినట్లు తెలిసిందన్నారు. మోదీ ప్రభుత్వం చెబుతున్నట్లుగా నీట్ పేపర్‌లు లీక్ కానట్లయితే అరెస్టులు ఎందుకు జరుగుతున్నాయని ఖర్గే ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం దేశ ప్రజలను గతంలో , ఇప్పుడు మోసం చేస్తుందా? మోదీ ప్రభుత్వం 24 లక్షల మంది విద్యార్థుల ఆకాంక్షలను చిదిమేస్తోందన్నారు. ఒక లక్ష వైద్య విద్య సీట్ల కోసం 24 లక్షల మంది విద్యార్థులు రాత్రింబవళ్ళు కష్టపడి చదివారని, ఇందులో 55వేల సీట్లు ప్రభుత్వ కళాశాలల్లోనే ఉన్నాయని, వాటిలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, ఇబిసి రిజర్వేషన్ కేటగిరి కూడా ఉన్నాయని తెలిపారు. ఈ సారి ప్రభుత్వం ఎన్‌టిఎను దుర్వినియోగం చేసి, మార్కులు, ర్యాంకులను రిగ్గింగ్ చేసిందని, దీంతో రిజర్వు స్థానాలకు కటాఫ్ కూడా పెరిగిందన్నారు. గ్రేస్ మార్కులు, పేపర్ లీకులు అనే క్రీడ ద్వారా బాగా చదివే విద్యార్థులకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో తక్కువ ఫీజుకు రావాల్సిన సీటును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన బిజెపి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే యువత స్వప్నాలను ధ్వంసం చేసిందని ప్రియాంక గాంధీ తన ''ఎక్స్'' ఖాతాలో పోస్ట్ చేశారు.

# బదిలీ వేటు

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి సి.హెచ్ రమణకుమార్‌కు ముద్రణ సేవల డైరెక్టర్‌గా బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తెలుగు పాఠ్యపుస్తకాలలో ముందుమాటలో మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు, అధికారుల పేర్లను ముద్రించారు. దీంతో 24 లక్షల పుస్తకాలను పాఠశాల విద్యాశాఖ వెనక్కి తీసుకున్నది. తొలుత ఆ పేజీలను చించేయాలని అధికారులు నిర్ణయించారు. కానీ ఆ పేజీ వెనకాల 'వందేమాతరం, జాతీయగీతం, ప్రతిజ్ఞ ఉండటంతోఆ అట్టకు లోపల వైపు అతికించాలని, అభ్యాస దీపికలో ఉన్న ముందుమాటను తొలగించాలని ఉన్నతాధికారులను ఆదేశించింది.

# మీరేమంటారు?

(మొదటి పేజీ తరువాయి)

చేయాలంటే ఎన్‌టిఎ ప్రతిస్పందన ముఖ్యంగా అవసరమనీ పేర్కొంది. ''ఇది దేశంలో 24 లక్షలమంది విద్యార్థులకు సంబంధించిన భవిష్యత్తు'' అని న్యాయవాది వ్యాఖ్యానించగా, ''మేం అర్థం చేసుకున్నాం, ఆ విషయంలో మాక్కూడా చాలా ఆందోళన ఉంది'' అని ధర్మాసనం పేర్కొంది.

### పలు హైకోర్టుల్లో నీట్ పిటిషన్లను సుప్రీంకు బదిలీ చెయ్యండి

పలు హైకోర్టుల్లో నీట్ అక్రమాలపై దాఖలైన పిటిషన్లను అన్నింటినీ సుప్రీం కోర్టుకు బదిలీ చేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ సుప్రీంకోర్టును కోరింది. ఈ విషయంపై తాము వివిధ కోర్టుల్లో పిటిషనర్లకు నోటీసులు ఇచ్చామని ఈ సందర్భంగా ఎన్‌టిఎ తరపు న్యాయవాది వర్ధమాన్ కౌశిక్‌కు తెలియజేశారు.

# పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఎలా పరిష్కరిస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే సంబంధిత తహసీల్దారుల లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వారం లోగా పరిష్కరించేందుకు ఎలాంటి ప్రణాళికతో ముందు కెళ్తారో తహసీల్దారులను అడిగి తెలుసు కున్నారు. డాటా కరెక్షన్స్, మ్యుటేషన్, సక్సేషన్ లాంటి దరఖాస్తులు ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తహసీల్దర్లను నవీన్‌మిట్టల్ ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన రెవిన్యూ ఫిర్యాదుల్లో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.

# రూ.కోటి పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. భారత ప్రభుత్వం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, కువైట్‌లోని భారత దౌత్యకార్యాలయం కూడా అంచనాలకు అనుగుణంగానే చర్యలు తీసుకున్నప్పటికీ, ఈ సమస్యను ఇంతటితో మరచిపోకుండా అధిక ప్రాధాన్యం ఇచ్చి, ప్రముఖ అంశంగా తీసుకుని చర్చించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆ ప్రకటనలో అమర్‌జీత్ కౌర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విదేశంలో కావచ్చు లేదా భారతదేశంలో కావచ్చు, ఇదేవిధమైన అగ్నిప్రమాద ఘటనలు ఢిల్లీ లేదా మరొకచోట జరిగినవన్నీ కార్మికులకు రక్షణలేని నివాసాలు, పరిపరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉన్నాయన్న విషయాన్ని మనకు గుర్తుచేస్తున్నాయని పేర్కొన్నారు.

### ఫిర్యాదులొచ్చినా పని పరిస్థితులు మెరుగుపడలేదు

ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి సంబంధించి ప్రపంచబ్యాంకు నిర్దేశించిన ప్రామాణికతల ర్యాంకింగ్‌లు పొందాలనే తాపత్రయంతో నిబంధనలను సడలించిన కేంద్ర ప్రభుత్వం కార్మికుల పని పరిస్థితులకు సంబంధించిన తనిఖీలను రద్దు చేయడపై ఎఐటియుసి పదేపదే తీవ్ర వ్యతిరేకత, అభ్యంతరాల వ్యక్తం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా అమర్‌జీత్ కౌర్ గుర్తు చేశారు. దేశంలో రోజు రోజుకూ నిరుద్యోగం పెరిగిపోతూ ఉండటంతో ఆర్థిక సమస్యలతో విసిగి వేసారిన పరిస్థిల్లో ఏదో ఒక పనిచేసుకోవాలనే కోరికతో ప్రజల వలసలు కూడా బాగా పెరుగుతున్నాయనీ,ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలదృక్పథంతో పని ప్రదేశాల్లో వారికి ప్రభుత్వం పూర్తి భద్రతకు, భరోసా ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా 2022, 2023 సంవత్సరాలలో 1400 భారత కార్మికులు కువైట్‌లో మరణించారని పార్లమెంటు తెలియజేసింది, అందువల్ల వలస కార్మికులకు న్యాయం చేయాలని మృతుకు ఎఐటియుసి కోరినవిధంగా కోటి రూపాయలు వంతున, గాయపడిన వారికి రూ.50 లక్షలు వంతున పరిహారం ఇవ్వాలని అమర్‌జీత్ కౌర్ కోరారు.

# 'జమిలి' నివేదిక

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించాలని, వాటితో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు కూడా కలిసి వచ్చే విధంగా వంద రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలని ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సు చేసింది. కమిటీ సిఫార్సులను ఆచరణలోకి వచ్చేందుకు 'అమలు బృందాన్ని' ఏర్పాటును ప్రతిపాదించింది. జమిలి ఎన్నికల ద్వారా వనరులు ఆదా, అభివృద్ధి వేగవంతం, సామాజిక ఐక్యత, ప్రజాస్వామ్య పునాదులు బలోపేతవం అవుతాయని, ఇండియా అనగా భారత్ అనే ఆకాంక్షలు నిజమవుతాయని కమిటీ తెలిపింది. అలాగే జమిలీ ఎన్నికలకు వీలుగా రాష్ట్ర ఎన్నికల సంఘాలతో చర్చించి జాతీయ ఎన్నికల కమిషన్ ఒకే ఎన్నికల జాబితా, ఓటర్ ఐడి కార్డులు రూపొందించాలని ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సు చేసింది. 'ఒకే దేశం ఒకే ఎన్నిక'కు వీలుగా రాష్ట్ర శాసనసభల ఆమోదం అవసరం లేకుండా 18 రాజ్యాంగ సవరణలకు కమిటీ సిఫార్సు చేసింది. వీటికి సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లులను పార్లమెంటు ఆమోదించాల్సి ఉంటుంది. ఒకే ఓటరు జాబితా, ఒకే ఓటరు ఐడి కార్డు కోసం సగం రాష్ట్రాల శాసనసభలు ఆమోదించాలి.

### 2029 నుంచే జమిలీ ఎన్నికలు?

జమిలీ ఎన్నికలపై లా కమిషన్ కూడా త్వరలోనే నివేదిక ఇవ్వనుంది. 2029 సంవత్సరం ప్రారంభం నుండి లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలు, మున్సిపాలిటీ, పంచాయతీల వంటి స్థానిక సంస్థలకు జమిలీ ఎన్నికలు నిర్వహించాలని అందులో సిఫార్సు చేయనున్నట్లు సమాచారం. హంగ్ అసెంబ్లీ, అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందిన సందర్భాలలో ఐక్య ప్రభుత్వాల నిబంధనను ప్రతిపాదించినట్లు తెలిసింది.

# రెవెన్యూ ట్రిబ్యునల్

(మొదటి పేజీ తరువాయి)

ధరణి పోర్టల్ లో మార్పులుచేర్పులు చేపట్టబోతున్నామన్నారు. గత ప్రభుత్వం పార్ట్‌బి లో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని, ఈ సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

### అధ్యయనం చేయకుండానే ధరణిని తెచ్చారు

గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎటువంటి అధ్యయనం చేయకుండానే ధరణి పోర్టల్ తీసుకురావడంతో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రెవెన్యూ వ్యవస్థ (ధరణి) ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని, ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేసేందుకు అయిదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఈ కమిటీ చేసిన సిఫారసులపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించామని, ఈ కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేదానికంటే ముందు అన్ని జిల్లా కలెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు మంత్రి వివరించారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూ సంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాలలోని ఆర్ఒర్ చట్టాన్ని క్షుణ్ణంగా పరిశీలించిందన్నారు.

# అనిశ్చితి

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించింది. ఈ దృష్ట్యా ఈసారి అవే రిజర్వేషన్లు అమలుచేయాల్సి ఉంటుంది. కాని అసెంబ్లీ ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. గత ప్రభుత్వం హయాంలో రాజకీయ ప్రాబల్యాలను దృష్టిలో పెట్టుకొని కొత్త మండలాల ఏర్పాటు జరిగింది. ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. గత ప్రభుత్వం హయాంలో రాజకీయ ప్రాబల్యాలను దృష్టిలో పెట్టుకొని కొత్త మండలాల ఏర్పాటు జరిగింది. ఎన్నికల అనంతర కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని కొత్త మండలాలు ఏర్పడ్డాయి. జిల్లాల పునర్విభజన జరిగింది. ఈ క్రమంలో ములుగు జిల్లా కొత్తగా ఏర్పాటైంది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాస్థానంలో హన్మకొండ, వరంగల్ జిల్లాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు మండలాల బదిలీ జరిగింది. ఇలా జరిగినా.. ఈ మండలాలు పాత జడ్పీ పాలక వర్గ పరిధిలోనే ఇప్పటి వరకు కొనసాగుతూ వచ్చాయి. బీసీ ఓటర్ల సంఖ్య పెరగడంతో రిజర్వేషన్లలో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉన్నట్లు పంచాయతీరాజ్ శాఖాధికారులు భావిస్తున్నారు. అయితే కొత్త ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల వివరాలను అడగటంతో వివరాలను పంపించారు. జులై 5తో జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల పాలకవర్గాల గడువు ముగియనుండటంతో తదుపరి ప్రభుత్వ ఆదేశాల కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. ఆ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నారు.

### 70 జెడ్‌పిటిసిలు.. 1030 ఎంపిటిసిలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 70 జడ్పీటీసీ, 1030 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. హన్మకొండ జిల్లాలో ప్రస్తుతం 7 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. హసన్‌పర్తి, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు, ధర్మసాగర్, ఐనవోలు జిల్లాల పునర్విభజన ఫలితంగా ఐదు మండలాలు ఆత్మకూరు, శాయంపేట, దామెర, పరకాల, నడికూడ హన్మకొండ జిల్లా పరిధిలోకి వచ్చాయి. దీంతో హన్మకొండ జిల్లాలో జడ్పీటీసీ స్థానాల సంఖ్య 12కు పెరగనున్నది. జిల్లాలో ఎంపీటీసీ స్థానాలు 86 ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా పరిధిలో ప్రస్తుతం 16 జడ్పీటీసీలు ఉన్నాయి. ఏడాది కిందట మండలాల పునర్విభజనతో రెండు మండలాలు సీరోలు, ఇనుగుర్తి వచ్చి చేరాయి. దీంతో ఈ జిల్లాలో మొత్తం జడ్పీటీసీల సంఖ్య 18కి చేరనుంది. ఎంపీటీసీ స్థానాలు 198 ఉన్నాయి. జనగామ జిల్లాలో 12 జడ్పీటీసీలు, 141 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రస్తుతం 11 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. కొంత కాలం కిందట పునర్విభజనతో నూతన గోరికొత్తపల్లి వచ్చి చేరింది. దీంతో ఈ జిల్లాలో జడ్పీటీసీ సంఖ్య 12కు చేరనుంది. ఎంపీటీసీ స్థానాలు 106 ఉన్నాయి. ములుగు జిల్లాలో 9 జడ్పీటీసీలు ఉన్నాయి. ఎంపీటీసీలు 87, వరంగల్ జిల్లాలో 16 జడ్పీటీసీలు, 412 ఎంపీటీసీలు స్థానాలు ఉన్నాయి.

# పవన్‌కు పంచాయతీరాజ్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ఎవరికీ అపాయింట్‌మెంట్లు ఇవ్వకుండా తన నివాసంలో శాఖల కేటాయింపుపై సుదీర్ఘ కసరత్తు చేసిన చంద్రబాబు, శాఖల వ్యవహారాన్ని ఓ కొలిక్కి తెచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వ చరిత్రలో తొలిసారిగా ఎస్‌సి (మాదిగ) సామాజికవర్గానికి చెందిన మహిళా నేత వంగలపూడి అనితకు కీలకమైన హోం శాఖ బాధ్యతలు అప్పగించడం విశేషం.

### మంత్రులకు కేటాయించిన శాఖలు ఇవే

చంద్రబాబు – సాధారణ పరిపాలన శాఖ, శాంతిభద్రతలు
పవన్‌కల్యాణ్ (ఉపముఖ్యమంత్రి) – పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ
లోకేష్ – మానవ వనరులు, ఐటీ, రియల్ టైమ్ గవర్నెన్స్(ఆర్టీజీ)
వంగలపూడి అనిత – హోంశాఖ, విపత్తు నిర్వహణ
అచ్చెన్నాయుడు – వ్యవసాయ, అనుబంధ శాఖలు
కొల్లు రవీంద్ర – గనులు, జియాలజీ, ఎక్సైజ్
నాదెండ్ల మనోహర్ – ఆహార, పౌరసరఫరాలు
పొంగూరు నారాయణ – మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి
సత్యకుమార్ యాదవ్ – ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య
నిమ్మల రామానాయుడు – జలవనరుల అభివృద్ధి
ఎన్ఎండీ ఫరూక్ – న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమం
ఆనం రామనారాయణరెడ్డి – దేవదాయ
పయ్యావుల కేశవ్ – ఆర్థికం, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలు
అనగాని సత్యప్రసాద్ – రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు
కొలుసు పార్థసారథి – గృహనిర్మాణం, సమాచార శాఖ
డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి – సాంఘిక సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాలు
గొట్టిపాటి రవికుమార్ – విద్యుత్ శాఖ
కందుల దుర్గేష్ – పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ
గుమ్మడి సంధ్యారాణి – మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం
బిసి జనార్దన్‌రెడ్డి – రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడులు
టీజీ భరత్ – పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి
ఎస్.సవిత – బిసి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత
వాసంశెట్టి సుభాష్ – కార్మిక, ఫ్యాక్టరీలు, బీమా, వైద్య సేవలు
కొండపల్లి శ్రీనివాస్ – ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాలు
మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి – రవాణా, యువజన, క్రీడలు

# కాళేశ్వరం కమిషన్‌కు జులైలో ఎన్‌డిఎస్‌ఎ, పుణె నివేదిక

'ప్రాణహిత - చేవెళ్ల'ను వదిలి కాళేశ్వరం నిర్మాణం ఎందుకు చేశారు?

ఆరా తీస్తున్న జస్టిస్ పిసి ఘోష్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జూలై మొదటి వారంలో కాళేశ్వరం కమిషన్‌కు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఎ), పుణే సంస్థల నివేదికను సమర్పించే అవకాశం ఉంది. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కొనసాగించకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఎందుకు చేశారు? అనే రికార్డులను ప్రస్తుతం కాళేశ్వరం కమిషన్ పరిశీలిస్తోంది. కేవలం మూడు నెలల ఫ్లడ్ నీళ్లను ఎత్తిపోయడానికి ఇంత ఖర్చు అవసరమా అనే అంశం దిశగా జస్టిస్ పినాకీ చంద్రఘోష్ కమిషన్ తాజాగా విచారణ చేస్తోంది. మరీ ముఖ్యంగా ప్రాణహిత – చేవెళ్లపై ఐదుగురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదిక గురించి కాళేశ్వరం కమిషన్ తాజాగా ఆరా తీస్తోంది. మేడిగడ్డ అన్నారం, సుందిళ్లపై ఇరిగేషన్ శాఖ రిటైర్డ్ ఇంజనీర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రభుత్వాన్ని కాళేశ్వరం కమిషన్ ప్రశ్నించింది. ఇంజనీర్లు, నిర్మాణ సంస్థలకు సంబంధించిన విచారణను పూర్తిచేసిన కాళేశ్వరం కమిషన్..2015 సంవత్సరం ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టుపై రిటైర్డ్ ఇంజనీర్లు ఇచ్చిన నివేదికను కమిషన్‌కు ఇవ్వాలని జస్టిస్ పినాకీ చంద్ర గోష్ కమిటీ ఆదేశించింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగి పోయినా ఆనాటి ముఖ్యమంత్రి గానీ, ఇరిగేషన్ శాఖ మంత్రి గానీ నోరు మొదపక పోవడంపైనా పలు అనుమానాలు కల్గుతున్నట్లు సమాచారం. మేడిగడ్డ ఒక్కటే కాకుండా అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు కూడా నష్టం వాటిల్లడం పట్ల మరో దఫా ఆకస్మిక తనిఖీ నిర్వహించి అవసరమైన వారినీ విచారించాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ భావిస్తోంది.

**రీ డిజైన్‌పై ఎవరి వాదన వారిదే...**

ఇదిలా ఉంటే రీ డిజైన్‌పై ఎవరి వాదన వారిదే ఉంటోంది. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టులో భాగంగా నిర్మించతలపెట్టిన తమ్మిడిహెట్టి బ్యారేజీ వద్ద నీటి లభ్యత లేనందునే దాన్ని రీ డిజైనింగ్ చేసి మేడిగడ్డకు మార్చాల్సి వచ్చిందని గత కెసిఆర్ ప్రభుత్వం చెబుతోంది. కేంద్ర జలసంఘం సూచనల మేరకు మేడిగడ్డకు మార్చి కాళేశ్వరం ఎత్తిపోతల చేపట్టామని పేర్కొంటోంది. కాగా దీనిని ఎవరు సమర్ధిస్తున్నారు? ఎవరు వ్యతిరేకిస్తున్నారు? కారణాలు ఎమిటి? అన్న విషయాలపైనా కమిషన్ ఆరా తీస్తోంది.

## ఆర్‌టిసి బస్సుకింద పడి విద్యార్థిని దుర్మరణం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆర్‌టిసి బస్సులోంచి కాలు జారీ కింద పడదంతో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మధుర నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.బస్సు డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేశాడు. అప్పటికే విద్యార్థిని పై నుంచి బస్సు చక్రాలు పోవడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతురాలిని యూసుఫ్‌గూడలో ఉన్న మాస్టర్స్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న మెహరీన్గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాద ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

## ప్రజావాణిలో 702 దరఖాస్తులు

రెవెన్యూ శాఖ ఫిర్యాదులే అధికం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రతి వారం నిర్వహించే "ప్రజావాణి"కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన 702 దరఖాస్తులు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించిన ఫిర్యాదులే అధికంగా ఉన్నాయి. హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 175, పంచాయతి రాజ్, గ్రామిణాభివృద్ధి శాఖకు సంబంధించి 60 దరఖాస్తులు, పౌరసరఫరాల శాఖకు చెందిన 54, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి 51, హోం శాఖకు సంబంధించి 38 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 374 దరఖాస్తులు అందినట్టు 'ప్రజావాణి' కార్యక్రమ నిర్వహణ అధికారులు వెల్లడించారు. ప్రజావాణి కార్యక్రమ ఇన్‌చార్జ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి పలువురి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ సమస్యలను ఆయనకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లా ల నుంచి వచ్చిన వారు తమసమస్యలపై ఫిర్యాదులు అందజేశారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్య, తదితర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు.

## బస్ భవన్‌ను సందర్శించిన ట్రైనీ ఐఎఎస్‌లు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ ఆర్‌టిసి)లో అమలు చేస్తోన్న పలు కార్యక్రమాలను అధ్యయనం చేయడానికి ట్రైనీ ఐఎఎస్‌లు బస్ భవన్‌ను శుక్రవారం సందర్శించారు. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టిజిఎస్‌ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యక్రమాలను వారికి వివరించారు. ఆర్‌టిసి పనితీరు, ఉద్యోగుల సంక్షేమం, మహాలక్ష్మి పథకం అమలు, ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ కేడర్‌కు చెందిన 2023 బ్యాచ్ ట్రైనీ ఐఎఎస్‌లు ప్రస్తుతం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి)లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రాం శిక్షణ తీసుకుంటున్నారు. బస్ భవన్‌ను సందర్శించిన వారిలో ట్రైనీ ఐఎఎస్‌లు ఉమా హారతి, గరిమా నరులా, మనోజ్, మృణాల్, శంకేత్, అభిజ్ఞాన్, అజయ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిఓఓ డాక్టర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్‌తో పాటు ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డి సిడిఎస్ సెంటర్ హెడ్ డాక్టర్ కందుకూరి ఉషారాణి, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల పంపిణీ పథకంలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెలు, మేకల పంపిణీ పథకంలో కూడా కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిందంటే ఆశ్చర్యం కలుగుతుందని, ఈ పథకంలో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పశుసంరక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ గా ఎవరిని నియమించిన తప్పుచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కుంభకోణం వెనక ఎవరున్నా వారు దేశాన్ని వదిలి వెల్లకుండా చూడాలన్నారు. దిచక్ర, ఆటోరిక్షాలు, అంబులెన్స్ వాహనాల్లో గొర్రెలు, మేకలను రవాణా చేశారంటే పెద్ద వాళ్ళ ప్రమేయం లేకుండా ఇది జరగదన్నారు. ఈ విషయంలో ఎన్‌ఫోర్స్ డైరెక్టరేట్ రంగంలోకి దిగుతోందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఏ వ్యవస్థలో అయినా అవినీతి, అక్రమాలకు పాల్పడితే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# మోదీ క్యాబినెట్‌లో నేర చరితులు

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కువ శాతం మంది కోట్లాది రూపాయలు ధనవంతులుగా ఉన్నవారే ఎంపిలుగా ఎన్నికయ్యారని, అందులో అత్యాచారాలు, హత్యాయత్నాలు, ఆర్థిక దోపిడి, ఇతర క్రిమినల్ కేసుల్లో 259 మంది నేరారోపణలు ఎదుర్కొంటున్న వారే పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యారంటే ప్రజాస్వామ్యం ఎటువైపు పోతుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంలో 18 మంత్రులు సైతం నేరారోపణలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి హక్కులను సాధించుకోవడానికి, చట్టాలను కాపాడుకోవడానికి ప్రతిపక్ష పార్టీలు పోరాడాలన్నారు. కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కినప్పటికీ ఇండియా కూటమి సభ్యులను కలుపుకుని పార్లమెంటులో ప్రజల పక్షాన గొంతు వినిపించాలన్నారు. గత పది సంవత్సరాల కాలంలో మోడీ తన స్వంత పరిపాలన చేశాడని, రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి 750 మంది రైతులను బలితీసుకున్నాడన్నారు. మద్దతు ధర చట్టం తెస్తామని తేలేదన్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులను హరిస్తున్నాడని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలు లేకుండా చేయాలని కుట్ర చేసి అనేక మందిని జైలుకు పంపాడన్నారు. ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేయలేదని, మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని చట్టం తెచ్చి అమలు పరచలేదని, కార్పోరేట్ పెట్టుబడిదారులకు కొమ్ముకాశాడన్నారు. వారు కోట్లకు పడగలెత్తి ప్రస్తుతం ఎంపిలుగా ఎన్నికై పరిపాలనలో భాగస్వామ్యం అవుతుండడం దారుణమన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజల మౌలిక సదుపాయాలైన కూడు, గుడ్డ, నీడ నేటికీ ప్రజలకు అందలేదని, ఈ ఎన్నికల్లో మిత్రపక్షాలపై ఆధారపడి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపరిపాలన అందిస్తామని అంటున్నాడంటే గతంలో ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగలేదని మోడీ ఒప్పుకున్నట్లేనన్నారు. కాంగ్రెస్ 99 సీట్లు గెలిచి ప్రతిపక్ష హోదా వచ్చిందని, ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం పనిచేయాలని ఇండియా కూటమికి అధిక సీట్లు ప్రజలు ఇచ్చారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలని చాడ హితవు పలికారు. పార్లమెంటులో వామపక్షాల బలం తగ్గిన మాట వాస్తవమైనప్పటికీ గతంలో వామపక్షాల వల్లనే అటవీ భూముల హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం లాంటి ప్రగతిశీల చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు. వామపక్షాల బలం పెరగాలంటే పునరేకీకరణ జరగాల్సి ఉందని సిపిఐ భావిస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాలు ఎవ్వరి ఊహకందని విధంగా ప్రజలు తీర్పునిచ్చారన్నారు. అక్కడి కూటమి నేతలెవరూ ఊహించి ఉండరని, ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగకపోతే ప్రజలెవరూ చూస్తూ ఊరుకోరని , సమయం వచ్చినప్పుడు వారు పాలకులకు తగిన బుద్ధి చెబుతారన్నారు. అక్కడ జగన్‌మోహన్‌రెడ్డిని, ఇక్కడ కెసిఆర్‌ను గద్దె దించారని పేర్కొన్నారు. తెలంగాణలో సిపిఐ, ఇతర పక్షాల మద్దతుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, గతంలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజాదర్బార్ నిర్వహించే వారని, నేటి సీఎం రేవంత్ రెడ్డి సైతం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజలను, ప్రజాప్రతినిధులను, ప్రజాసంఘాలను కలవాలని, వారి నుంచి వచ్చే వినతులు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజాపాలనలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించి ప్రజల ప్రభుత్వంగా పేరు తెచ్చుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. సమావేశంలో సిపిఐ చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి , జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, బూడిద సదాశివ, కంది రవీందర్ రెడ్డి, మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ తదితరులున్నారు.

## ప్రతి సోమవారం 'విద్యుత్ ప్రజావాణి'



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ ఎ న్‌పిడిసిఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువ య్యే కార్యక్రమంలో భాగంగా వారి ఫిర్యాదులను తీసుకొని వాటిని సకాలంలో పరిష్కరించేందుకు ఇకపై ప్రతి సోమవారం 'విద్యుత్ ప్రజా వాణి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కోసం టిజి ఎన్‌పిడిసిఎల్ 16 సర్కిళ్ల పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో అనగా సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్, ఈఆర్‌ఓ, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్‌లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ ఆఫీస్, ఈఆర్‌ఓ, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్‌లలో 'ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు, అలాగే సర్కిల్ ఆఫీస్‌లో అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. 'విద్యుత్ ప్రజావాణి' కార్యక్రమాన్ని పటిష్ట పరిచడంలో భాగంగా సమీక్షలు నిర్వహించి విద్యుత్ వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. టిజి ఎన్‌పిడిసిఎల్ లోని ఎన్‌పిడిసిఎల్ పోర్టల్, కన్స్యూమర్ రిసెప్షన్ డెస్క్‌లకు అనుసంధానిస్తూ 'విద్యుత్ ప్రజావాణి' అని మరొక పోర్టల్‌ను ఏర్పాటు చేసి వినియోగదారులకు మరింత చేరువలో ఉద్యోగస్తులు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కార వేదికగా 'విద్యుత్ ప్రజావాణి' నిలుస్తుందని సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు.

## జులై 5న ఎఫ్‌టిసిసిఐ అవార్డుల ప్రదానం

ముఖ్య అతిథిగా హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి

ప్రెసిడెంట్ మీలా జయదేవ్ వెల్లడి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నూట ఏడేళ్ల తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టిసిసిఐ) భారతదేశంలోని అత్యంత డైనమిక్ ప్రాంతీయ ఛాంబర్‌లలో ఒకటి. దాని తదుపరి ఎడిషన్ ఎక్సలెన్స్ అవార్డులను ప్రకటించింది. ఈ ఎంట్రీలకు చివరి తేదీ ఈ ఏడాది జూన్ 20గా వెల్లడించింది. ఈ మేరకు రెడ్ హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎఫ్‌టిసిసిఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్ మాట్లాడుతూ జులై 5న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎఫ్‌టిసిసిఐ అవార్డులను ప్రదానం చేయించనున్నట్లు తెలిపారు. అవార్డులు వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రోత్సహిస్తాయని ఇవి 1974 నుండే ప్రారంభించామని వెల్లడించారు. ఎఫ్‌టిసిసిఐ వంటి ప్రముఖ సంస్థలచే స్థాపించబడినప్పుడు అవార్డులు మరింత విశ్వసనీయతను కలిగి ఉంటాయని, ఈ అవార్డు ధైర్యాన్ని పెంపొందిస్తుందని నాణ్యత ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది ఈ సందర్భంగా మీలా జయదేవ్ తెలిపారు. ఎఫ్‌టిసిసిఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ పరిశ్రమ, వాణిజ్యం అత్యున్నత సంస్థగా ఎఫ్‌టిసిసిఐ నాణ్యమైన ఉత్పత్తి, అద్భుతమైన వృద్ధికి పేరుగాంచిన కంపెనీలను గుర్తించి, రాష్ట్ర జిడిపికి దోహదపడే వారిని అవార్డులకు ఎంపిక చేస్తామని తెలియజేశారు. జ్యూరీకి ఎఫ్‌టిసిసిఐ ఎక్సలెన్స్ అవార్డ్స్ కమిటీ ఛైర్మన్ కరుణేంద్ర యస్. జాస్తి, ఛైర్మన్ రమాకాంత్ ఇనాని కోఛైర్మన్‌గా ఉన్నారన్నారు. జస్టిస్ చల్లా కోదండ రామ్, ఎం గోపాల్ కృష్ణ, ఐఎఎస్ అజయ్ మిశ్రా, ఐఎఎస్ , ఉదయ్ బి దేశాయ్, ఐఐటి హైదరాబాద్ వ్యవస్థాపక డైరెక్టర్ మిస్ వనిత దాట్ల లతో కూడిన జ్యూరీ ఈ అవార్డులను నిర్ణయించనుందన్నారు. ఆసక్తి ఉన్నవారు www.ftcci.in లేదా ftcciawards.inని సందర్శించవచ్చన్నారు.

## బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు, ఆర్‌టిసి డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తా

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చేపట్టిన ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమమును ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్ బి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని స్వగ్రామమైన బ్రహ్మణవెల్లంల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను రైతు ఇంట్లో పుట్టిన రైతు బిడ్డనేనని, ఈ గ్రామంలోనే 7వ తరగతి వరకు ఈ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించినాన్నని తెలిపారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అదేవిధంగానే నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం ప్రజల మధ్య అనునిత్యం ఉంటు ఎమ్మెల్యే అయ్యారని వివరించారు. గతంలో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడు సార్లు మన గ్రామానికి తీసుకురావటం జరిగిందని, వచ్చే నాలుగునెలల్లో బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టును కూడా పూర్తిచేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తానని, కొత్తగా 20 బస్సులను నార్కెట్‌పల్లిడిపోకి అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో కొత్తగా 13 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పిల్లలు అందరూ బాగా చదువుకోవాలని, వారికి కావాల్సిన సదుపాయాలను కల్పిస్తానని పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించటానికి కృషి చేస్తానన్నారు. ఈ సంవత్సరం నుండి ప్రతి నెల ఒక్కసారి ఈ పాఠశాలకు వస్తానని, పాఠశాలకు మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. బ్రహ్మణవెల్లంలలో త్వరలో ఇందిరమ్మ ఇండ్లలను మంజూరు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ జయశంకర్ బడిబాటను తన స్వంత గ్రామం నుండే ప్రారంభించిన మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి సహకారంతో మంత్రి ఈ పాఠశాలని జిల్లాలో ఒక ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేస్తారని తెలిపారు. నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నారని ఎంఎల్‌ఏ గుర్తు చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు, నార్కెట్‌పల్లి డిపోను పున ప్రారంభం చేయాలని మంత్రిని ఎంఎల్‌ఏ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా ఎస్‌పి చందనా దీప్తి, జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి, నార్కట్ పల్లి విద్యాధికారి కుకూట్ల నర్సింహా, ఎంపిడిఓ ఉమేష్, ఎంపిటిసి సభ్యుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఐవైఎఫ్ పోరాటంతో కదిలిన యంత్రాంగం

పుస్తకాలు, యూనిఫామ్ విక్రయిస్తున్న గదుల సీజ్

'జీఒనం.1'ను ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోండి






**ప్రజాపక్షం/హైదరాబాద్:** విద్యాశాఖ జారీ చేసిన జిఒ1ను ఉల్లంఘిస్తూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు, యూని ఫామ్‌ల విక్రయిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) చేసిన పోరాటం ఫలించింది. పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్య పుస్తకాలను, యూనిఫామ్‌ను, స్టేషనరీలను విక్రయిస్తున్న శ్రీచైతన్య స్కూల్‌పైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) డిమాండ్ చేసింది. పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్‌లను, స్టేషనరీలను విక్రయిస్తున్న యూసుఫ్‌గూడలోని శ్రీ చైతన్య స్కూల్‌కు సంబంధించిన రెండు బ్రాంచిలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ విక్రయిస్తున్న గదులన సీజ్ చేశారు. హైదరాబాద్ జిల్లా డిప్యూటీ విద్యాశాకాధికారి శామ్యూల్ ఆదేశాల మే రకు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతా రాథోడ్ సీజ్ చేశారు. అంతకు ముందు విద్యాశాఖ నిబంధనలను భేఖాతరు చేస్తున్న శ్రీచైతన్య పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ జీఒ నెం.1లో స్పష్టంగా విద్యాశాఖ అనేక నియమ నిబంధనలను పొందుపరిచిందని, ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ జిల్లా విద్యాశాకాధికారి ప్రొసీడింగ్స్ జారీ చేసినప్పటికీ బాహాటంగానే పాఠశాలలు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారని విమర్శించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కూడా ఆయా పాఠశాలలకు సంబంధించిన పేరుతో ముద్రించిన పాఠ్య పుస్తకాలను, ఇతర వస్తువులను పాఠశాల ఆవరణలో విక్రయించొద్దని ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గౌతమ్ మోడల్ స్కూల్ నిర్లక్ష్యంగా గ్రౌండ్ ఫ్లోర్ తరగతి గదిలో పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నదని వారు ఆరోపించారు. అలాగే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలను ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూళ్లు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యాశాఖ హైదరాబాద్ జిల్లా అధికారులు జిల్లా వ్యాప్తంగా తక్షణమే అన్ని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంగిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఉపాధ్యక్షుడు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, విజయ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందంగా ఉంది : సిఎం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దూంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలు బస్సులో పాఠశాలకు వెళ్ళడం చూస్తుంటే ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఊరికి కిలో మీటర్ దూరాన ఉన్న పాఠశాలకు రూపాయి ప్రయాణ ఖర్చు లేకుండా వెళ్లగలుగుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు పాఠశాలకు పల్లె వెలుగు బస్సులో వెళుతున్న ఫొటోను ట్యాగ్ చేస్తూ ఎక్స్ వేదికగా ట్విట్ చేశారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆర్‌టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం' వల్ల తాము ఉచితంగా బస్సెక్కి స్కూలుకు వెళ్లగలుగుతున్నామని తమ చేతిలో ఆధార్ కార్డులు చూపిస్తూ వాళ్లంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ఒక జర్నలిస్టు మిత్రుడు పంపిన ఫోటోను ముఖ్యమంత్రి ట్విటట్టర్‌లో ట్యాగ్ చేశారు.

## గ్రూప్ – 2 అభ్యర్థులకు ఎడిట్ ఆప్షన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గ్రూప్2 దరఖాస్తులను ఎడిట్ చేసుకునేందుకు టిజిపిఎస్‌సి మరో అవకాశాన్ని కల్పించింది. పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తులో ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకునేందుకు ఈ నెల 16 నుంచి 20 వరకు ఎడిట్ ఆప్షన్‌కు అవాకాశాన్ని కల్పించింది. ఈ నెల 20న సాయంత్రం 5 గంటల వరకు ఎడిట్ చేసుకోవాలని సూచించింది. ఇదే చివరి అవకాశమని, మరో అవకాశం ఉండబోదని టిజిపిఎస్‌సి స్పష్టం చేసింది. ఈ మేరకు టిజిపిఎస్‌సి కార్యదర్శి డాక్టర్ ఇ. నవీన్ నికోలాస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు తమ పేర్లను, పుట్టిన తేదీని, నాన్ క్రిమిలేయర్ స్టేటస్‌ను, స్థానికత తదితర వాటిని పరిశీలించుకోవాలని సూచించింది. ఈ అవకాశాన్ని వినియోగించుకునే అభ్యర్థులు తమ ఎస్ఎస్‌సి సర్టిఫికెట్‌ను,ఆధార్‌కార్డ్‌కు పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కాగా గ్రూప్ 2 పరీక్షలను ఆగస్టు 7,8 తేదీలలో నిర్వహించనున్నట్లు ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. మొత్తం గ్రూప్ 2 పరీక్షలో నాలుగు పేపర్లు ఉంటాయి.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు & భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
NIT No. 01/SE/R&B/BKGM/2024-25, తేది: 11.06.2024, భద్రాద్రి కొత్తగూడెం, సూరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్ ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 4 నంబర్ల రోడ్డు పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం కింద ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించడమైనది. ఆసక్తిగల బిడ్డర్లు టెండరు షెడ్యూళ్లను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది: 22.06.2024న మ.3.30గం. లలోపు. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in ను చూడవచ్చు.
సం/- సూరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్, భద్రాద్రి కొత్తగూడెం
DIPR R.O.No. : 82-DP/CL/ADVT/1/2024-25 Date: 14-06-2024

## త్వరలో రాష్ట్రంలో వెలుగు చూస్తున్న కుంభకోణాల్లో మరో వికెట్ పడేందుకు సిద్ధంగా ఉంది

మాజీ మంత్రి పుష్పలీల

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కెసిఆర్‌కు అన్ని వ ర్గాల ప్రజల శాపాలు తగిలి ఇప్పుడు ఇంట్లో కూ ర్చోవాల్సిన పరిస్థితి దాపురించి ఉందని మాజీ మంత్రి పుష్పలీల ఆరోపించారు. గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆ మె మాట్లాడుతూ...ఇప్పటికే లిక్కర్ కుంభకోణం లో కెసిఆర్ కూతురు కవిత జైలు కెళ్లిందని దీంతో వారి కుటుంబంలో ఒక్క వికెట్ పడిపోయిందన్నారు. త్వరలో రాష్ట్రంలో వెలుగు చూస్తున్న కుం భకోణాల్లో ఆ కుటుంబంలో మరో వికెట్ పడేందుకు సిద్ధంగా ఉందని ఎద్దేవ చేశారు. లంఛానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న కెసిఆర్ కుటుంబం నిరుద్యోగులను, రైతులను బాధ పెట్టారు కాబట్టే ఈరోజు వాళ్ళకి ఆ పరిస్థితి వచ్చిందన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వ నిధుల్లో విద్యార్థులకు ఇవ్వాల్సినవన్నీ కప్పి పెట్టుకుంటున్నారని ఆరోపించారు. బిజెపి 400 పార్ అని రెచ్చిపోతుంటే, బిఆర్‌ఎస్ ఇక్కడ వాళ్ళ అక్రమాలు కొనసాగించారన్నారు.

**కాంగ్రెస్ 42 లక్షల ఇళ్లను ఇచ్చింది : ఇందిరాశోభన్**

కాంగ్రెస్ నేత ఇందిరాశోభన్ మాట్లాడుతూ 42 లక్షల ఇళ్లను కాంగ్రెస్ ఇచ్చిందని 2,91,000 ఇళ్లు మంజూరు ఉంటే, పేదవాళ్లకి బిఆర్‌ఎస్ 46,973 ఇళ్లను మాత్రమే ఇచ్చిందని డబల్ బెడ్రూమ్ స్కీం లో భాగంగా జిహెచ్‌ఎంసి పరిధిలో లక్ష ఇల్లు ఉంటే 79000 ఇల్లు లబ్ధిదారులకు ఇస్తామని అన్నారు. కానీ జీహెచ్‌ఎంసీలో 4179 మంది మాత్రమే లబ్ధిదారులు ఉన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అన్ని ఇల్లులు ఇవ్వలేదు. కేసీఆర్, మోదీ పేద ప్రజలను మోసం చేస్తున్నారు.

ప్రజాపక్షం
శనివారం, జూన్ 15

# కశ్మీర్‌లో టెర్రరిస్టుల ఘాతకాలు

ప్రశాంతతను భగ్నం చేయటమే టెర్రరిస్టుల పన్నాగం– ఈ క్రమంలో ప్రాణాలు పణంగాపెట్టే మూర్ఖత్వం వారి సొంతం. భారత్ యూనియన్‌లో అంతర్భాగమైన జమ్మూ–కశ్మీర్‌ను రావణకాష్టంగా ఉంచటం వారి ఉనికిని వెల్లడించుకునే ప్రయత్నం. ఈ దుష్ట శక్తులన్నీ పాకిస్తాన్ భూభాగం నుంచి చొరబడుతున్నవారే. కాబట్టి ఇరుదేశాల సంబంధాలు ఎప్పుడూ నిప్పు–ఉప్పు. ఈ అగ్ని చల్లారాలంటే భారత్–పాకిస్తాన్ మధ్య సుహృద్భావ వాతావరణం, చర్చలు ముఖ్యం. అయితే చర్చలు ముందా–టెర్రరిజానికి పాకిస్తాన్ సహాయ నిరాకరణ ముందా? ఇది సమాధానం దొరకని ప్రశ్న. టెర్రరిస్టులు భారత వ్యతిరేక చర్యలకు తమ భూభాగాన్ని వినియోగించటాన్ని పాకిస్తాన్ పాలకులు, మిలటరీ అనుమతించటాన్ని అరికట్టనిదే చర్చలకు అవకాశం లేదన్నది భారత ప్రభుత్వ వైఖరి. ఈ ఉద్రిక్తల మధ్య టెర్రరిస్టులు జమ్మూ–కశ్మీర్‌లో ప్రాణాలు తీస్తుంటారు, ప్రాణాలు కోల్పోతుంటారు.

గత నాలుగైదు రోజుల ఘటనలు చూస్తే టెర్రరిస్టులు తమ దుష్టకార్యకలాపాలను సాపేక్షికంగా ప్రశాంతంగా ఉండే జమ్మూ ప్రాంతానికి విస్తరించినట్లు తెలుస్తుంది. జూన్ 9 (ఆదివారం) నుంచి రియాస్, కతువా, దోడా ప్రాంతాల్లో నాలుగు ప్రదేశాల్లో టెర్రరిస్టులు దాడి చేశారు. ఈ ఘటనల్లో ముగ్గురు సాధారణ పౌరులు, ఒకరు సిఆర్‌పిఎఫ్ జవాన్, ఇద్దరు మిలిటెంట్లు ప్రాణాలు కోల్పోయారు. కనీసం ఏడుగురు భద్రతాదళ సిబ్బంది గాయపడ్డారు. శివ్‌ఖోరి ఆలయం నుండి కత్రాలోని వైష్ణోదేవి ఆలయానికి 53మంది యాత్రికులను తీసుకెళ్తున్న బస్సుపై ఆదివారం నాడు టెర్రరిస్టులు కాల్పులు జరిపి 9మంది ప్రాణాలు బలిగొన్న ఘటన మరీ దుర్మార్గపూరితం. పోలీసులు జమ్మూ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించి టెర్రరిస్టుల కోసం గాలిస్తున్నారు. కొద్ది రోజుల్లో వారిని ఏరివేయగల శక్తిసామర్థ్యాలు మన బలగాలకున్నాయి. జమ్మూ డివిజన్‌లో 2021 మధ్య నుంచి 26 టెర్రరిస్టు దాడులు జరిగాయి. ఈ ప్రాంతంలో మిలిటెన్సీ పునరుద్ధరణకు వారు నిరంతరం చేస్తున్న ప్రయత్నాలకు ఇవి సూచికలు. పాకిస్తాన్ నుండి చొరబడిన టెర్రరిస్టులు అడవుల్లో దాగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే వారికి ఆహారం ఉన్నా ఆ ప్రాంతంలో అనావృష్టి కారణంగా త్రాగునీరు లభ్యం కావటం లేదు. అందువల్ల వారు గ్రామాల్లోకి వచ్చి నీరు అడుగుతున్నారు. గ్రామస్తులు భయంతో కేకలు వేయడంతో భయభ్రాంతులైన టెర్రరిస్టులు కాల్పులు జరిపిన ఘటనలో ఒకవ్యక్తి గాయపడ్డాడు.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జి.7 సమావేశానికై మొన్న ఇటలీ బయలుదేరే ముందు సెక్యూరిటీ సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తి భద్రత కల్పించాలని, టెర్రరిస్టు ఆస్కారం లేని వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

2019 ఆగస్టు 5న, ఆర్టికల్ 370కింద జమ్మూ–కశ్మీర్‌కు రాజ్యాంగం ఇచ్చిన ప్రత్యేక ప్రతిపత్తిని భారత ప్రభుత్వం రద్దు చేశాక అంతర్గత మిలిటెన్సీ ఉద్రేకపడినా భారత దళాలు దాన్ని అణిచివేశాయి. మొన్న లోక్‌సభ ఎన్నికల్లో మునుపెన్నటికన్నా ఎక్కువ శాతం 58శాతం దాకా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవటం దీన్ని ధృవీకరిస్తున్నది. సాంప్రదాయక రాజకీయ పార్టీలు లాంఛనంగా ప్రత్యేక ప్రతిపత్తి పునరుద్ధరణ కోరుతున్నా, నెలకొన్న కొత్త పరిస్థితికి సర్దుబాటు అయినట్లే ఉంది. సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం సెప్టెంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశముంది. అందులో పాల్గొనేందుకు పార్టీలు సిద్ధంగా ఉన్నాయి. అయితే రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణను డిమాండ్ చేస్తున్నాయి. ఈలోపు ఈ నెలలోనే అమర్‌నాథ్ యాత్ర ఆరంభమై ఆగస్టు 19 వరకు కొనసాగుతుంది. కాబట్టి ఈ తీర్థయాత్ర, అనంతరం ఎన్నికలు ప్రశాంతంగా జరగకుండా శాంతి–భద్రతలు భగ్నం చేయటమే టెర్రరిస్టు గ్రూపుల పన్నాగం. అందువల్ల ఇప్పుడు జమ్మూలో ఉన్నట్లు అనుమానిస్తున్న ఐదారుగురు టెర్రరిస్టుల పీచమణిచినా, మరికొన్ని బృందాలు అనువైన సమయంలో దొంగచాటుగా మన భూభాగంలోకి చొరబడవచ్చు. నిరంతర అప్రమత్తత మాత్రమే ప్రజలకు భరోసా ఇవ్వగలదు.

# ఈ తీర్పు 1977 నాటి భూకంపంలాంటిదే!

సి. రాంమనోహర్‌రెడ్డి
జర్నలిస్టు – హైదరాబాద్

2024లో భారత ఓటర్లు 1977లో తమ తల్లిదండ్రులు, తాతలు, జేజమ్మలు సాధించిన ఫలితాన్ని సమిష్టిగా రాబట్టి ఓటుకున్న శక్తిని చాటిచెప్పారు. 1977లో 21మాసాల జాతీయ ఎమర్జెన్సీ (అత్యయికస్థితి)తదుపరి ఎన్నికల్లో ఇందిరాగాంధి ఓటమిపొందారు.

1977లో మాదిరిగా పట్టణ ఓటరు లేదా విద్యావంతులు లేదా మధ్యతరగతులు ఈ పర్యాయం భూమి కంపింపజేయలేదు. గ్రామీణులు, బడుగుబలహీన తరగతులు, నిరుద్యోగులు ఆ పని చేశారు. దశాబ్దం పాటు (పాలకులు) వారికి భ్రమలు విక్రయించారు. 'ఇకచాలు'అని చెప్పాల్సిన సమయం వచ్చిందని వారు నిర్ణయించుకున్నారు.

ఈ ఎన్నికల తీర్పులో ప్రాంతీయ తేడాలున్నమాట వాస్తవం: భారతీయ జనతాపార్టీ కొత్త ప్రాంతాలు (ఒడిసా) గెలుచుకుంది. పాత వాటిని (గుజరాత్, మధ్యప్రదేశ్ ) పటిష్టంచేసుకుంది, రెండు రాష్ట్రాల్లో(తమిళనాడు, కేరళ) ఓటు శాతం పెంచుకుంది. అయితే గ్రహించాల్సిన పెద్ద విషయం ఏమంటే, మోదీ అనే వ్యక్తిని ఓడించటం అసాధ్యం అనే బూటకపు భ్రమ బద్ధలైంది. ఎమర్జెన్సీ ముగింపులో కూడా ప్రాంతీయ తేడాలున్నాయి. ఇందిరాగాంధీ ఉత్తరాది, తూర్పు, పశ్చిమలో చిత్తుగా ఓడారు. కాంగ్రెస్ దక్షిణాదిని నిలుపుకుంది. అప్పటి పెద్ద దృశ్యం కాంగ్రెస్ ఓటమి. అటువంటి పోలిక తెచ్చినందుకు వాట్సాప్ యూనివర్సిటీ విషం చిమ్ముతుంది. (అది వాదించలేదు, వాదించటమెలాగో దానికి తెలియదు.)1977లో ఇందిరాగాంధి లాగా కాకుండా నరేంద్రమోదీ అధికారంలో ఉన్నారు. మూడవ పదవీకాలం ఆరంభించారు అంటారు.

మనం ఒక అడుగు వెనక్కువేద్దాం. ఏమి జరిగిందో గుర్తించుదాం. ఓటరు 1977లో రాజ్యాంగబద్ధంగా విధించబడిన నిరంకుశ పెత్తందారీతనాన్ని (అథారిటేరియనిజం)తిరస్కరించాడు. కాగా 2024లో రాజ్యాంగబద్ధంగా విధించబడిన నరేంద్రమోదీ అథారిటేరియనిజాన్ని గాయపరిచారు. 1977లో భారతదేశ ఓటర్లు ఇందిరాగాంధి 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని నమ్మటానికి నిరాకరించారు. వారిప్పుడు''మోదీ గ్యారంటీ'లను విశ్వసించలేదు. ''రైళ్లు సకాలంలో నడుస్తున్నాయి'' అనే నినాదాన్ని నమ్మటానికి 1977లో వారు నిరాకరించినట్లే, కిక్కిరిసిన ప్రయాణీకులతో నడిచే సాధారణ రైళ్లకు బదులు వందే భారత్ రైళ్లపై ప్రచారాన్ని నమ్మే తప్పుచేయటానికి వారు తిరస్కరించారు.

2024లో ఓటర్లు బిజెపిని అధికారం నుండి తొలగించకపోవటానికి ఒకే కారణం ఉంది: ప్రతి ఒక్కటీ తనకు వ్యతిరేకంగా గురిపెట్టబడిన యుద్ధరంగంలో వారు తమ ఓటుహక్కు వినియోగించుకోవాల్సి వచ్చింది.1977లోఇందిరాగాంధికున్నదానికన్న నిస్సందేహంగా మరింతశక్తివంతమైన యుద్ధయంత్రంతో ఓటరు పోరాడవలసివచ్చింది.

ఎమర్జెన్సీ కాలంలో రాజకీయ ప్రత్యర్థులను నిరంకుశంగా అరెస్టుచేశారు. మీడియా సాగిలపడింది, అరుదైన మినహాయింపులుతప్ప కోర్టులు లొంగిపోయాయి. బ్యూరోక్రసీ భయంతో వణికిపోయింది. వ్యాపారవర్గాలు ప్రభుత్వం నుండి లబ్ధిపొందాయి. గాలి భయంవాసన వేసింది. మధ్యతరగతులు మాత్రం ఎమర్జెన్సీ విధించిన క్రమశిక్షణకుగాను దాన్ని ప్రేమించారు.

భారతదేశాన్ని ఇటీవల సంవత్సరాల్లో ఆవహించిన అథారిటేరియనిజం వాతావరణాన్ని, మధ్య తరగతుల నుంచి అది పొందిన మద్దతును ఇది పరిపూర్ణంగా వర్ణిస్తున్నది. ఇందిరాగాంధి, నరేంద్ర మోదీ నిరంకుశత్వం మధ్యనున్న సున్నితమైన వ్యత్యాసాలు సంపూర్ణంగా తెలిసేంతవరకు ఆగాలని ఎవరైనా వాదించవచ్చు.

కనిపిస్తున్న తేడాలు ఇటీవల సంవత్సరాల్లో అవి సంతరించుకున్న ఇతోధికమైన, మరింత భయాందోళనకరమైన స్థితిని సూచిస్తున్నాయి. ఎమర్జెన్సీ కాలంలో భయంనుంచి విధేయత ఉద్భవించింది, ఇటీవల గతంలో యూనియన్ ప్రభుత్వానికి చెందిన సంస్థలన్నీ రాజ్యాంగ సంస్థలు, కోర్టులు, మీడియా, పోలీసు, బ్యూరోక్రసీ– తమకు అందిన ఆదేశాలను ఆలింగనం చేసుకున్నాయి. మోదీ ప్రభుత్వం, దాని రాజకీయ యంత్రాంగం ఆదేశాల ప్రకారం నడుచుకోవటం వల్ల తాము సరైన పనే చేస్తున్నట్లు అవి అన్నీ విశ్వసించాయి.

## ఎన్నికల నేపథ్యం

1977లో ఎమర్జెన్సీ లాంఛనంగా ఇంకనూ అమలులో ఉండగానే ఎన్నికలు నిర్వహించబడినాయి. అయినా, ఎన్నికలకు ముందు జైళ్లనుండి ప్రతిపక్ష నాయకులు విడుదల చేయబడ్డారు. ప్రెస్ ఆంక్షలు ఎత్తివేయగానే తన సొంతగొంతు వినిపించింది. ఆరేళ్ల తర్వాత లోక్‌సభ ఎన్నికలు నిర్వహించినప్పుడు ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కొంతమేరకు ప్రదర్శించింది. 1977 ఎన్నికలు పూర్తిగా సక్రమంగా జరిగాయని చెప్పలేము. అయితే ఎన్నికలను తాము పోటాపోటీ పోరాటంగా మార్చగలమని ప్రతిపక్షానికి, ఓటరుకు తెలుసు.

> ఓటరు ఈ సంవత్సరం, దాదాపు అర్థశాతాబ్దం క్రితం వలె ఇవి సాధారణ ఎన్నికలుకావని గుర్తించాడు. భారతదేశ భవిష్యత్ ప్రమాదంలో ఉందని గ్రహించాడు. ఎన్నికల ద్వారా సంస్థాపితమయ్యే ఆటోక్రసీ (నిరంకుశప్రభుత్వం)కి, ద్వేషంతో విభజించబడిన సమాజానికి ఓటు వేయాలని తాను కోరుకుంటున్నాడో, లేదో ఓటరు నిర్ణయించుకోవలసి వచ్చింది. ఎడతెరిపిలేని తప్పుడు వాగ్దానాలు, దేశానికి ఉజ్వల భవిష్యత్ అనే ఎండమావి తనను కొనుగోలు చేయటాన్ని అనుమతించాలా లేదా అని ఓటరు నిర్ణయించుకోవలసి వచ్చింది. అయిందేదో అయింది ఇకచాలు అని ఓటరు తెలివైన నిర్ణ యం తీసుకున్నాడు. బిజెపి కోరుకుంటున్న సూపర్ మెజారిటీని నిరాకరిస్తే సరిపోదని, దానిని మెజారిటీ తగ్గించాలని ఓటరు నిర్ణయించుకున్నాడు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి సంభవించిన రాజకీయ ఓటమి స్థాయిని మనం గుర్తించాలి, గౌరవించాలి.

2024లో పరిస్థితి అదికాదు. ప్రతిపక్షనాయకులను ఎన్నికలకు ముందు జైళ్లోలోకి తోయటాన్ని మనం చూశాం. ఆరోపణలతో ఇబ్బందికరంగా ఉన్న రాజకీయనాయకులను బెదిరించారు, పార్టీ మారేటట్లు ఒత్తిడి చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బ్యాంక్ ఖాతాలను ఆరంభంలో స్తంభింపజేశారు. మీడియా, కొద్ది మినహాయింపులతో, తన సాగిలబడే నడవడికను కొనసాగించింది. బిజెపికి మరింతగా ఊతమిస్తూ 'అబ్‌కి బార్ 400పార్'' నినాదాన్ని వ్యాప్తిచేసింది. మీడియా ఏమైనా ప్రశ్నించిందీ అంటే అది ప్రతిపక్షాన్నే. తమ మనుస్సులు అమ్ముకున్న యాంకర్లు, జీవితాంతం పట్టాభిషిక్తుడుకానున్న ఒక చక్రవర్తి అజేయుడన్న ప్రతిష్ట సృష్టించటానికి పాటుపడ్డారు. బిజెపి ముస్లిం సముదాయాన్ని లక్ష్యంగా చేసుకుని అత్యంత దారుణమైన ప్రచారం ప్రారంభించినపుడు ఎన్నికల కమిషన్ ప్రాథమికంగా మౌనం వహించింది.

అయినప్పటికీ, ఓటరు ఈ సంవత్సరం, దాదాపు అర్థశాతాబ్దం క్రితం వలె ఇవి సాధారణ ఎన్నికలుకావని గుర్తించాడు. భారతదేశ భవిష్యత్ ప్రమాదంలో ఉందని గ్రహించాడు. ఎన్నికల ద్వారా సంస్థాపితమయ్యే ఆటోక్రసీ (నిరంకుశప్రభుత్వం)కి, ద్వేషంతో విభజించబడిన సమాజానికి ఓటు వేయాలని తాను కోరుకుంటున్నాడో, లేదో ఓటరు నిర్ణయించుకోవలసి వచ్చింది. ఎడతెరిపిలేని తప్పుడు వాగ్దానాలు, దేశానికి ఉజ్వల భవిష్యత్ అనే ఎండమావి తనను కొనుగోలు చేయటాన్ని అనుమతించాలా లేదా అని ఓటరు నిర్ణయించుకోవలసి వచ్చింది. అయిందేదో అయింది ఇకచాలు అని ఓటరు తెలివైన నిర్ణయం తీసుకున్నాడు. బిజెపి కోరుకుంటున్న సూపర్ మెజారిటీని నిరాకరిస్తే సరిపోదని, దానిని మెజారిటీ తగ్గించాలని ఓటరు నిర్ణయించుకున్నాడు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి సంభవించిన రాజకీయ ఓటమి స్థాయిని మనం గుర్తించాలి, గౌరవించాలి. 'చరిత్రాత్మక మూడవ టరం' (అవును, అయితే అది సంకీర్ణంలో తప్ప బిజెపి సొంత మెజారిటీతోకాదు)'మోదీ3.0'(అవును,అదీ సంకీర్ణ భాగస్వాముల తోడ్పాటుతోనే) అనే గొప్పలతో మనం వివేకరహితులం కాకూడదు. కొద్ది వారాల క్రితం వరకు, తమనెవరూ ఓడించలేరని గొప్పలు చెప్పుకుంటున్న ఒక రాజకీయపార్టీ '1000 సంవత్సరాల వారసత్వం కోసం' ప్రణాళిక రచిస్తున్న పార్టీ ఎన్నికల్లో ఓడిపోయింది. అధికారం బిజెపి చేతిలో ఉన్నా ఓటర్లు దానికొక పాఠం చెప్పారు.

రాజ్యాంగ సంస్థలన్నీ తమ బాధ్యతలను నిజాయితీతో నెరవేర్చి ఉంటే, ప్రతిపక్షాన్ని వేధిస్తూ తమ బాధ్యత నుండి తప్పుకునేందుకు కార్యనిర్వాహక వర్గాన్ని అనుమతించకుండా ఉన్నట్లయితే –నిజంగా స్వేచ్ఛగా సక్రమంగా ఎన్నికలు జరిగిఉంటే ఫలితాలు పూర్తిగా 1977లోలాగే ఉండేవి.

## ఓటర్ సాధించింది అపారం

వచ్చే దఫా ఎన్నికల్లో తమ పనిని పూర్తిచేయాలన్న ఆత్మవిశ్వా సం భారతదేశ ఓటర్లు కలిగి ఉండేందుకు, ఇప్పుడు తాము సాధించిన గొప్ప ఫలితానికి వారు గర్వపడాలి. అందువల్ల నరేంద్ర మోదీ, బిజెపి ఎంత తీవ్రంగా దెబ్బతిన్నాయో మనం ధృవీకరించితీరాలి.

పార్లమెంటులో మైనారిటీకి తగ్గించినప్పటికీ నరేంద్ర మోదీ, బిజెపి తమ పట్టువదలవు.వారు అధికారంలో ఉన్నారు. వా రికి ధనశక్తి ఉంది, అధికార పగ్గాలన్నీ వారి చేతిలో ఉన్నాయి, బడా వ్యాపారవర్గం వారితోనే ఉంది. వారు తమ పనితీరును మార్చుకోరు, ప్రజాస్వామ్యాన్ని గౌరవించటం వారి లక్షణం కాదని పదేళ్లగా మనం చూస్తున్నాం.అయితే ఓటమి చవి చూసినందున ఇప్పుడు వా రు బలహీనపడ్డారు.1977తర్వాత అత్యంత పర్యవసాన ప్రభావంతో కూడి న ఎన్నికల నుండి ఎవరైనా బలం పుంజుకోవాలి. 2024లో గనుక మనం 'ఈ సారి 400 పైగా' ను అనుమతించి ఉన్నట్లయితే ఆటోక్రసీని వెనక్కుకొట్టే ఆశ మనకు ఏమాత్రం ఉండేదికాదు. ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని పార్లమెంట్‌లో, వీధుల్లో ప్రశ్నించే అధికారాన్ని ఓటర్లు ప్రతిపక్షానికి ఇచ్చారు. భారతదేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించవలసిన బాధ్యత మీపై కూడా ఉందని రాజ్యాంగ సంస్థలకు వారు సంకేతం ఇచ్చారు. భారత ఓటర్లను ఇంతకుమించి మనం ఏమీ అడగలేము.

(ది హిందూ సౌజన్యంతో)

# భవిష్యత్తులో పవన విద్యుత్తుదే అగ్రస్థానం

ప్రపంచ పవనదినోత్సవం అనేది పవన శక్తి యొక్క ప్రాముఖ్యత మరియు ప్రపంచ ఇంధన అవసరాలను పరిష్కరించడంలో వాతావరణ మార్పులను తగ్గించడంలో దాని సామర్థ్యం గురించి అవగాహన పెంచడానికి జూన్15న జరుపుకునే వార్షిక కార్యక్రమం. పవన శక్తిని శుభ్రమైన పునరుత్పాదక, స్థిరమైన శక్తి వనరుగా ప్రోత్సహించడం ఈ రోజు లక్ష్యం.' పవన శక్తి యొక్క ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియపరచడం'అనే నేపథ్యంలో ఈ యేడాది జరుపుతారు.

విండ ట్బన్ అనునది విద్యుత్తుని తయారు చేసే యంత్రము. దీని వలన చాలా లాభాలు ఉన్నాయి. పర్యావరణానికి ఎలాంటి హాని కలగదు. గాలి ద్వారా మాత్రమే పనిచేస్తుంది. గాలి దీని రెక్కల మీదుగా ప్రవహించడంవల్ల జెనరేటర్ తిరగడం వలన వచ్చే విద్యుత్ బ్యాటరీలో స్టోర్ చేసి ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ఆంప్లిఫై చేసి గ్రిడ్ కి తరలిస్తారు. ఇలా ఉత్పత్తిచేసిన విద్యుత్తును పవన విద్యుత్తు అంటారు. ఆఫ్ షోర్ విండ ట్బన్లు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి కదిలే గాలి యొక్క శక్తిని ఉపయోగిస్తాయి.

భారతదేశంలో పవన విద్యుత్తు అభివృద్ధి డిసెంబర్ 1952లో ప్రారంభమైంది. విశిష్ట పవర్ ఇంజనీర్ అయిన మానెక్లాల్ సంకల్‌చంద్ థాకర్ దేశంలో పవన శక్తిని వినియోగించే అవకాశాలను అన్వేషించడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ ఇండస్ట్రియల్ రీసెర్చ్ తో కలిసి ఒక ప్రాజెక్టును ప్రారంభంతో మొదలైంది. భారతదేశంలో పవన శక్తి ఒక ముఖ్యమైన పునరుత్పాదక ఇంధన వనరుగా అభివృద్ధి చెందుతోంది. పవన క్షేత్రాలలో ఏర్పాటు చేయబడిన విండ ట్బన్ల ద్వారా పవన శక్తి ఉత్పత్తి అవుతుంది. మనదేశంలో విద్యుత్ తయారీకి అవసరమైన ఇంధనాలకు డిమాండ పెరుగుతోంది. పునరుత్పాదక శక్తి వనరులు క్షీణిస్తున్నాయి. అందువల్ల పవన శక్తి వంటి ప్రత్యామ్నాయ శక్తి వనరుల అభివృద్ధి ముఖ్యమైనది. మనదేశంలో విద్యుత్ ఉత్పత్తి, గ్రామీణ విద్యుదీకరణ, వ్యవసాయ అనువర్తనాలు, పారిశ్రామిక, వాణి జ్య వినియోగం, ఉద్యోగ కల్పన, ఆర్థిక వృద్ధి వంటి అనేక ఉపయోగాలు పవనశక్తి వలన కలుగుతున్నాయి. పవన శక్తిని వినియోగించుకోవడానికి భారతదేశానికి మంచి సామర్థ్యం ఉంది. నిరంతరం పెరుగుతున్న విద్యుత్ ధరలకు శాశ్వత కవచం లాంటిది. అన్ని సాంప్రదాయక విద్యుత్ ప్రాజెక్టులలో పవన విద్యుత్ తయారీకి తక్కువ వ్యయం అవుతుంది. విద్యుత్ శక్తి యొక్క చౌకైన మూలం. నిర్వహణ, కార్యాచరణ ఖర్చులు తక్కువ. భారతదేశంలో పవన శక్తిని ఉత్పత్తి చేయడానికి 800 కంటే ఎక్కువ పవన విద్యుత్ ప్లాంట్లు స్థాపించబడ్డాయి. భారతదేశంలో పవన శక్తి సామర్థ్యం చాలా పెద్దది. గ్లోబల్ విండ ఎనర్జీ కౌన్సిల్ ప్రకారం మన దేశంలో పవన శక్తి ఉత్పత్తి ఖర్చు ఇతర సాంప్రదాయిక విద్యుత్ వనరులతో పోలిస్తే 40 శాతం తక్కువగా ఉంది. ఇటీవలి అంచనా ప్రకారం స్థూల పవన శక్తి సామర్థ్యం 100 మీటర్ల ఎత్తులో 302 గిగావాట్ మరియు నేల మట్టానికి 120 మీటర్ల ఎత్తులో 695.50 గిగావాట్లుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా చైనా, యునైటెడ స్టేట్స్ తర్వాత మూడవ అతిపెద్ద పునరుత్పాదక ఇంధన దేశంగా మనదేశం అవతరించింది. దేశంలో పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా పెరిగింది. 202223 ఆర్థిక సంవత్సరంలో దేశంలో పవన శక్తి ద్వారా ఉత్పత్తి చేయబడిన విద్యుత్ పరిమాణం 71, 814 మిలియన్ యూనిట్లు. 30జూన్ 2023 నాటికి దేశం యొక్క వ్యవస్థాపక పవన శక్తి ఉత్పత్తి సామర్థ్యం 43,773 మెగావాట్లు ఉంటే 31 మార్చి 2024 నాటికి మొత్తం వ్యవస్థాపించిన పవన విద్యుత్ సామర్థ్యం 45.887 గిగావాట్లుగా ఉంది. 202930 నాటికి 99.9 గిగావాట్లకు పెరిగే అవకాశం ఉంది. 2022–23 సంవత్సరానికిగాను ప్రధాన పవన శక్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణలు ఉన్నాయి. కాప్26లో ప్రధాన మంత్రి చేసిన ప్రకటనకు అనుగుణంగా 2030 నాటికి శిలాజరహిత వనరుల నుంచి 500 గిగావాట్లు స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని సాధించడానికి కేంద్ర నూతన, పునరుత్పాదక విద్యుత్ శక్తి మంత్రిత్వ శాఖ కృషి చేస్తోంది. ఇందులో పవన విద్యుత్ సామర్థ్యం కూడా కలిసి ఉంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఇచ్చిన 'రిపోర్ట్ ఆన్ ఆప్టిమల్ జనరేషన్ కెపాసిటీ మిక్స్ ఫర్ 202930 వెర్షన్ 2.0' ప్రకారం 2029–30 చివరి నాటికి పవన విద్యుత్ స్థాపిత సామర్థ్యం 99,895 గిగావాట్లుగా అంచనా వేశారు.

ఇది పర్యావరణ అనుకూలమైనది. పవన విద్యుత్తు ఎటువంటి కర్బన ఉద్గారాలను ఉత్పత్తి చేయదు. అందువల్ల గ్రీన్హౌస్ ప్రభావానికి దోహదంచేయదు. మారుమూల ప్రాంతాలు లేదా బలహీనమైన గ్రిడఉన్న ప్రాంతాల్లో పవన శక్తిని బ్యాటరీలను ఛార్జ్ చేయడానికి ఉపయోగించవచ్చు.

బలమైన ఆధారపడదగిన గాలులు ఎక్కువ సమయం అందుబాటులో ఉండే చోట మాత్రమే పవన యంత్రాలు బాగా పనిచేస్తాయి. అన్ని సమయాలలో శక్తిని ఉత్పత్తి చేయడానికి గాలులు బలంగా వీయవు. గాలి టవర్లు, ట్బన్ బ్లేడ్లు అధిక గాలులు మరియు పిడుగుల వలన దెబ్బతింటాయి. భూమి నుండి ఎత్తులో ఉన్న భ్రమణ భాగాలను మరమ్మతు చేయడం కష్టంతో కూడుకున్న పని. పవన శక్తి ద్వారా ఉత్పత్తి చేయబడిన విద్యుత్తు కొన్నిసార్లు వోల్టేజ్ పవర్ ఫ్యాక్టర్‌లో హెచ్చుతగ్గులకు గురవుతుంది, ఇది దాని శక్తిని యుటిలిటీ సిస్టమ్‌కు లింక్ చేయడంలో ఇబ్బందులను కలిగిస్తుంది. విండ మెషీన్ బ్లేడ్‌లను తిప్పడం ద్వారా వచ్చే శబ్దం సమీపంలోని పొరుగువారికి చికాకు కలిగిస్తుంది.

జనక మోహనరావు దుంగ
– 8247045230

# వయోవృద్ధుల వేధింపులు అమానవీయం!

విశ్వవ్యాప్తంగా జనాభా పెరగడంతో పాటు సగటు ఆయుర్దాయం పెరగడంతో వృద్ధుల పట్ల నిర్లక్ష్య దోరిణిలు కూడా దినదినం పెరుగుతూ వృద్ధుల శారీరక/మానసిక ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం చూపడం, హక్కుల ఉల్లంఘనలు జరగడం, చివరకి దయనీయ దుస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం మనం తరుచుగా చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఈ మా'నవ సమాజం' పండుటాకులను పలు రకాలుగా వేధిస్తున్నది. వయోవృద్ధులను వేధించడం, హింసించడం,శారీరకంగా/మానసికంగాగాయపరవడం, నిరాదరణకు గురిచేయడం, వృద్ధుల హక్కులను కాలరాయడం, అమ్మనాన్నల్ని అనాథలుగా ఇంట్లోంచి గెంటేయడం, అనాథాశ్రమాల్లో చేర్పించడం, తిట్లు చివాట్లు పెట్టడం, అకారణంగా అవమానించడం, వారి గౌరవానికి భంగం కలిగించడం, ఆలనపాలన చూసుకోకపోవడం, వృద్ధులను కుటుంబ సభ్యులుగా పరిగణించకపోవడం,పలు రకాలుగా బాధించడం లాంటి పలుసన్నివేశాలు మన చుట్టు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అపార అనుభవాల నిధులైన వయోవృద్ధులపట్ల సమాజనిర్లక్ష్యం నేర సమానం, హక్కుల హననం కిందకు వస్తుంది.

**భారతంలో 13.8 కోట్ల వృద్ధులు:** నేడు ప్రపంచంలో జనాభాతో పాటు సగటు ఆయుర్దాయం పెరగడం, వైద్య ఆరోగ్య వసతులు పెరగడంతో వయోవృద్ధుల జనాభా కూడా క్రమంగా పెరుగుతోంది. 2030 నాటికి ప్రపంచ వయోవృద్ధుల జనాభా 1.4 బిలియన్ల వరకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. పరిశోధనా సంస్థల ఆధారంగా 6 శాతం వరకు వృద్ధుల వేధింపులు మాత్రమే రిపోర్ట్ అవుతున్నాయని, వాస్తవ సంఖ్య దానికి అనేక రెట్లు అధికంగా ఉండవచ్చని అభిప్రాయపడుతున్నారు.

**ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం–2024:** వేధింపులు, నిరాదరణ వలలో చిక్కిన వృద్ధుల పట్ల సమాజానికి దిశ నిర్దేశం చేయడానికి, వారి అంతరంగ ఆవేదనలు విని అర్థం చేసుకోవడానికి, వయోవృద్ధుల హక్కులను కాపాడే అవసరాలను చర్చించడానికి ప్రతి ఏటా 15జూన్ రోజుల విశ్వవ్యాప్తంగా ప్రపం చ వృద్ధుల వేధింపుల/దుర్వినియోగ/నిర్లక్ష్య అవగాహన దినం(వరల్ ఎల్డర్ అబ్యూస్ అవేర్‌నెస్ డే) పాటించుట ఆనవాయితీగా మారింది. ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ ఎల్డర్ అబ్యూస్ అభ్యర్థన మేరకు 2011లో ఐరాస సర్వసభ్య సమావేశం తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం (డబ్ల్యూహెచ్‌ఓ సహకారంతో) నిర్వహించుట జరుగుతున్నది. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం 2024 థీమ్‌గా వృద్ధుల గౌరవం, సురక్ష, శ్రేయస్సులకు అధిక ప్రాధాన్యం ఇద్దాం అనే అంశాన్ని తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**వయోవృద్ధులు అపార అనుభవ నిధులు:** వయోవృద్ధుల పట్ల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, భావోద్వేగ, శారీరక, మానసిక వేధింపులు అనాదిగా జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు, పౌర సమాజం చొరవ చూపి వారి పట్ల జరుగుతున్న నిర్లక్ష్య దోరిణిల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడం, వేధించిన కుటుంబ సభ్యులను/సమాజాన్ని కఠిన చట్టాల అమలుతో కట్టడి చేయడం నిరంతరం యజ్ఞంగా కొనసాగాలి.

## వృద్ధుల వేధింపులకు అవగాహనే ఔషధం

ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం వేదికగా విద్యాలయాల్లో వృద్ధుల పట్ల అవగాహన కల్పించడం, ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించడం,వృద్ధులహక్కులను కాపాడే సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ ప్రోత్సహించడం, వృద్ధులను హింసించే వ్యక్తులకు చట్ట పరిదిలో శిక్షించడం, మీడియా ద్వారా అవగాహన కల్పించడం, వారికి చేయూతనివ్వడం, వృద్ధుల సంరక్షణకు సంబంధించిన మౌలిక శిక్షణలు ఏర్పాటు చేయడం లాంటి పలు చర్యలు/ కార్యక్రమాలు నిర్వహించాలి. పిల్లల పెంపకంలోని సంస్కారాలేవృద్ధులకు రక్షణగా నిలుస్తాయి. పిల్లల పట్ల అవ్యాజమైన ప్రేమలే వృద్ధాప్యంలో వారికి శాపంగా మారుతున్నాయి. అమ్మలా ఎవరూ ప్రేమించరని, నాన్న వలె ఎవ్వరూ కాపాడలేరని తెలుసుకొని మన వయోవృద్ధులకు మనమే ఊతకర్రలవుదాం, కడదాకా వారిని పువ్వుల్లో పెట్టి కాపాడుకుందాం.

–డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
– 9949700037

# సమస్య వలయంలో పాఠశాలలు


ఉజ్జిని రత్నాకరరావు
9490952646

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. భుత్వ ప్రైవేట్ రెసిడెన్షియల్ అన్ని రకాల విద్యాసంస్థలు తెరుచుకున్నాయి.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖరూ పొందించిన' బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని ప్రతి ఇం టింటికి వెళ్లి బడికి వెళ్లే పిల్లల సంఖ్య తెలుసుకుంటూ స్కూళ్లకు వెళ్ళని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకుఅవగాహన కల్పిస్తూ బాల కార్మిక నిర్మూలకై కృషి చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులతో పాటు, స్వచ్ఛంద సంస్థలను, గ్రామ ప్రజా ప్రతినిధులు, పిల్లల తల్లిదండ్రులతో ర్యాలీలు అవగాహన కల్పిస్తున్నారు.జూన్ 19 వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగిస్తూ పిల్లల సంఖ్యను పెంచడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేస్తున్నారు. బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావడం, విద్యార్థుల నమోదు శాతం పెంచడం, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను పిల్లలు అందించామని, ప్రైవేట్ స్కూళ్లలో చేరితే రూ.50 వేల నుంచి రూ.1,50,000 వరకు ఖర్చు అవుతుందని, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేర్పించి ఆ డబ్బులు మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేసుకోవాలంటూ సరికొత్త ప్రచారము ప్రభుత్వం చేపట్టింది. పిల్లల తల్లి, దండ్రులలోమార్పు తీసుకురావాలని ప్రయత్నాలు ప్రారంభించింది. విద్యా బోధనతోపాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు,మధ్యాహ్న భోజనం అందిస్తుంది. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఒక జత షూస్ ఉచితంగా అందిస్తుంది.

## సమస్యల వలయంలో పాఠశాలలు

రాష్ట్రంలో మొత్తం 41,360 కి పైగా పాఠశాలలు ఉంటే ప్రభుత్వ పాఠశాలలు 26,823 కు పైగా ఉన్నాయి. ఇందులో 20,625 పాఠశాలలలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. 202023 సం.రాలలో దాదాపుగా 4500 ప్రాథమిక పాటశాలలు తండాలలో, మారుముల పల్లెలలో ఉన్న ఎకోపాధ్యాయ పాఠశాలలను పిల్లలు రావటం లేదని మూసి వేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 4,500 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది.ఇందులో 1200 స్కూళ్లను వెంటనే నడిపించాలని ప్రభుత్వం ఆదేశించింది.చాల స్కూల్స్ లో భవనాలు శిదిలావ్యవస్థలో ఉన్నావి.స్లాబ్స్ దెబ్బతిని సిమెంటు పేచ్చులూడి, కాంపోండ లేకుండా, ఉన్నచోట గేట్లు, టాయిలెట్స్, నీటి వసతి, శిథిల వ్యవస్థలో ఉన్న రూములు, కరెంటు లేకుండా, ఉన్న బిల్లు కట్టకుండా డిస్కనెక్షన్ తో, ఫాన్స్, చివరికి ఊడ్చే వారు లేకుండా, గంట కొట్టే వాళ్లు లేక ఆవరణలో పిచ్చిమొక్కలు, కుక్కలు, పందుల కాపురాలతో దర్శనం ఇస్తున్నాయంటే స్వీపర్స్ లేని దుస్థితిలో ఉన్న పాఠశాలలను గుర్తించి వాటికి అమ్మ దర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేశామని తెలుస్తుంది. బడిబాట కార్యక్రమంలో హైదరాబాదులో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోడ కు ముందే రాష్ట్రంలోని 17,729 పాఠశాలల్లో అవసరమైన పనులన్నీ 'అమ్మ ఆదర్శ పాఠశాల' పేరుతో కమిటీలకు అప్పగించారు. పాఠశాలలో తలుపులు, కిటికీలు, బ్లాక్ బోర్డులు, ఎలక్ట్రికల్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు,మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మత్తుల పనులు ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభానికి ముందే మొదలు పెట్టినట్లు, ఈ పనులకు రూ. 1100 కోట్లు అవసరమని, అందుకు రూ. 667.25 కోట్లు కేటాయించామని,. ఇందులో ఇప్పటికే రూ.140 కోట్లు కమిటీలకు అడ్వాన్స్ గా చెల్లించినామని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న హడావిడి మంచిదే కానీ ఎంతవరకు అనుకున్న లక్ష్యాలు నెరవేరుస్తుందని అందరూ ఎదురు చూస్తున్నారు.

గత ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్య అని చెబుతూ.. కొన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసినప్పటికీ.. ప్రస్తుతమున్న విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, టీచర్స్ నియామకం చేయకుండా, మౌలిక సౌకర్యాలు కల్పించకుండా నిర్వీర్యం చేసింది.

## ఖాళీ తెలంగాణ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

పాఠశాలలు జూన్ 12 న పునః ప్రారంభం అవుతున్న వేళ వేల సంఖ్యలో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలు ఉండటం, మరోవైపు డీఈవోలు, డిప్యూటీ డిఈవోలు, ఎంఈఓ లు పోస్టులు ఏళ్ల తరబడి ఖాళీగా ఉండటంతో పాఠశాలలపై పర్యవేక్షణ కొరవడింది. విద్యా బోధన, పిల్లల చదువుపై ఆ ప్రభావం కొట్టిచ్చినట్లు కనబడుతున్నది.

రాష్ట్రంలో 10 జిల్లాల నుండి 33 జిల్లాలు చేయటం, అందులో 26 జిల్లాలలో పూర్తిస్థాయి డీఈవోలు లేరంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆ26 చోట్ల ఎఫ్ఏసీలతో బండి లాగేస్తున్నారు. 33 జిల్లాలలోనూ డిప్యూటీ డిఈవోలు లేకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట. రాష్ట్రంలోగతములో ఉన్న 465 మండలాలకుగాను 615మండలాల సంఖ్య పెరిగింది. ఉంటే కేవలం 17 మండలాలకి రెగ్యులర్ ఎం ఈ వోలు ఉండటం విద్యారంగం పట్ల పాలకుల చిత్తశుద్ధిని తెలియజేస్తుంది. గత పది సంవత్సరాలుగా స్కూల్ అసిస్టెంట్స్ కు ప్రమోషన్స్ ఇవ్వటం లేదని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా1:20తో టీచర్స్ నియామకం జరగాలి.

విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట టీచర్ల సంఖ్య తక్కువగా, టీచర్లు ఎక్కువగా ఉన్నచోట విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటమనేది ఏళ్ల తరబడిగా కొనసాగుతున్న తంతు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా12 వేల టీచర్నును వెంటనే నియామకం చేపడుతున్నట్లు ప్రకటించింది. 'దేశ భవిష్యత్తు అనేది తరగతి గదిలోనే నిర్దేశించబడుతుంది'అన్నారు మన పెద్దలు. సర్కారు బడుల్లోని తరగతి గదులు పిల్లలతో కళకళలాడాలన్న, ప్రభుత్వ చిత్తశుద్ధి అవసరం. అందుకు అధిక నిధులను కేటాయించడము, నూతన భవనాలు, మౌలిక వసతుల కల్పన తదితర సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రైవేటు, కార్పొరేట్ మోజు నుంచి తల్లిదండ్రులను బయటపడేయగలము. ఉపాధ్యాయసంఘాలన్నీ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వపాఠశాలలోఉత్తమమైన రిజల్ట్ తీసుకొస్తూ..' ప్రైవేటు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ' అదేవిధంగా కృషి చేయాలి.

# నియోజకవర్గ అభివృద్ధికి సహకారం



ఎంపి రఘువీర్‌రెడ్డి

ప్రజాపక్షం/డిండి : నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా అత్యంత భారీ మెజార్టీతో విజయం సాధించిన యువ కేరటం నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, దేవరకొండ కోర్టు మాజీ పిపి నెమ్మికంటి గౌరీశంకర్‌లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు తోడుగా ఉండి, అభివృద్ధి చేస్తానన్న మాటను నిలుపుకుంటానని నా గెలుపులో భాగస్వాములైన నియోజకవర్గ ప్రజలకు ఎంపి రఘువీర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# రక్తదానం గొప్పది : కోటాచలం




ప్రజాపక్షం/సూర్యాపేట : అన్ని దానాల కన్న రక్తదానం ఎంతో గొప్పదని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాన దినోత్సవంలో సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో సరైన సమయంలో రక్తం లభించకే ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. మనం ఇచ్చే రక్తం మరో వ్యక్తికి ప్రాణాన్ని కాపాడుతుందన్నారు. యువకులు, దాతలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. శిబిరంలో సుమారు 150 మంది యువతి, యువకులు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జయలత, డిప్యూటి నోడల్ అధికారి డాక్టర్ నరసింహ, ప్రోగ్రాం అధికారి నజియా బేగం, మెడికల్ కళాశాల అధికారి నబీబా, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి



ప్రజాపక్షం/సూర్యాపేట : ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకరావాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభమైనప్పటికి ప్రభుత్వం కమిటీలు, పరిశీలనల పేరుతో కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి సరిపడ నిధులు కేటాయించకపోవడంతో విద్యార్థులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మూసివేసన పాఠశాలలు, హాస్టల్లను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోని ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు జె సాయి కుమార్, ఎస్ నవీన్, ఉదయ్, విష్ణు, సిహెచ్ వేణు, ప్రశాంత్, శివ తదితరుల ఉన్నారు.

# బడిబాటతో మంచి ఫలితం



ప్రజాపక్షం / అయిజ : జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలన్న నినాదాన్ని చాలంజ్‌గా తీసుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలతో మమేకమై వారికి ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను తెలిపి వారిని ఒప్పించారు.దాని ఫలితం శుక్రవారం ఉత్తనూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 45 మంది పిల్లల్ని ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ ఆధ్వర్యంలో చేర్చుకోవడం జరిగింది.ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడూ అందరి సమిష్టి కృషి వల్లే ఇదంతా సాధ్యమైనదని అన్నారు. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ఎంతో అనుభవంతో ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు.మంచి ఫలితాలు సాధిస్తున్నాము కనుక పిల్లల తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.

# గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : బీబీనగర్ మండల కేంద్రంలో గురుకులాల్లో మౌనిక వసతులు కల్పించాలని, గురుకుల పాఠశాలల్లో మరుగుదొడ్లు వంటశాలలు పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంత కుమార్ అన్నారు. గతంలో జరిగిన అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని యాదాద్రి రివిజనల్ కోఆర్డినేటర్ రజినికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ యాదాద్రి, మేడ్చల్, జనగాం జిల్లాలలోని పాఠశాలలు, కళాశాలలు సందర్శించాలని వారిని కోరారు. గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని రీజనల్ కోఆర్డినేటర్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జానీ, నాయకులు సందీప్, బాలనరసింహ, దయాకర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ‘బిఆర్‌ఎస్ ఆర్థిక విధ్వంసం’

గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ...
రాష్ట్రం అభివృద్ధి చేస్తాం
మంత్రి పదవి వస్తుందని అనుకుంటున్నా
ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



ప్రజాపక్షం /చౌటుప్పల్ : తెలంగాణలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తు రాష్ట్రంలో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మునిసిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. చౌటుప్పల్ ఊర చెరువును మరమత్తు చేసి మునిసిపాలిటీలో భూగర్బ జలాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.బిసి కాలనీలోని మార్కెండయ గుడి నుండి వలిగొండ రోడ్డు వరకు రూ.83 లక్షలతో నిర్మిస్తున్న 1.2కిమీ బిటి రోడ్డును పనులను పరిశీలించారు. ప్రస్తుతం 13 ఫిట్లతో నిర్మిస్తున్న ఈ రోడ్డును ప్రజావసరాల దృష్ట్యా 30 ఫిట్లుగా నిర్మించేందుకు పరిశీలన చేయాలని మునిసిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. చౌటుప్పల్ పట్టణంలోని పలు వార్డుల లోని డ్రైనేజీ వాటర్ కోసం,వర్షపు నీళ్ళు పోవడానికి అవసరమైన కాల్వను నిరించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు చెప్పారు. 14 వ వార్డులో అసంపూర్తిగా నిర్మించిన మురుగు కాల్వను పరిశీలించారు. స్థానిక మహిళలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునిసిపాలిటీ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలో ఇప్పటివరకు జరిగిన రూ.75 కోట్ల అభివృద్ధి పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా రూ.25కోట్ల పనులు చేపట్టాల్సి ఉందని అధికారులు స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి బకాయిలు ఎన్ని ఉన్నాయని,బకాయిలు చెల్లించేలా పనుల రికార్డు చేయాలని అధికారులను ఆదేశించారు. మునిసిపల్‌లో జరిగిన పనులుపై మునిసిపల్ డిఈ అసంపూర్తి సమాచారం ఇవ్వడంతో ఎమ్మెల్యే అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీక్ష అనంతరం విలేకరుతో మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరిగా అనాలోచిత నిర్ణయాలు తీసుకోమని అన్నారు. ఉప ఎన్నికల్లో నిధులు ఉన్నాయా లేవా అని చూడకుండానే అనేక పనులకు హడవిడిగా శంఖుస్థాపనలు చేశారని అన్నారు.కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు.బడ్జెట్ లోటును అధిగమిస్తు అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు.

పార్టీ అధిష్టానం మంత్రివర్గ విస్తరణలో మంత్రిపదవి ఇస్తుందనే శుభవార్త వస్తుందని అనుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇటివల సోషల్‌మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన స్పందిస్తు కోమటిరెడ్డి బ్రదర్స్‌పై నిత్యం ఏదో ఒకటి ట్రోల్ చేస్తునే ఉంటారని అన్నారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం నమ్మకంతో భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ని గెలిపించాలని బాధ్యత ఇచ్చింది. నాయకులు,కార్యకర్తల సమిష్టి కృషితో 2 లక్షల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్దిని గెలిపించడం జరిగిందని అన్నారు. చౌటుప్పల్ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు నాయక్ ,డిఈ మనోరమ, షహనాజ్,ఈఈ వెన్నల కుమార్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, కోయ్యడ సైదులు, బొడిగే అరుణబాలకృష్ణ, ఎండి.బాబాషరీప్, ఉబ్బు వరమ్మవెంకటయ్య, ఆలె నాగరాజు, అంతటి విజయలక్ష్మి బాలరాజు, బండమీది మల్లేష్, సందగళ్ళ విజయసతీష్, సుల్తాన్‌రాజు, మంజుల శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మండల అధ్యక్షులు బొయ దేవేందర్,మునిసిపల్ అధ్యక్షులు నర్సింహ్మా, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# హైదరాబాద్, కర్నూల్‌లో ఇడి దాడులు

రూ.101 కోట్ల
రుణ నిధులను దుర్వినియోగం

ప్రజాపక్షం/హైదరాబాద్ : కంపెనీల పేర్లపై బ్యాంక్ నుంచి రూ.101 కోట్ల రుణాలు పొంది కుట్ర పూరితంగా దుర్వినియోగానికి పాల్పడిన కేసులో డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట (ఇడి) అధికారులు దాడి హైదరాబాద్, కర్నూల్‌లో సోదాలు నిర్వహించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ ఎండి రామకృష్ణపై నమోదైన సిబిఐ కేసును కూడా ఇడి దర్యాప్తు చేపట్టింది. ఈ కంపెనీలో భాగస్వాములైన డైరెక్టర్లు వి.రాఘవేంద్ర, వి.రవికుమార్‌లతో పాటు ఇతర డైరెక్టర్లు రామకృష్ణలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (అప్పటి ఆంధ్ర బ్యాంక్) నుంచి 101.48 కోట్లు రుణం పొందారు. నిబంధనల ప్రకారం ఈ రుణ నిధులు ఖర్చు పెట్టకుండా దారి మళ్లించారు. దీంతో వీరి కుట్రను పసిగట్టిన బ్యాంక్ అధికారులు సిబిఐ కేసు నమోదు చేయించారు. ఇందులో మనీలాండరింగ్ జరిగిందని తేలడంతో ఇడి అధికారుల కూడా వీరిపై కేసు నమోదు చేశారు. దీంతో టెలిట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్‌టిపిఎల్), బెంగళూరు లోని రామకృష్ణ ఎలక్ట్రానిక్స్, రామకృష్ణ టెలిట్రానిక్స్ ప్రై. లిమిటెడ్ కంపెనీలతో పాటు వాటి యాజమానులు, డైరెక్టర్ల ఇళ్లపై సోదాలు నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు ప్రారంభమైన సోదాలు సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగాయి. సోదాల్లో కేసుకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లతో పాటు డిజిటల్ పరికరాలు, నేరారోపణ పత్రాలు ఇడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డైరెక్టర్ల బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.1.45 కోట్లను ఫ్రీజ్ చేశారు.

# ఉన్నత విద్యను అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి,
ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



ప్రజాపక్షం/బీబీనగర్ : పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండమడుగు గ్రామంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, ఎంపీలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సంవత్సరం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న అన్నారు. అంతేకాకుండా చదివే మనిషి తలరాతను మారుస్తుందని ఈ విద్యా సంవత్సరం మొదటి రోజునే విద్యార్థులు ఎవరు ఇబ్బందుల గురికాకూడదు అని ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ఉచిత దుస్తులతో పాటు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తూ విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని, బీబీనగర్ ఎయిమ్స్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై త్వరలోనే జిల్లా కలెక్టర్‌తో చర్చించి ఈ ప్రాంతవాసులు అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, జెడ్పిటిసి గోలి ప్రణిత పింగళి రెడ్డి, ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, నోడల్ అధికారి సురేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, ప్రధానోపాధ్యాయురాలు సునీత, తాజామాజీ సర్పంచ్ కడం లత రాజేష్ బాబు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను పరిష్కరిస్తా



ఎమ్మెలే బీర్ల ఐలయ్య,
ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు పట్టణంలో పర్యటిస్తా పారిశుధ్య పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌లో అందరూ అధికారులు పాల్గొనాలని తెలిపారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా చెత్తను ఆలేరు పెద్ద వాగులో వేయకుండా, డంపింగ్ యార్డ్‌ను వాడలన్నారు. అలేరు మున్సిపాలిటీలో టాక్స్ చెల్లిస్తున్నారా అని ఆడిగి తేలుసుకున్నారూ. పట్టణంలో నూతన నిర్మాణలను ఎక్కడ ఎక్కడ జరుగుతున్నాయో పూర్తి సమాచారం మున్సిలల్ అధికారుల వద్ద ఉండాలన్నారు. అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే నోటీసులు అందజేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. అలేరు పట్టణంలో ఈ నెల 1820 తేదీల్లో అన్ని వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, కమిషనర్ లావణ్య, వైస్ చైర్మన్ మాధవి వెంకటేష్, కౌన్సిలర్లు సునీత శ్రీనివాస్ రెడ్డి, జూకంటి శ్రీకాంత్, బేతి రాములు, సమంత రెడ్డి, సంగు భూపతి, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు దంపతుల లొంగుబాటు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : దంపతులైన మావోయిస్టులు లొంగుబాటు అయిన సంఘటన వరంగల్ పోలీసుల ఎదుట చోటు చేసుకుంది. కరీంనగర్, ప్రస్తుత ఇంచార్జి వరంగల్ పోలీసు కమిషనర్ అభిషేక్ మొహంతి వెల్లడించిన వివరాల మేరకు తిక్క సుష్మిత అలియాస్ చైతే ఏరియా కమిటీ మెంబర్‌గా, మడకం దూల అలియాస్ దూల ఏరియా కమిటీ మెంబర్‌గా ఉన్నారని పేర్కొన్నారు. లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు సెంట్రల్ కమిటీ మెంబర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇంచార్జి వద్ద సుష్మిత సెంట్రల్ కమిటీ స్టాఫ్‌గా, దూల ప్రొటెక్షన్ టీం మెంబర్‌గా పనిచేశారని తెలిపారు. హన్మకొండ జిల్లా హసనపర్తి మండలం సుదంపల్లి గ్రామానికి చెందిన తిక్క సుశ్మిత (27) ఇంటర్మీడియట్ వరకు చదువుకుంది. తన తండ్రి తిక్క సుధాకర్ మావోయిస్టు సానుభూతిపరుడుగా పనిచేశాడని, అతన్ని చూసి ఆకర్షితురాలైన సుష్మిత తన చదువు అనంతరం 2016లో చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కోమటిపల్లి గ్రామ అటవీప్రాంతంలో బడే చొక్కారావు అలియాస దామోదర్ సమక్షంలో మావోయిస్టు పార్టీలో చేరిందని తెలిపారు. చత్తీస్‌గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా పరియా గ్రామానికి చెందిన మడకం దూల అలియాస్ దూల ఐదవ తరగతి వరకు చదువుకున్నాడు. తన అన్నయ్య ఐయేత 2008లో సిపిఐ మావోయిస్టు పార్టీలో చేరాడని, అతన్ని చూసి ఆకర్షితుడైన దూల 2015లో ఏరియా కమిటీ మెంబర్ జోగి ప్రోత్సాహంతో సిపిఐ మావోయిస్టు పార్టీలో చేరాడని తెలిపారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడి 2020 మార్చి నెలలో 30వ తేదీన వివాహం చేసుకున్నారని, తర్వాత వివిధ హోదాల్లో పలు చోట్ల పనిచేశారని పేర్కొన్నారు. మావోయిస్టు సిద్దాంతాలపై నమ్మకం కోల్పోయి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకం గురించి తెలుసుకుని ఆకర్షితులైన వీరిరువురు శుక్రవారం వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారని చెప్పారు. వీరిరువురికి ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు నగదు రివార్డు ఉన్నదని, ఆ మొత్తనాన్ని శుక్రవారం సిపి చేతుల మీదుగా బ్యాంకు డిడి రూపంలో వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాజిపేట ఏసిపి పి.తిరుమల్, ఇన్స్‌పెక్టర్ జె.సురేష్ పాల్గొన్నారు.

# ఆర్‌టిసి కార్మికుల హక్కుల కోసం పోరాటం




ప్రజాపక్షం/దేవరకొండ : ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం అండగా ఉండి పోరాడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంప్లాయిస్ యూనియన్ దేవరకొండ గౌరవాధ్యక్షులు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ రాష్ట్రంలో 11వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేవరకొండ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ పతాకాన్ని నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించి, ఆర్టీసిని బలోపేతం చేయాలని తెలిపారు. ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామస్వామి, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై నజర్



కొనసాగుతున్న కూల్చివేతల పర్వం
రాజకీయ రంగు పులుముతున్న బిఆర్‌ఎస్ నేతలు
సోషల్‌మీడియా ద్వారా తిప్పికొడుతున్న కాంగ్రెస్

ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి : అక్రమ కట్టడాలపై అధికారులు నజర్ పెట్టారు. గత ప్రభుత్వ హాయాంలో రాజకీయ, ఆర్థిక, అంగబలంతో మాకు ఎదురే లేదంటూ అనేక మంది నిబంధనలకు విరుద్ధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్రమ కట్టడాలు చేపట్టారు. వీటిపై అధికారుకు అనేక ఫిర్యాదులు అందినా పట్టించుకున్న దాఖలాలు లేవు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ అధికారం కోల్పోవడంతో అక్రమ నిర్మాణాలు ఒక్కోక్కటి బయటికి వస్తున్నాయి. రాజకీయ వత్తిడితో ఆ నాడు అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. కాంగ్రెస్ అధికారంలో రావడంతో ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులకు అధికారులు స్పందిస్తూ అక్రమ కట్టడాలు చేసిన వారికి నోటిసులు జారీ చేసి కూల్చివేస్తున్నారు. దీనికి ప్రతిపక్ష బిఆర్‌ఎస్ నేతలు రాజకీయ రంగు పులిమి పబ్బం గడపాలని చూస్తుండగా కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా ద్వారా గతంలో బిఆర్‌ఎస్ నాయకులు చేసిన అవినీతి, అక్రమాలను ఎండగడుతూ వారి ఆరోపణలను తిప్పికోడుతుంది.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్రమ కట్టడాలపై అధికారులు నజర్ పెట్టారు. ఇటీవలకాలంలో అక్రమ కట్టడాలు చేపట్టిన వారికి నోటీసులు జారీ చేసి కూల్చివేతల పరంపరను కొనసాగిస్తున్నారు. విద్యానగర్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహకులు రోడ్డుపైకి వచ్చి ర్యాంపులు నిర్మించడంతో ప్రజలు తమకు ఇబ్బందులు అవుతున్నాయని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో మున్సిపల్ అధికారులు భవన యజమానికి నోటీలు ఇచ్చారు. రోడ్డుపై నిర్మించిన ర్యాంపును తొలగించకపోవడంతో అధికారులు కూల్చివేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం మినీ ట్యాంక్‌బండ్(సద్దుల చెరువు) సమీపంలో నాలా వెంబడి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమ నిర్మాణం చేశారు. ఇందులో గత కొంత కాలంగా జాజు రెస్టారెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ భవన నిర్మాణం అక్రమం అంటూ ఇరిగేషన్ అధికారులు గత రెండు నెలల క్రితం నోటీసులు జారీ చేశారు. భవన యజమాని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త గండూరి ప్రకాష్ అధికారుల నోటీసుకు సమాధానం చెప్పగా అది సంతృప్తికరంగా లేకపోవడంతో అధికారులు కూల్చివేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ అక్రమ నిర్మాణ కట్టడాలు ఇంకా అనేకం ఉన్నాయి. వీటిపై కూడా అధికారులకు అనేక ఫిర్యాదులు అందినట్లు సమాచారం. అధికారులపై ఏలాంటి రాజకీయ వత్తిడి లేకపోపడంతో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వారు ముందుకు సాగనున్నట్లు తెలుస్తుంది.

**రాజకీయ రంగు పులుముతున్న బిఆర్‌ఎస్ నేతలు**

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేస్తుండగా ప్రతిపక్ష బిఆర్‌ఎస్ నేతలు దీనికి రాజకీయ రంగు పులుముతున్నారు. తమ ప్రభుత్వ హాయాంలో ఇలాంటి కూల్చివేతలు ఏ నాడు చూడలేదని చెబుతున్నారు. అధికారులు ఇన్ని రోజులు పట్టించుకోని అధికారులు అధికార పార్టీ నాయకుల వత్తిళ్ళకు తలొగ్గి కూల్చివేతలు చేస్తున్నారని మీడియా ముందు ఆరోపిస్తున్నారు. సూర్యాపేటలో అక్రమ కట్టడాలు అనేక ఉన్నా కొంత మందినే టార్గెట్ చేస్తూ కూల్చివేస్తున్నారని... ఎప్పుడు ఏ భవనాన్ని కూల్చివేస్తున్నారో తెలియక ప్రజలు భయాందోళనకు ఉన్నారంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిపై అధికారులు మాత్రం తాము ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే నడుచుకుంటున్నామని చెప్తున్నారు. బిఆర్‌ఎస్ నేతల వాఖ్యలను అధికారులు ఖండిస్తున్నారు.

**సోషల్‌మీడియా ద్వారా తిప్పికోడుతున్న కాంగ్రెస్**

బిఆర్‌ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను సోషల్‌మీడియా ద్వారా కాంగ్రెస్ నాయకులు తిప్పికోడుతున్నారు. గత పదేళ్ళలో బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు చేసిన అవినీతి అక్రమాలు, అక్రమ కట్టడాలు, భూకబ్జాలను చూపుతు పోస్టులు పెడుతున్నారు. జిల్లా కేంద్రంలోని పాత జాతీయ రహదారిపై 50 ఏళ్లుగా భవన నిర్మాణాలు చేసుకోని వ్యాపారాలు సాగిస్తున్న వారికి ఏలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా కబ్జాదారులుగా చూపుతూ వందలాది మంది వ్యాపారుల భవనాలు కూల్చివేసిన, పుల్లారెడ్డి చెరువు సమీపంలో 100 నిరుపేదలు గుడిసేలు వేసుకోని జీవనం సాగిస్తుంటే కూల్చిన విషయం నాడు గుర్తుకు రాలేదా అంటూ విమర్శిస్తున్నారు. పేదల ఇంటి నిర్మాణానికి గజం భూమి ఇవ్వని నాటి పాలకులు కుడకుడ శివారులోని 126 సర్వే నెంబర్‌లో మాజీ మంత్రి, శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి కోటీశ్వరులకు ప్రభుత్వ భూమి కట్టబెట్టిన విషయాన్ని ఎత్తిచూపుతున్నారు. విజ్ఞులైన ప్రజలు బిఆర్‌ఎస్ నేతల తప్పుడు ఆరోపణలు నమ్మోద్దని చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేటి నుండి సిపిఐ తరగతులు



**ప్రజాపక్షం / వేలేరు :** ధర్మసాగర్ మండలకేంద్రంలోని సుష్మిత ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 15,16 తేదీలలో భారతకమ్యూనిస్టుపార్టీ (సిపిఐ)రాజకీయ శిక్షణా తరగతులు జరుగుతాయని, సిపిఐ శ్రేణులు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లాకార్యదర్శి కర్రె భిక్షపతి తెలిపారు శుక్రవారం ధర్మసాగర్ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈసంధర్భంగా భిక్షపతి మాట్లాడుతూ ఉదయం 10 ,గంటలనుండి ప్రారంభమయ్యే రాజకీయ తరగతులకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు,సిపిఐ జాతీయ నాయకులు పల్ల వెంకటరెడ్డి,రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ తదితరులు హాజరు అవుతున్న సంధర్భంగా సిపిఐ రాజకీయశిక్షణాతరగతులను సిపిఐ శ్రేణులు అభిమానులు తదితరులు విజయవంతం చేయాలని కోరారు సిపిఐ జిల్లానాయకులు కర్రె భిక్షపతి,జిల్లాసహాయకార్యదర్శి మద్దెల ఎల్లేష్,జిల్లాకార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్,జిల్లాసమితి సభ్యులు కొట్టెపాక రవి,మండలకార్యదర్శి కొట్టె వెంకటేశ్,జిల్లా నాయకులు ఆదరి శ్రీనివాస్,బట్టు మల్లయ్య,చిలుక బాబు,మర్రిపెల్లి అంకూస్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



**దామెర :** ఈ నెల 15,16 తేదీలలో ధర్మసాగర్‌లో జరుగునున్న సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి కోరారు. సీపీఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి అంబి సాంబయ్య అధ్యక్షతన జరిగింది. కొట్టెపాక రవి మాట్లాడుతూ సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులకు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. జిల్లా సమితి సభ్యులు కండె నర్సయ్య, మండల కార్యదర్శి అంబి సాంబయ్య, నాయకులు చంద్రయ్య, శివ, అరుణ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేగువేరా 96వ జయంతి



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ప్రపంచ విప్లవ పోరాటానికి స్ఫూర్తి నువ్వే చిరునామా నివ్వే చేగువేరా అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ అన్నారు. శుక్రవారం వరంగల్ శివనగర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో చేగువేరా 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేగువేరా చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ చేగువేరా పేరు వింటే సామ్రాజ్యవాదులకు వెన్నులో వణుకు పుడుతుందన్నారు. చే బొమ్మ కంటిలో కనిపిస్తే నరాల్లో నెత్తురు విద్యుత్ ప్రవాహం అవుతుందన్నారు. చేగువేరా వీరమరణం పొంది ఎన్నో రోజులైనా జనం గుండెల్లో స్ఫూర్తిని రగిలిస్తూనే ఉన్నాడన్నారు. ప్రపంచ యువ తరానికి నిత్యనూతన ఉత్తేజమై ఉగ్రూతలూగిస్తున్న వీరుడు యోధుడు చేగువేరా అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మొటం శివకుమార్, సంతోష, అభిరామ్, ప్రభాస్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల పట్ల సంతృప్తి



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఆత్మకూరు పిహెచ్‌సీని హన్మకొండ జిల్లా డిప్యూటి డిఎంహెచ్ఓ యాకూబ్ పాషా, డిప్యూటి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ రెడ్డి సందర్శించారు. ఆత్మకూరు ప్రధమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్యసేవలపై డిప్యూటి డిఎంహెచ్ఓ అడిగి తెలుసుకున్నారు. రోగుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలను వైద్యాధికారి డక్టర్ స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుపత్రి సిబ్బందికి డిప్యూటి డిఎంహెచ్ఓ యాకూబ్ పాషా తగు సూచనలు చేశారు.ఆత్మకూరు పిహెచ్‌సీలో కన్నుల పట్ల, మహిళా సేవల గురించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## విధుల్లో నిర్లక్ష్యం తగదు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** విధులకు సక్రమంగా హాజరై రోగులకు న్యాయం చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు పోడ్చెన్ పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, ఒపి రిజిస్టర్, ల్యాబ్ ను పరిశీలించారు. జూన్ 20న నిర్వహించబోయే డి వామింగ్ ప్రోగ్రాం పై చర్చించారు. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ కు పోడ్చన్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఎంపికైనట్లు వారు తెలిపారు. డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ దీక్ష, హరిచంద్ర శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** మీసేవా కేంద్రాల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, ఆపరేటర్లతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మీ సేవా కేంద్రాల్లో అధిక ధరలు వసూలు చేయవద్దన్నారు. ఎవరికి కేటాయించిన చిరునామాతో వారే మీ సేవా కేంద్రాలను నిర్వయించాలని, రిజిస్టేషన్, సర్టిఫికేట్‌ల జారీ తదితర వసూళ్లలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఈజిల్లా మేనేజర్ దుర్గారావు, తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ జిల్లా మేనేజర్ రాజు, సర్వీసెస్ మేనేజర్ రాకేష్, మీ సేవా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సామూహిక అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కంది గ్రామంలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యస కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి పాల్గొని 14 మంది చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ,నోట్ బుక్స్, స్కూల్ యూనిఫార్మ్ పంపిణి చేశారు.

### పురోగమన ఆధునిక భారతం

# మార్క్సిజంతోనే సాధ్యం




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పురోగమన ఆధునిక భారతదేవం ఆవిష్కృతం కావాలంటే మార్క్సిజం సిద్ధాంతం ఒక్కటే దిక్కు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు.భారతదేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక భావాలను, ప్రజల సాంఘిక సమానత్వం, సాంస్కృతిక జీవవైవిద్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపైనే ఉందన్నారు. పాల్వంచలో రెండు రోజుల పాటు జరుగుతున్న సిపిఐ రాజకీయ శిక్షణ తరగుతులను శుక్రవారం ఆయన సిపిఐ జెండా ఎగురవేసి ప్రారంభించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కూనంనేని మాట్లాడుతూ మానవునికి మెరుగైన జీవన విధానాన్ని అందించగలిగేది మార్క్సిజం మాత్రమే అని, సామాజిక ఆర్థిక అసమానతలను రూపుమాపి సమ సమాజ స్థాపన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శతాబ్ధపు విప్లవోద్యమంలో అనేక ఎత్తు పల్లాలలను కమ్యూనిస్టు పార్టీ చవి చూసిందని, ఆ నాటి నుండి నేటి వరకు పీడిత తాడిత ప్రజలకు అండగా ఎర్ర జెండా నిరంతరం ఎగురుతూనే ఉందన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా, పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలను ఏకం చేసి ప్రభుత్వాల ధ్వంద్వ నీతిని ఎండగడుతూ ముందుకు సాగడమే కమ్యూనిస్టు నిజమై సిద్ధాంతం అన్నారు. మతం, కులం, వర్గ, వర్ణ పేరుతో భారతదేశ సామాజిక వ్యవస్థ గతి తప్పిందని, దానిని గాడిలో పెట్టి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు పనిచేయాలన్నారు. విష భావాజాలాన్ని సమాజంలో చొప్పిస్తున్నారని, దానిని దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. 'కులంమతం,వర్గపోరాటం' అనే అం శంపై ఆయన మాట్లాడారు. పాశ్చాత్య దేశాల్లో ఎక్కడా కులం, మతం వ్యవస్థ కనిపించదని, కేవలం ఒక్క భారతం దేశంలోనే ఈ దుస్థితి ఉందన్నారు. అనంతరం సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు నూతన సవాళ్లు పార్టీ నిర్మాణంపై మాట్లాడారు. నూతన లేబర్ కోడ్‌లపై ఎం.డీ. యూసఫ్, భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రపై ప్రొ. యుగల్ రాయలు మాట్లాడారు. నరాటిప్రసాద్ ప్రిన్సిపల్‌గా వ్యవహరించిన తొలిరోజు శిక్షణా తరగతుల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కెసాబీర్‌పాషా,రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తిస్తున్నారు




ప్రొఫెసర్‌యుగల్‌రాయలు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** దేశంలో బిజెపి లాంటి మతోన్మాద శక్తుల పెరుగుదల తర్వాత కమ్యూనిస్టు వ్యతిరేక మేధావులు, ప్రజలు సైతం కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తిస్తున్నారని నాగ్‌పూర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ యుగల్ రాయలు అన్నారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కమ్యూనిస్టు కార్యకర్తలు మరింత సంఘటితమై ప్రజా ఉద్యమాలను నిర్మిం చి ముందుకు సాగాలని కోరారు. ఖమ్మంలో శుక్రవారంసిపిఐ రాజకీయ శిక్షణ తరగతులలో 'సిపిఐచరిత్ర'అనే అంశంపై ఆయన మాట్లాడారు. 1943లోనే సిపిఐ మహాసభ సంపూర్ణ స్వాతం త్ర్యం కోసం పిలుపునిచ్చిందని యుగ ల్ రాయలు తెలిపారు. కయ్యూరుతో పాటుప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టుపార్టీకి ఉందన్నారు. దేశవిభజననుకమ్యూనిస్టు వ్యతిరేకించిందన్నారు.

**హక్కులు హరిస్తున్న మోదీ ప్రభుత్వం**

అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను మోదీ ప్రభుత్వం హరించి వేసిందని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ యూసుఫ్ విమర్శించారు. పోరాటాలతోనే హక్కులు సాధించబడతాయని, పోరాటాల లేకుండా ఎక్కడ కూడా ప్రజా అనుకూల చట్టాలు రాలేదని చెప్పారు. 'లేబర్ కోడ్స్ కార్మికవర్గంపై ప్రభావం' అనే అంశంపై ఆయన మాట్లాడారు. 1881లో మొట్ట మొదటి చట్టం వచ్చిందని దానినే ఫ్యాక్టరీస్ యాక్ట్‌గా పేర్కొంటారని యూసుఫ్ తెలిపారు. దేశంలో తొలి సమ్మె 1827 ప్రాంతంలో జరిగిందని పల్లకిమోసే బోయలు తొలిసారి సమ్మె చేశారని, ఆ తర్వాత వారికి మద్దతుగా పడవలు నడిపే వారు సమ్మెలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీలో సైతం హక్కుల కోసం పోరాటాలను నిర్వహించారని,మోదీహయాంలోప్రజా ఉద్య మాలపై ఉక్కుపాదం మోపారని విమర్శించారు. ఇదిలా ఉండగా భారతదేశంలో మతం సమాజాన్ని ప్రమాదపు అంచుల్లోకి చేర్చిందని ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ కాశీం అన్నారు. మతం, కులం రాజకీయ రంగును పులుముకుంటే ప్రమాదకరమని తెలిపారు. ' కులం, మతం వర్గ పోరాటాలు' అనే అంశంపై మాట్లాడారు. ప్రస్తుతం వర్గ పోరాట సూత్రీకరణ మారుతుందని తెలిపారు. సిపిఐ జాతీ య సమితి సభ్యులు బాగం హేమంతరావు 'నూతనసవాళ్లు పార్టీ నిర్మాణం'పై మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్,రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్‌మహ్మద్‌మౌలానా,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పాల్గొనగా ప్రిన్సిపాల్‌గా జమ్ముల జితేందర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్‌గా శింగు నర్సింహారావు లు వ్యవహరించారు.

## కాళేశ్వరం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** ములుగుజిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత వాహన తనిఖీలు చేశారు. ఇరు రాష్ట్రాల నుండి రాకపోకలు కొనసాగిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానితులను విచారించి వదిలేస్తున్నారు. సమాచారం మాకు బహుమతి మీకు అనే మా వోయిస్టుల ఫోటోలతో కూడిన కరపత్రాలను ప్రయాణికులకుచూపించి మావో యిస్టుల సమాచారం తెలియజేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచి, నగదు బహుమతి అందిస్తామని ఎస్సై భవాని సేన్ పేర్కొన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, మావోయిస్టులకు సహకరించి ఆశ్రయం కల్పించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ భవానీ సేన్ హెచ్చరించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పరిశీలన

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పనులు పూర్తిచేసిన అమ్మ ఆదర్శ పాఠశాలలను సందర్శించారు.మండలంలోని ములుకనూరు, కొప్పూరు, వంగర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో మండలంలో 20 ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. రెండవ విడతలో ములుకనూరు మాడల్ స్కూల్, కస్తూరీబా గాంధీ బాలికల పాఠశాల, వంగర గురుకుల విద్యాలయం ఎంపికైనట్లు వెల్లడించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## మోరంచవాగు పూడికతీత పనులపై దృష్టి

జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎమ్మెల్యే జీఎస్ఆర్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మోరంచవాగు పరిసరాలలో సాగవుతున్న పంటలు వరద ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జెన్కో సిఈ, సింగరేణి అధికారులతో కలిసి గణపురం మండల పరిధిలోని దుబ్బపల్లి శివారు మోరంచవాగు పరిసరాలు ముంపుకు గురయ్యే పొలాలను జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తో కలిసి ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పరిశీలించారు. కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం జులై నెలలో వచ్చిన భారీ వర్షాలు కారణంగా మోరంచపల్లి గ్రామం మునిగిపోయి, భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ సంవత్సరం అలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా జెన్కో అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ ఏటా ముంపుకు కారణమవుతున్న సమీపంలోని జామాయిల్ తోటను పూర్తిగా తొలగించాలని తెలిపారు. మోరంచవాగులో వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని సంబంధిత ఇరిగేషన్‌ఆదేశించారు.మోరంచవాగును శుభ్రపరచాలని అలాగే నీళ్లు వేగంగా వెళ్లేందుకు వాగును వెడల్పు చేయాలని వారు సూచించారు. జెన్కో యాష్ పాండ్ దగ్గర నిర్మించిన కాలువను వెడల్పు చేయాలని, దానికి సంబందించిన పనులకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వారం రోజులలోగా పనులు ప్రారంభించా లని కలెక్టర్, ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, సింగరేణి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పురోగతికి సోషలిజమే మార్గం

ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సామాజిక పురోగతికి సోషలిజమే ప్రత్యామ్నాయ మార్గమని ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరబోయిన వెంకటేష్ అన్నారు.శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావినారాయణరెడ్డిభవన్‌లో ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో చెగువేరా జయంతి నిర్వహించారు.వెంకటేష్ మాట్లాడుతూ..పెట్టుబడి దారి వ్యవస్థపై అలుపెరగని పోరాటాలు నిర్వహించిన గొప్పయోధుడని కొనియాడారు. జిల్లా నాయకులు మట్టి కృష్ణ, లావణ్య, రాధిక, రక్షిత తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తుల విక్రయాలు మానండి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** నిషేధిత గుట్కాలు పోగాకు ఉత్పత్తులను విక్రహిస్తే కఠిన చర్యలు తప్పవని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ హెచ్చరించారు. పోగాకు నియంత్రణకు సైన్ బోర్డులను పక్కాగా ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, మద్యపానం నిషేదించాలన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో డిసిపి సీతారాంతో కలిసి జాతీయ పోగాకు నియంత్రణ సమన్వయ కమిటీ సమీక్ష నిర్వయించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం పోగాకు నియంత్రణకార్యక్రమం2007లోతీసుకొచ్చిందన్నారు. ప్రాణాంతకమైన పోగాకు ఉత్పత్తుల వాడకం, ధూమపానం నివారణ, విక్రయాల నిషేధం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కిరాణ షాపుల్లో గుట్కాలు, సిగరేట్లు పోగాకు ఉత్పత్తులు విక్రహించకూడదన్నారు. వంద మీటర్ల పరిధిలో ప్రతి పాఠశాల వద్ద ప్రతి గ్రామ పంచాయితీలో అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని, ఓరియంటేషన్ పోగ్రాంలు నిర్వయించాలన్నారు. ప్రతి పాఠశాల వద్ద సాయంత్రం, రాత్రిళ్లు పోలీస్ పెట్రోలింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద బాల కార్మికులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మున్సిపల్ కార్యాలయాలు, ప్రతి పాఠశాలను సందర్శించి ప్రతి వారం నివేధికలు సమర్పించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా విదించడం జరుగుతుందన్నారు. డిసిపి సీతారాం మాట్లాడుతూ బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో పోగాకు నియంత్రణ సైన్ బోర్డులు పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. జువైనల్ యాక్ట్ సెక్షన్ 77 ప్రకారం పోగాకు ఉత్పత్తుల వాడకం మైనర్లకు, డ్రగ్స్ సరఫరా కింద కేసు నమోదు చేసి లక్ష రూపాయల జరిమాన విదించడంతో పాటు ఏడేండ్ల జైలు శిక్ష విదించే అవకాశం ఉంటుందన్నారు. అందుకే నిషేదిత గుట్కాలు, పోగాకు ఉత్పత్తులను విక్రయించడాన్ని మానుకోవాలన్నారు. డిఎంహెచ్ఓ హరీష్‌రాజ్, డిఆర్‌డిఓ ముగలప్ప, జిఎం ఇండస్ట్రీస్ మేనేజర్ రమేష్, పోగ్రాం అధికారులు డాక్టర్ సుధీర్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఘనంగా ప్రపంచ రక్తదాత దినోత్సవం




**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం అని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా హన్మకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ సంస్థలో ఘనంగా ప్రపంచ రక్తదాత దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటి రక్త కేంద్రం, తలసేమియా సెంటర్, జనరిక్ మెడికల్ నిర్వహణలోరాష్ట్రంలోనేద్వితీయస్థానంలో ఉందని అభినందించారు. కరోనా సమయంలో, వరదలు వచ్చినప్పుడు బాధితులకు ఆపన్న హస్తం అందించడంలో కూడా ముందున్నారని అన్నారు. అలగే ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాలను దానం చేసిన రక్తదాతలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందించారు. హన్మకొండ రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ మానవ శరీరంలోని రక్తం గ్రూపులను కనుగొన్నది కార్ల్ ల్యాండ్ స్టీనర్ జూన్ 14న జన్మించారని, ఆయన జన్మదినం సందర్భంగానే ప్రపంచ రక్తదాత దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు. రెడ్‌క్రాస్ వైస్‌ఛైర్మన్ పెద్ది వెంకటనారాయణ, కార్యక్రమం కన్వీనర్ పొట్లపల్లి శ్రీనివాసరావు, కో కన్వీనర్ పుల్లూరి వేణు, రెడ్‌క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, డాక్టర్ సిహెచ్ సంధ్యారాణి, బాశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ రక్తదాతలను జిల్లా కలెక్టర్ సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

## కాళేశ్వరం అవినీతిపై రేవంత్ మాట్లాడరెందుకు?

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆధారాలు ఇచ్చినా చర్యలు లేవేమి?

ఎంపి రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన కోట్లాది రూపాయల అవినీతిపై సిఎం రేవంత్‌రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ఎంపి రఘునందన్‌రావురావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, కుంభకోణం సిఎం రేవంత్‌రెడ్డికి కన్పించటం లేదా అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రాధకిషన్ ఇచ్చిన వాంగ్మూలాన్ని ఆధారాలతో సహా డిజిపికి, రేవంత్‌రెడ్డికి తాను స్వయంగా అప్పగించినా ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎంపి రఘునంద్‌నరావు విజయోత్సవ ర్యాలీ జరిగింది. ఆనంతరం తాడూరి బాలగౌడ్ ఫంక్షన్ హాల్‌లో సిద్దిపేట జిల్లా బిజెపి నాయకులు సన్మానించారు. రఘునంద్‌న్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా క్షీరసాగర్‌లో ఎంఎల్‌సి వెంకట్‌రాంరెడ్డి కలెక్టర్‌గా ఉన్న సమయంలో అక్రమంగా తీసుకున్న భూములను నెలరోజుల్లో స్వాధీనం చేసుకొని తిరిగి రైతులకు అప్పగిస్తానన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చిత్తశుద్ది,నిజాయితీ ఉంటే వెంకట్రామ్ రెడ్డి బలవంతంగా గుంజుకున్న గజ్వేల్ నియోజకవ ర్గం భూములపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వారు చేయలేరని తనకు తెలుసునని, తానే స్వయంగ రంగంలో దిగి బిజెపి కార్యకర్తలతో భూములను స్వాధీనం చేసుకొని రైతులకు అప్పగిస్తానన్నారు.

**బిఆర్ఎస్ నేతల అహంకారమే..**

బిఆర్ఎస్ నేతలకు 10 ఏండ్ల అధికారం అహంకారంగా మారిందని.. అన్ని వర్గాల ప్రజలను అణచివేయాలని చూడటంతో ప్రజలు పార్లమెంట్‌లో బిఆర్ఎస్‌కు ఒక్క సీటు రాకుండ చేశారని రఘునందన్‌రావు ఆరోపించారు. బిజెపి కార్యకర్తల కృషిఫలితమే తెలంగాణలో ఒక్క ఎంపి సీటు కూడ బిఆర్ఎస్ గెలువలేకపోయిందన్నారు. మల్లన్నసాగర్‌లో తన చితిని తానే పేర్చుకొని మృతిచెందిన రైతు మల్లారెడ్డికి తన గెలుపు అంకితమిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో వందకోట్లతో అభివృద్ధి చేస్తానని చెప్పి వెంకట్రామ్‌రెడ్డి మభ్య పె ట్టాడని. వంద కోట్లు ఎక్కడవి.. ఎక్కడ నుంచివచ్చావో లెక్కలు చెప్పిస్తానన్నారు. సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తాలో అన్ని లెక్కలు చెప్పిస్తానన్నారు.తెలంగాణ పురిటిగడ్డ మెదక్‌లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాషాయ జెండా ఎగిరిందన్నారు. స్థానిక సంస్థల నిర్వహించే దమ్ము సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి లేదన్నారు. ఎంఎల్ఏ హరీష్‌రావు స్థానికుడు కాదని..ఏనాడైన ప్రశ్నిస్తారనే ముందు చూపుతో బలవంతంగా బెజ్జంకి మండలాన్ని సిద్దిపేటలో కలుపుకున్నారన్నారు. బిజెపి కార్యకర్తలకు ఏలాం టి కష్టమొచ్చిన ముందుంటానని రఘునందన్‌రావు స్పష్టం చేశారు.బిజెపిజిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వంగ రాంచంద్రారెడ్డి, విద్యాసాగర్, అంబటి బాలేష్, కోడూరి నరేష్, ఉప్పల భూపతి, వేణుగోపాల్‌ప్రసంగించారు. ఆనంతరం బిజెపి నాయకులు రఘునందన్‌రావును సన్మానించారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** ప్రాథమిక వ్యవసాయ భవనాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. రైతులకు అందుబాటులో ప్రాథమిక వ్యవసాయ శాఖ భవనంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంటాయని మంత్రి సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం ఇంచేర్ల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోదాంను పిఏసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు ఆధ్వర్యంలో భవన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క హాజరై భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంచర్ల గ్రామంలో ఉన్న రైతులకు ఈ భవనంలో అన్ని ఎరువులు రైతులకు అందించే విధంగా ఈ శాఖ వారు ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్‌డిఓ సత్యపాల్‌రెడ్డి, డిసిఓ సర్దార్ సింగ్, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు



కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ధరణి దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలను తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్ఏ) ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి, సిఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, జిల్లాల వారీగా ధరణి దరఖాస్తులు, ఇప్పటివరకు పూర్తి అయినవి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్లతో ప్రధాన కార్యదర్శి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండలాల వారీగా వచ్చిన ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, వివిధ మాడ్యూల్స్, సెషన్స్, కోర్టు కేసులు తదితర అంశాలను కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు. వీడియో కన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండలాల వారీగా దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్నచర్యలపై చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్‌రెడ్డిలు, కలెక్టరేట్ ఏవో సూర్యారావు, తహసిల్దార్లు, ఇడీఎం, అధికారులు పాల్గొన్నారు.

## పాల బిల్లు అందక ఆవేదన



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని రాజుర గ్రామంలో పాల బిల్లు అందక ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ విజయ డైరీలో ప్రతి రోజు పాలు పోయడం జరుగుతుందని ప్రతి 15 రోజులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు విత్తనాలు విత్తుకునే సమయంలో డబ్బులు లేకపోవడంతో విత్తనాలు తెచ్చుకునేందుకు రైతులకు ఇబ్బందులు తలెత్తున్నాయని.పశువుల దాన గత ఆరు నెలల నుండి అందడం లేదు అని గడ్డి విత్తనాలు 50 శాతం సబ్సిడీ రూపంలో రైతులకు అంది ఇవ్వాలని మినరల్ మిక్చర 50 శాతం సబ్సిడీ పాడి రైతులకు అందజేయాలని 4 రూపాయలు ప్రోత్సాహం ఇన్సెంటివ్ అందిఇవ్వాలని ప్రభుత్వం అండ్ విజయ డైరీ స్పందించి రైతులకు సరిపడి ప్రోత్సాహాలు,త్వరగా డబ్బులు అందజేయాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే నివాసంలో జనసందండి...



**ప్రజాపక్షం/ బైంసా :** పవార్ రామారావు పటేల్ నివాసంలో ఉదయం నుండి జన సందడి ఆగుపడుతుంది. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ప్రజల వచ్చి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. నేరుగా ప్రజలు వచ్చి తమ సమస్యలను తెలియజేయడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరం అయ్యేలా చొరవచూపుతున్నారు.

## గ్రంథాలయాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలి : ధోత్రే



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులు, విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మర్రి సురేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎ. సరిత తో కలిసి సందర్శించి గ్రంథాలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని రూర్బన్ పథకంలో భాగంగా నిర్మించడం జరిగిందని, ఇందులో కావలసిన అదనపు పనుల కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయాలను పాఠకులు, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థులకు అవసరమైన పత్రికలు, పుస్తకాలు, మెటీరియల్ తో పాటు కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఇడబ్ల్యు ఐడిసి ఇంజనీర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వైకల్యం గల అమ్మాయిపై అత్యాచారం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పరిధిలో ఓ గ్రామానికి చెందిన మానసిక వైకల్యంతో బాధపడుతున్న 21 సంవత్సరాల అమ్మాయిపై అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి అత్యాచారం చేశాడని, బాధితురాలి తమ్ముడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గొల్లపల్లి పోలీసులు తెలిపారు. ఇట్టి కేసు దర్యాప్తులో భాగంగా సంఘటన స్థలాన్ని జగిత్యాల డిఎస్పి పి. రఘుచందర్, ధర్మపురి సిఐ రాంనర్సింహ రెడ్డి, గొల్లపల్లి ఎస్సై సతీష్‌లు పరిశీలించి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 61 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కుడిదల కాంతయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు మానస గంగయ్య గౌడ్, అశోక్, నాయకులు సుధాకర్ గౌడ్, రంగన్న, చందు, మహేష్ తదితరులున్నారు.

# ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరిస్తాం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, మెదక్, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్అధికారుల,తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వచ్చే గురువారం నాటికి పరిష్కరిస్తామని అన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం మండలాలలో అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నందున ఆ మండలాలకు అవసరమైన అదనపు బృందాలను కేటాయించి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో రామగుండంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు భవనం గుర్తించామని, అదేవిధంగా పెద్దపల్లిలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు అందుబాటులో ఉన్న పంచాయతీ భవనాన్ని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రతి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ ధరణి దరఖాస్తులను స్కానింగ్ చేసేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకోవాలని, మండలం లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే గురువారం నాటికి ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తులు ఉండవద్దని, ధరణి దరఖాస్తులను తిరస్కరిస్తున్న నేపథ్యంలో కారణాలు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు స్పష్టంగా అప్ లోడ్ చేయాలని, ఇది ప్రజలకు బహిర్గతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు భాగస్వాములు కావాలి


ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆరేగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, అందులోనూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలకు ఎన్నటికీ ప్రత్యామ్నాయం కాజాలవని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం పిల్లలకు టెక్ట్ పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేసి అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్శ చంద్రశేఖర్, ఉపాధ్యాయ బృందం ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబును శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పర్శ చంద్రశేఖర్, మానస, ఉపాధ్యాయులు స్వరూప, అనూష, సంధ్య, రమేష్, రాజేష్ ఎంపిటిసి శోభ, సిఎ లావణ్య, మాజీ ఎంపిటిసి సాంబయ్య, రాందాస్, భీమన్ కార్ బాబురావు, గణపతి పాల్గొన్నారు.

# టార్గెట్ జవాన్

మావోయిస్టుల ఎత్తుగడ
అటవీ మార్గాల్లో బూబీ ట్రూప్స్
జవాన్లను హతమార్చేందుకు యత్నాలు
చాకచక్యంగా నిర్వీర్యం చేస్తున్న భద్రతాబలగాలు



**ప్రజాపక్షం/భద్రాచలం :** అడవుల్లో సమాంతర పాలన సాగించిన మావోయిస్టు పార్టీ ఇప్పుడు అంతర్మధనంలో పడింది. గత కొంత కాలంగా చోటు చేసుకుంటున్న ఎన్‌కౌంటర్లతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మావోయిస్టులు ఉనికి కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. అడవుల్లో పట్టున్న వారు ఇప్పుడు తమదాడుకునేందుకు చాటుమాటు ప్రాంతాల కోసం అన్వేషిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ అడవులను పూర్తిగా ఆక్రమించిన కేంద్ర, రాష్ట్ర భద్రతా బలగాలు ప్రతీ అంశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాయి. మావోయిస్టు దాడుల వ్యూహకర్త హిడ్మ స్వగ్రామంలో జాతీయ జెండాను పాతడంతో తమ పట్టు సాధించుకున్న బలగాలు అడవుల్లో మావోయిస్టులు మట్టుపెట్టేందుకు అధునాతన బేస్ క్యాంపులను సైతం ఏర్పాటు చేస్తున్నాయి. ఈ ఆరు మాసాల కాలంలో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లలో వందమందికిపైగా మావోయిస్టులు హమతయ్యారు. దీంతో కొందరు లొంగుబాటపట్టారు. ఇప్పటికే చాలా మంది ఏపి, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో లొంగిపోయారు. కాగా ఇందులో ప్రధాన నాయకులు లేకపోవడం విశేషం.

**బూబీట్రూప్స్ ///** భద్రతా బలగాలను హతమార్చేందుకు మావోయిస్టు పార్టీ అటవీ మార్గాల్లో బూబీట్రూప్స్ ఏర్పాటు చేశారు. కూంబింగ్ కోసం నడిచే దారుల్లో పెద్దపెద్ద గోతులు తీసి వాటిలో పదునైన ఇనుపచువ్వలతో పాటు విషపూరిత గాడు పెంకులు, ఇతర మందుగుండు సామాగ్రిని అమర్చుతున్నారు. అటుగావచ్చే జవాన్లు ఆ గోతుల్లో పడితే భారీ ఎత్తున ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే రెండు సార్లు బూబీ ట్రూప్స్‌ను భద్రతా బలగాలు చాకచక్యంగా వెలికి తీశాయి. 200లకు పైగా పదునైన ఇనుపకడ్డీలను బయటకు తీశారు. ఐఇడి బాంబులు, బూబీ ట్రూప్స్ వల్ల ఇప్పటకే పలువురు అమాయక ఆదివాసీలు, మూగజీవాలు బలైపోతున్నాయని, అమాయక ఆదివాసీలకు మేలు చేస్తున్నామని చెప్పుకునే విళ్ళు వారికి నష్టం చేకూరుస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## బక్రీద్ కానుకలు ఇచ్చిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మంచిర్యాల :** మంచిర్యాల నియోజకవర్గం ప్రజలకు తన తండ్రి కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ద్వారా పదేళ్లు సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఇచ్చిన మాటకు అనుగుణంగా సేవలు అందిస్తానని మంచిర్యాల శాసనసభ సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం తన నివాసంలో ముస్లిం మహిళలకు బక్రీద్ తోఫాను డిసిసి అధ్యక్షురాలు సురేఖతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన తర్వాత సేవా కార్యక్రమాలు నిలిచిపోతాయనే అపోహలకు తావు లేదని, అసెంబ్లీ ఎన్నికల కోడ్ వలన రంజాన్ తోఫా ఇవ్వలేకపోయానని తెలిపారు. ట్రస్టు ద్వారా పదేళ్లు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానన్న హామీ ఖచ్చితంగా అమలు చేస్తానని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో ఓడిపోయినా తాగునీరు చలివేంద్రాలు, బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు, రంజాన్, బక్రీదు పర్వదినాలకు తోఫాలు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. కరోన సమయంలో మాత్రమే సేవలలో అంతరాయం ఏర్పడిందని, ఎన్నికల్లో తనని గెలిపిస్తే తాగునీరు సరఫరాలో అసౌకర్యం లేకుండా చేస్తానని మాటను నిలబెట్టుకున్నానని తెలిపారు. సంక్రాంతి నుంచి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందిస్తున్నానని, కొన్ని వాడల్లో సాంకేతిక సమస్యలు ఉన్నందున నీటి సరఫరాలో కొంత అసౌకర్యం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సురేఖ, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## మంచిర్యాల ప్రభుత్వాసుపత్రి ముందు ధర్నా



**ప్రజాపక్షం/మంచిర్యాల క్రైం :** మంచిర్యాలలో గోడ కూలీ ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ విషాద ఘటనలో కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలంటూ మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు మృతుల కుటుంబ సభ్యులు శుక్రవారం ధర్నాకు దిగారు. **పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..** నందిని ఆసుపత్రి వెనక భాగంలో యాజమాన్యం మరో భవనం నిర్మాణం చేపట్టగా అందులో 12 అడుగుల సెల్లార్‌లో ఫిల్లర్ నిర్మాణ పనులను ఎనిమిది మంది కార్మికులు చేస్తున్నారని తెలిపారు. పని ముగించుకొని ఒకరి వెనక ఒకరు సెల్లార్ నుండి పైకి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్క ఇంటి కంపౌండ్ వాల్ కూలిందని, అప్పటికే నలుగురు కార్మికులు పైకి రాగా మిగిలిన నలుగురైన ఎనంక హన్మంతు (45), గోలం పోశం (48), ఆత్రం శంకర్ (42), మైదం రామన్నపై గోడ కూలిందని తెలిపారు. ఆత్రం శంకర్, ఎనంక హన్మంతు, గోలం పోశం ప్రమాదంలో అక్కడి అక్కడే మృతిచెందగా రామన్నకు గాయాలయ్యాయి. సంఘటనా స్థలాన్ని రామగుండం సిపి శ్రీనివాసులు, మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్, మంచిర్యాల ఆర్‌డిఒ రాములు, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్‌లు పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకి న్యాయం చేస్తామని, జిల్లా ఉన్నతాధికారులు, సిపి హామీ ఇవ్వడంతో పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాలను ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా శుక్రవారం పోస్ట్ మార్టం పూర్తయిన అనంతరం మృతదేహాలను స్వస్థలాలకు తరలిస్తున్న క్రమంలో మృతుల కుటుంబ సభ్యులు తమకు తక్షణ న్యాయం చేయాలని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నాకు దిగారు. బాధితులు ధర్నా చేస్తున్న సమాచారం అందుకున్న పోలీసులు ఏరియా ఆసుపత్రి వద్దకు వచ్చి వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మంచిర్యాలలో గురువారం గోడకూలిన దుర్ఘటన లో ముగ్గురు మృతి చెందిన బాధిత కుటుంబాలను మంచిర్యాల ఎంఎల్ఏ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పరామర్శించారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారికి అండగా ఉంటానని భరోసాను ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రావాల్సిన ఆర్థిక సహకారం అందేలా కృషి చేస్తానన్నారు. కార్మిక శాఖ నుంచి మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు పరిహారంగా మంజూరు చేయిస్తానని, ఘటనకు కారణమైన భవన యజమానుల నుండి కూడా నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన భవన యజమానులతో ఎంఎల్ఏ చర్చించి మృతుల కుటుంబాలకు నగదు పరిహారం చెల్లించాలని సూచించగా అందుకు భవన యజమానులు సమ్మతించారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి



ఎమ్మెల్యే విజయ రమణారావు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రజలంతా తమ పిల్లలను నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శుక్రవారం పెద్దపల్లిలోని అమర్ నగర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేసిన అనంతరం పాఠశాలలో నిర్మించిన రీడింగ్ కార్నర్ రూమ్ ను, తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఐవిపి ప్యానెల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో విజయవంతం చేసేందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని,ప్రతి పిల్లవాడు పాఠశాలల్లో నమోదు అయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారని, గతంలో నిర్వీర్యమైన ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం 1100 కోట్లు ఖర్చుచేసి పునరుద్ధరించి, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని వసతులు విద్యార్థులకు కల్పించామని, ప్రస్తుతం అప్పర్ ప్రైమర్ స్కూల్లో 150 మంది విద్యార్థులు చదువుతున్నారని, వచ్చే సంవత్సరానికి ఏ సంఖ్యను పెంచే అవసరం ఉందని, పాఠశాలలో వచ్చే చిన్న, చిన్న సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని ఆ సమస్యల సత్వర పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో ఉన్న గ్రంథాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంథాలయంలో మంచి పుస్తకాలు కొనుగోలు చేసి విద్యార్థుల కోసం అందించేందుకు పదివేల రూపాయలను సొంత నిధుల నుంచి విరాళం ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలచే అక్షరాభ్యాసం ఎమ్మెల్యే చేయించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రెడ్డి డి.మాధవి, మండల విద్యాశాఖ అధికారి సురేందర్, ప్రధానోపాధ్యాయులు మంజులత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్, పంచాయతీ సెక్రెటరీ, ఎంపిఓ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు



**ప్రజాపక్షం/మంథని :** ప్రాణాపాయస్థితిలో ఉన్న పలువురికి అత్యవసర పరిస్థితుల్లో స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలుకాపాడిన పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటి పరిధిలోని బోయిన్‌పేటకు చెందిన పోతరవేని క్రాంతికుమార్ గవర్నర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. క్రాంతికుమార్ ఇప్పటి వరకు 48సార్లు రక్తాదానం, 6 సార్లు ప్లేట్ లేట్స్ డొనేట్ చేశారు.

## వివాదాల సుడిగుండంలో కుంటాల ఎంపిపి



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** కుంటాల ఎంపిపి అప్కొ గజ్జారాం వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారు. అధికారులతో అనుచితంగా ప్రవర్తిస్తూ,దుర్భాషలాడుతూ గొడవలకు దిగడం ఆనవాయితీగా మారింది.ప్రజా ప్రతినిధి అంటే సేవకుడిగా కాకుండా ప్రజలను, అధికారులను బెదిరిస్తూ కర్ర పెత్తనం చలాయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.కుంటాల ఎంపీపీ తో పాటు ఆయన అనుచరుల ఆగడాలు రోజు రోజుకు శృతి మించి పోతున్నాయి.పలువురు ధైర్యంగా ఎదుర్కొని పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎంపీపీ పై కేసులు నమోదు అయిన సందర్భాలు ఉన్నాయి.మరికొందరు ఎంపీపీ ఆగడాలను భయంతో భరిస్తున్నారు.

### అధికారులంటే ఆయనకు అలుసు....

కుంటాల ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అధికారులు తన మాట వింటే సరి లేకుంటే బెదిరింపులు, ఉన్నత అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేయడం ఆయనకే చెల్లింది. గతంలో కుంటాల పీహెచ్ సి వైద్యురాలు నిఖిలారానిపై దురుసుగా ప్రవర్తించడంతో ఆమె పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది.స్థానిక నాయకులు కొందరు రాజికుదిర్చి కేసు నమోదు కాకుండా చేశారు.అదే హాస్పిటల్ లో పనిచేస్తున్న ఓ ప్రైవేట్ వర్కర్ ను దూషించగా బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. కుంటాలలో పలు వివాదాలు, గొడవల్లో తలదూరుస్తూ పంచాయతీలు పెట్టడం, డిపాజిట్లు తీసుకోవడం, ఇష్టారింతిన పంచాయతీలు తీర్పులు ఇస్తూ కుంటాలలో ఆరంభకాలు కొనసాగిస్తూ చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తాజాగా కుంటాల పీహెచ్‌సి వైద్యురాలు శృతి రెడ్డి పై సమీక్ష సమావేశంలో దుర్భాషలాడి అనుచిత వాక్యాలు చేయడంలో ఆమె కన్నీరు పెట్టుకుంది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. గ్రామంలో ఓ మూతను ఏర్పాటు చేసుకొన్ని భూవివాదాలు, ల్యాండ్ సెటిల్మెంట్లు, కుటుంబ పంచాయతీలు చేస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో ఎంపీపీ షాపింగ్ కాంప్లెక్స్‌లో పేకాట స్థావరాలు ఏర్పాటు చేసుకొని బహిరంగంగా పేకాట ఆడగా స్పెషల్ పార్టీ పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేశారు. మండలంలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులను తన మాట వినకపోతే బెదిరించడం. తన అనుచరులతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం. ఆయనకె చెల్లిందని అంటున్నారు. అధికారులను తరుచు బెదిరిస్తూ, పంచాయతిల పేరుతో ఇష్టరీతిన తీర్పులు ఇస్తూ అరాచకంగా వ్యవహరిస్తున్న ఎంపిపి అప్కొ గజ్జారాం పై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని, ప్రజలకు, అధికారులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.

SHRIRAM Finance
**వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS25T 4502 | RAJASHEKHAR KONDAGURLA | MAHINDRA BOLERO-P | 2019 |
| 2 | TS25 9211 | BHASKAR PALLA | JOHN DEERE 5310 HARVESTER | 2017 |
| 3 | TS32T 8026 | KUMAR RAPAKA | TATA VISTA DIESEL -P | 2015 |
| 4 | AP07TD 4459 | SRINIVAS ANAPARTHI | AL 3718 IL FBT | 2013 |
| 5 | TS12UD 1870 | RAJENDER RENUKUNTLA | AL E COMET 1214 FBT | 2018 |

AUCTION DATE : 15-06-2024
VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును
SHRIRAM FINANCE LIMITED
1st Floor, H.No. 6-159, Above DCC Bank, Reddy Colony, Bhupalpally Jayashnakar Bhupalpally 506169, Cell : 9885526200, 9347435666

SHRIRAM Finance
**వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS08UE 2260 | KAVITHA GURRAM | RENAULT LODGY -P | 2016 |
| 2 | TS05EA 2921 | KUMAR DUNNAPOTHULA | JCB 3DX | 2013 |
| 3 | AP22TA 0796 | VENUGOPAL KANYABOINA | FORCE TOOFAN-P | 2012 |
| 4 | TS27B 0973 | RAJU VALLEPU | EICHER 380 | 2018 |
| 5 | TS03EX 0741 | PRAVEEN KUMAR KOCHERLA | JOHN DEERE 5310 HARVESTER | 2019 |
| 6 | TS03UC 0327 | BALI BANOTH | SWARAJ 735FE | 2017 |
| 7 | TS27 1389 | HARESH SADAM SADAM | MAHINDRA ARJUN NOVO 605 HARVESTER | 2016 |

AUCTION DATE: 15-06-2024
VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును
SHRIRAM FINANCE LIMITED
D.No : 24-7-29,1st Floor, Fathima Complex, Fathimanagar, Kazipet Warangal, 9959090723, 9666726222

## నూతన గనులతోనే సింగరేణి మనుగడ : రాజ్‌కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సింగరేణిలో నూతన గనులు రావలసిన ఆవశ్యకత ఉందని నూతన గనులతోనే సింగరేణి మనుగడ సాధ్యమవుతుందని, భూపాలపల్లి ఏరియాలోని 8ఇంక్లైన్ ఓసి 3అండర్‌గ్రౌండ్లోని 2సిమ్ ప్యానల్‌ను సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ పరం చేయడాన్ని అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కేటీకేఓసి3 గనిలో పిట్‌సెక్రటరీ ఎల్.శంకర్ అధ్యక్షతన జరిగిన ద్వారా సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా గెలిచిన అనతి కాలంలోనే పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితిని 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచిన ఘనత ఎఐటియుసికే దక్కుతుందన్నారు. గృహనిర్మాణం కోసం వడ్డీ రుణ మాఫీలో ఉన్న ఆంక్షలు ఎత్తివేయడం లాంటి అనేక సమస్యలను సాధించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి పోరాట ఫలితంగానే కార్మికులకు వాటా 35 శాతం పెంచి ఇప్పించేందుకు కృషి చేస్తుందని వివరించారు. గుర్తింపు సంఘంగా గెలిచిన ఇప్పటివరకు యాజమాన్యం సింగరేణి గుర్తింపు పత్రం ఇవ్వలేదని విమర్శించారు. సింగరేణిలో సమస్యల పరిష్కారానికి నిర్వహించే పోరాటాలకు కార్మికులు అండగా ఉండాలని రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాతంగి రాంచందర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఆర్‌టిసిలో యూనియన్‌లను పునరుద్ధరించాలి : ఉపేందర్



**ప్రజాపక్షం/ఆఫాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్‌టిసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి, యూనియన్లను పునరుద్ధరించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంప్లాయిస్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ కార్మిక హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ కీలకపాత్ర పోషించిందని గుర్తుచేశారు. అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్‌టిసి కార్మికులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పేస్కేల్ ఇస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అయిన ఆర్‌టిసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి, అపాయింట్మెంట్ డేను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికులకు రావలసిన సిసిఎస్ డబ్బులను మంజూరు చేయాలని, ఆర్‌టిసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పదవీ విరమణ పొందిన కార్మికులకు వెంటనే బెనిఫిట్స్ ఇవ్వాలని, కారుణ్య నియామకాలను ద్వార కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఆర్‌టిసి సంస్థలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆసిఫాబాద్ డిపో అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి దివాకర్, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు మోహన్ బాబు, కార్మికులు ఇజాజ్, మధుసూధన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తే మూల్యం చెల్లించక తప్పదు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే మూల్యం చెల్లించక తప్పదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని బోడలదిన్నె గ్రామంలో ఉపాధి కూలీలకు సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకాన్ని కాపాడుకుంటేనే కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. ఉపాధి కూలీలకు పనిదినాలు 200రోజులు పెంచాలని, కూలీరేట్లు రూ.600లు పెంచాలన్నారు. ఉపాధి కూలీలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి ఎలాంటి ఇన్సూరెన్స్ సదుపాయం లేదని, రూ.25లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉపాధి పనులు జరిగే చోట కూలీలకు మెడికల్ కిట్లు ఇవ్వడం లేదన్నారు. అన్నిగ్రామాల మేట్లకు మెడికల్ కిట్లు అందించే ఏర్పాట్లు తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, సిపిఐ మండల కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, సిపిఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని చిదిమేసిన కామాంధుడు

(మొదటి పేజీ తరువాయి)

సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే కాట్నపల్లి సమీపానగల ఓ రైస్‌మిల్లులో 15 రోజుల క్రితం ఓదంపతులు కూలీపనులకు చేరారు. గురువారం రాత్రి ఈదురు గాలులకు విద్యుత్ అంతరాయం ఏర్పడగా రైస్‌మిల్లులో ఆరుబయట తమ ఇద్దరు పిల్లలతో కలిసి నిద్రించారు. ఇది గమనించిన బీహార్‌కు చెందిన వినోద్ దంపతుల పక్కన నిద్రించిన ఆరేండ్ల చిన్నారిని అపహరించుకొని పోయి పక్కనే ఉన్న రైస్‌మిల్ పొదల్లో అత్యాచారానికి పాల్పడి అనంతరం హత్య చేశాడు. తల్లిదండ్రులు తమ కూతురు కనిపించడం లేదని గమనించి వెంటనే రైస్‌మిల్లు గుమస్తాకు సమాచారం అందించారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎసిపి గజ్జి కృష్ణ, సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్, సర్కిల్ పరిధిలోని పోలీసులు మిల్లు సమీప పరిసరాలను పరిశీలించడంతో ఆరేండ్ల చిన్నారి విగతజీవిగా కనిపించింది. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు తరలించారు. పోలీస్ బృందాలు గాలింపు చేపట్టి నిందితుడు వినోద్‌ను అరెస్టు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఉపేక్షించేది లేదని పోస్టుమార్టం గది ముందు, జాతీయ రహదారిపై ధర్నాకు దిగి మిల్లు యజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితుడిని తక్షణమే ఎన్‌కౌంటర్ చేయాలని ఆందోళన చేపట్టారు. ఆందోళనతో జాతీయ రహదారిపై దాదాపు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వారిని పోలీసులు సముదాయించి ఆందోళన విరమింప చేశారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి మృతురాలి తల్లిదండ్రులకు అందజేశారు.

**సిఎం సీరియస్..** ఈ అమానుష ఘటనపై సిఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు.

# చేగువేరా స్ఫూర్తితో యువత ఉద్యమించాలి



హైదరాబాద్



వరంగల్

### ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధర్మేంద్ర
### ఘనంగా చేగువేరా జయంతి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి, మూర్తీభవించిన మానవత్వ విలువలు కలిగిన ఎర్రస్టార్ చేగువేరా స్ఫూర్తితో సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం చేగువేరా 96వ జయంతిని ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా తనదేశంలోనే కాకుండా అనేకదేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగనిపోరాటాలు నిర్వహించిన గొప్పయోధుడని కొనియాడారు. ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు అర్.బాలకృష్ణ, కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ మహమూద్, అన్నారు. కార్యక్రమంలో మౌటం శివకుమార్, సంతోష, అభిరామ్, ప్రభాస్, రాజు, సాయి పాల్గొన్నారు.

**హన్మకొండ టౌన్ :** సామ్రాజ్యవాదుల గుండెల్లో వణుకు పుట్టించిన విప్లవ ధృవతార చేగువేర అని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, బాషబోయిన సంతోష్ అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో విద్యా, ఉపాధి, పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని కోరారు. శుక్రవారం హన్మకొండ బాలసముద్రంలోని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యాలయంలో చేగువేరా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్,శ్రీపతి వినయ్, రాజు, రమేష్, అనిల్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో విద్య, ఉపాధి, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ళ జోసెఫ్ విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొమరయ్య భవన్‌లో చేగువేరా జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ నాయకులు అనిల్, మాతంగి దిలీప్, ఇందారపు అరవింద్, గోలి లావణ్య ,రేవెల్లి రాధిక, చల్లూరి రక్షిత తదితరులు పాల్గొన్నారు.



భూపాల్‌పల్లి



బోడుప్పల్

ఉపాధ్యక్షుడు మజీద్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ ప్రతినిధి :** విప్లవ పోరాటానికి స్ఫూర్తి చేగువేరా అని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ల్యాదల్ల శరత్ అన్నారు. వరంగల్ శివనగర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో చేగువేరా జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరానికి నిత్యనూతన ఉత్తేజమై ఉగ్రూతలూగిస్తున్న యోధుడు చేగువేరా రు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్,అధ్యక్షుడు రామారపు వెంకటేష్, నగరకార్యదర్శి మామిడిపల్లి హేమంత్, సందీప్ రెడ్డి, వినయ్, శ్రావణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### యువతకు ఆదర్శం
### ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి

**కరీంనగర్ ప్రతినిధి :** సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాటాన్ని నేటి విద్యార్థి, యువత ఆదర్శంగా తీసుకుకోవాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో విద్య, ఉపాధి, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమించాలన్నారు. శుక్రవారం ఎఐఎస్‌ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి భవన్‌లోని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యాలయంలో చేగువేరా జయంతి నిర్వహించారు. చేగువేరా చిత్రపటానికి పూలవేసి నివాళులర్పించారు. అనంతరం మణికంఠరెడ్డి మాట్లాడుతూ చేగువేరా పోరాట స్ఫూర్తితో విద్య వ్యతిరేక విధానాలపై, నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై, విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటంచేద్దామని పిలుపునిచ్చారు.

### సామ్రాజ్యవాదుల గుండెల్లో వణుకు పుట్టించిన యోధుడు

సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఎఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా ప్రధానకార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి యుగంధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేగువేరా జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి చెంచల మురళి, ప్రభాకర్, రాజునాయక్, తిరుపతి, రాధికా, లావణ్య, అనుశ్రీ, రజిని, భవాని, భాస్కర్, శ్రీకాంత్, చైతన్య, రమేష్ పాల్గొన్నారు.

**బోడుప్పల్ :** విప్లవ ధృవతార చేగువేరా స్ఫూర్తితో విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఎఐఎస్‌ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ కార్యాలయంలో చేగువేరా జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షుడు హరీష్, గోపి, లోకేష్, భాస్కర్, సాయి, వినోద్, వెంకట్, రాము పాల్గొన్నారు.



హన్మకొండ



కరీంనగర్



# సమన్వయంతో పనిచేస్తేనే లక్ష్యసాధన





### ఎక్సైజ్ అధికారులకు కమిషనర్ అదేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఫలితాలు వస్తాయని తెలంగాణ ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ అన్నారు. శుక్రవారం అబ్కారీ భవన్లో అన్ని జిల్లాల డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిలు, ఎసిలు అశించినస్థాయిలో విధులను నిర్వహించడం లేదని, చురుగ్గా పనిచేసి, కిందిస్థాయి సిబ్బందిని చురుకుగా పని చేయించాలని కమిషనర్ సూచించారు. అధికారులు పనితీరులోకనబరుస్తున్న నిర్లిప్తతపై ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖపై సీరియస్‌గా ఉందని, ఈ విషయంలోనే శుక్రవారం జరుగాల్సిన సమావేశం చివరి నిమిషంలో వాయిదా పడిందని, త్వరలో జరిగే సమావేశానికి సంబంధిత శాఖ అధికారులు అన్నిరికార్డులతో హాజరుకావాలని కమిషనర్ ఆదేశించారు. మారుమూల జిల్లాలతోపాటు మహానగరానికి దగ్గరగా ఉన్న జిల్లాలో నాటుసారా తయారీ, నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ దిగుమతులపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మెంట్, ఇతర ఎక్సైజ్ యంత్రాంగం గట్టి నిఘ పెట్టి అరికట్టాలని అదేశించారు. ప్రతి నెల ఎన్ఫోర్స్మెంట్, ఎక్సైజ్ అధికారుల, సిబ్బంది పని తీరుపై నివేదికలు తయారు చేసి ఇవ్వాలన్నారు. కొందరు ఎక్సైజ్ అధికారులు స్థానికంగా ఉండడం లేదని ఫిర్యాదులు వచ్చాయని, ఇక నుంచి హెడ్‌క్వార్టర్‌లో అధికారులు ఉండాలని కమిషనర్ అదేశించారు. పనితీరు కనబరచని యంత్రాంగం పై చర్యలు తీసుకుంటామని, బాగా పని చేసిన వారికి ప్రశంస పత్రాలు అందిస్తామని కమిషనర్ అన్నారు. అధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు వారికి రావాల్సిన ప్రమోషన్లు ఇతర బెనిఫిట్స్ ఇవ్వడానికి అవసరమైన చర్యలు చేపడతామని కమిషనర్ హామీ ఇచ్చారు. తెలంగాణలో బీర్ల కొరత లేకున్నా ఇంకా బీర్ల కొరత ఉన్నట్లుగా జరుగుతున్న ప్రచారంపై ఆయా ప్రాంతాల్లోని ఎక్సైజ్ అధికారులు స్పందించాలని కమిషనర్ సూచించారు. బదిలీలు జరుగుతున్నాయని, మీకు ఫలానా పోస్టింగ్ ఇప్పిస్తామని మోసం చేసే వాళ్లు పుట్టుకొచ్చారని, వారి విష్ణయంలో అపమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ అజయ్, బ్రూవరీస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ అబ్రహంతోపాటు అన్ని జిల్లా డిసిలు, ఎసిలు అధికారులు పాల్గొన్నారు.

## పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

పర్యాటక, ఆతిధ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. అంతకుముందు వివిధ డిజైన్లతో విభిన్నంగా రూపొందించిన ఫ్లోరల్ డెకరేషన్ స్టాళ్లను మంత్రి సందర్శించారు. భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం, కథక్, మోహిని అట్టం, పేరిణి, ఫ్యూజన్ సంప్రదాయాలు ఒక్క చోట మేళవించి రూపొందించిన వసుదైవ కుటుంబం అనే నృత్య రూపకం ఆహుతులను అలరించింది. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు కళాకారులను అభినందించారు. తెలంగాణ రాష్ట్రం గోవాకు ఏ మాత్రం తీసిపోదని, సముద్రానికి బదులు శ్రీశైలం వయా సోమశిల, నాగర్జున సాగర్ వరకు ఉన్న 160 కిలోమీటర్ల మేర నల్లమల అడవుల గుండా ప్రవహిస్తున్న కృష్ణా నదీ తీరాన దట్టమైన అడువులు, వన్యప్రాణులు, జలపాతాలు అనేకం ఉన్నాయని, వీటిని వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు సీఎం రేంవత్‌రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేస్తున్నామని, లండన్ థేమ్స్ నదీ తరహాలో రూ.70 వేల కోట్లతో మూసి సుందరీకరణ పనులు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండి రమేష్‌నాయుడు, పర్యాటక శాఖ డైరెక్టర్ కె. నిఖిల, టిసిఇఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాంబాబు, ప్రధానకార్యదర్శి రవిబురా, హైటెక్స్ హెడ్ శ్రీకాంత్, ఎస్ఐడబ్ల్యూపిసి కన్వీనర్ శ్రవణ్ మాదిరాజు, టిసిఇఐ కన్వీనర్ రామ్ కె ముప్పన, టిసిఇఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కోకన్వీనర్లు హిరీష్ రెడ్డి, కుమార్ రాజా, డాక్టర్ సౌరభ్ సురేఖ, సుధాకర్ యరబడి, తదితరులు పాల్గొన్నారు.

## 'రైతు భరోసా' ఎప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకు, విత్తనాలకు సుమారు రూ.3 వేలు, ఎరువులకు రూ.10 వేల వరకు అవసరం కాగా, ప్రస్తుతం మాత్రం సుమారు రూ.5 వేలు, నాటువేసేందుకు కూలీలకు రూ.6 వేలు మొత్తంగా అత్యవసరంగా సుమారు గా రూ.16 వేల నుంచి రూ.18 వేలు అవసరం కానున్నాయి. అయితే ప్రభుత్వం నుంచి అందుతుందనుకున్న ఆర్థిక సహాయం కొంత అలస్యం కానుండడంతో రైతులు నిరాశలో ఉన్నారు.

**త్వరగా పంట సహాయం అందించాలి : రైతులు**

పంట పెట్టుబడి కింద ప్రభుత్వమే స్వయంగా ఆర్థిక సహాయం అందిస్తుండడంతో గత కొన్ని ఏళ్లుగా ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ఆగడాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయంతో పాటు రబీ సీజన్‌లో పంట ద్వారా అందిన డబ్బులతో బ్యాంకు రుణాల ద్వారా దాదాపుగా రైతులు స్వయంగా పంటలను సాగు చేసుకునే పరిస్థితి వచ్చింది. దీంతో అక్కడక్కడ తప్పితే దాదాపుగా ప్రస్తుతమైతే రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్ద వడ్డీలకు అప్పు తీసుకునే పరిస్థితి పెద్దగా లేదు. కాని ఈ ఏడాది సకాలంలో వర్షాలు రావడం ముందుగానే రైతులు సాగుకు సిద్ధం చేసుకున్నారు. ఇదే క్రమంలో రైతు భరోసా పథకాన్ని అందరి ఆలోచనలకు అనుగుణంగా పూర్తిగా పారదర్శకంగా అమలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో ఇది కాస్తా అలస్యమై అవకాశాలు ఉన్నాయి. దీంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపారులో లేక విత్తన డీలర్ల వద్ద అరువు తెచ్చుకుందామన్నా వారికి అందివచ్చిన ఈ అవకాశంతో తమను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే నిబంధనలు ఖరారు చేసి రైతు భరోసా కింద ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని కోరుతున్నారు.






## పదేళ్ల అవినీతిపై సిబిఐ, ఇడి దర్యాప్తు

### కాంగ్రెస్ సీనియర్ నేత గజ్జల కాంతం డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లు, పదేళ్లలో ప్రపంచంలో ఎక్కడలేని విధంగా కెసిఆర్ పాలనలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, వాటిపై కేంద్రసంస్థలు సిబిఐ, ఇడి విచారణ జరిపించాలని కాంగ్రెస్ నాయకుడు గజ్జల కాంతం అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గజ్జల కాంతం మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో విద్యుత్ కొనుగోళ్లలో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈ కార్ రేసింగ్‌లో కోట్లాది రూపాయాల అవినీతి జరిగిందన్నారు. ఇందులో అవినీతి అక్రమాలు జరిగాయని సంబంధిత ఐఎఎస్ అధికారి ఒప్పుకున్నారని, కెటిఆర్ ఇవ్వమంటేనే నిధులు విడుదల చేశామని చెప్పారన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 30 వేల ఎకరాల ప్రభుత్వ భూములలో 10 వేల ఎకరాల భూములలో అక్రమాలు జరిగాయన్నారు. అందులో కెసిఆర్, హరీశ్ రావు, కెటిఆర్, కవితలు భాగస్వాములే అని ఆరోపించారు. కెటిఆర్ దుబాయ్, అమెరికాలో పెట్టిన పెట్టుబడులపై కూడా విచారణ చేపట్టాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్‌తో సినీ ప్రముఖులు, బంగారం, వజ్రాల వ్యాపారుల నుంచి దోచుకున్నారని ఆరోపించారు. మిషన్ కాకతీయ పథకంలో చెరువులలో పూడిక 20శాతం తొలగించి, 100 శాతం బిల్లులు విడుదల చేశారన్నారు. కాళేశ్వరంపై కేంద్ర సంస్థలు కూడా విచారణ చేయాలని గజ్జల కాంతం కోరారు.

**'బిజెపిసే భేటీ బచావో' : సతీష్ మాదిగ**

దేశంలో గోమాతకు ఉన్న రక్షణ మాతృమూర్తులకు లేదని కాంగ్రెస్ సీనియర్ నేత సతీష్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పాలనలో దేశంలో మహిళల మీద అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బిజెపి నేతల నుంచి 'భేటీ బచావో' అనే పరిస్థితి దేశంలో నెలకొందని విమర్శించారు అధికారంలో ఉన్న బిజెపి నేతలు అఘాయుత్యాలకు పాల్పడుతుంటే, బాధితులు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. కర్ణాటక మాజీ సిఎం యాడ్యూరప్ప లైంగిక ఆరోపణలు వస్తున్నాయంటే బిజెపికి సిగ్గు చేటన్నారు.






Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com